# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 163 | బుధవారం 11-06-2025 | పేజీలు : 12 | వెల-3




## పలువురి పోర్ట్‌ఫోలియోలు మారే అవకాశం!

ఢిల్లీలో రెండో రోజు సీఎం రేవంత్‌రెడ్డి చర్చలు

రాహుల్, మల్లికార్జున ఖర్గే, కేసీ వేణుగోపాల్‌తో భేటీ

సునీల్ కనుగోలుతోనూ సుదీర్ఘంగా సమావేశం

అధిషా'నం పిలుపుతో హుటాహుటిన ఢిల్లీకి ఉత్తమ్

ఎస్సీ వర్గీకరణ, కులగణనపై రాష్ట్రంలో రెండు బహిరంగ సభలు నిర్వహించాలని టీపీసీసీ నిర?యం

రాహుల్‌గాంధీ, ఖర్గేను ఆహ్వానించిన రేవంత్‌రెడ్డి

తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలోని మంత్రుల శాఖల్లో భారీ మార్పులు చోటుచేసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. కొత్తగా బాధ్యతలు చేపట్టిన ముగ్గురు మంత్రులకు శాఖల కేటాయింపుతోపాటు ప్రస్తుతం ఉన్న మంత్రుల శాఖలనూ మార్చే దిశగా కాంగ్రెస్ అధిషా'నం కసరత్తు చేస్తోంది. సీఎం రేవంత్‌రెడ్డి రెండు రోజులుగా ఢిల్లీలో ఇదే అంశంపై అధిషా'నం పెద్దలతో విస్తృత చర్చలు జరుపుతున్నారు. సోమవారం ఢిల్లీకి వచ్చిన రేవంత్.. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి(సంస్థాగత) కేసీ వేణుగోపాల్‌తో గంటకు పైగా చర్చించారు. తిరిగి మంగళవారం పార్టీ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, మల్లికార్జున ఖర్గే, కేసీ వేణుగోపాల్‌తో రెండున్నర గంటలపాటు భేటీ అయ్యారు. ఇందిరా భవన్‌లో జరిగిన ఈ సమావేశంలో ప్రధానంగా మంత్రుల శాఖల మార్పు పైనే చర్చించినట్లు కాంగ్రెస్ పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. సీఎం రేవంత్‌తో కలిపి మంత్రివర్గంలో ఇప్పటికే 12 మంది ఉండగా, కొత్తగా మరో ముగ్గురికి అవకాశం




# తూరుపు నుంచే.. చంద్రోదయం!

మహానాడులోనే మినీ మేనిఫెస్టో

51 రోజులు జైలులోనే బాబు


సెంట్రల్ జైలులో పొత్తు పొడుపు

బాబుతో ములాఖత్.. పవన్ ప్రకటన

భువనేశ్వరి సత్యమేవ జయతే

రాజమండ్రిలోనే జేఏసీ తొలి భేటీ

ఊతంగా నిలిచిన జిల్లావాసులు




పీసీసీ కార్యవర్గంలో ఉమ్మడి జిల్లాకు ప్రాధాన్యం

ముగ్గురికి ఉపాధ్యక్ష, నలుగురికి ప్రధాన కార్యదర్శి పదవులు

యువనేతలకు అవకాశం

ఎంపీ రఘువీర్‌కు పీసీసీ ఉపాధ్యక్షుడిగా ఛాన్స్

ఆశించని పదవి ఇవ్వడంపై గుమ్మల నారాజ్!

ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యవర్గం లో ఉమ్మడి నల్లగొండ జిల్లా నాయకులకు ప్రాధాన్యం దక్కింది. పీసీసీ ఉపాధ్యక్ష పదవులు ముగ్గురికి, నలుగురికి ప్రధాన కార్యదర్శి పదవులు దక్కాయి. పీసీసీ ఉపాధ్యక్షులుగా నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డి, కొండేటి మల్లయ్య, గుమ్ముల మోహన్‌రెడ్డికి అవకాశం దక్కితే, ప్రధాన కార్యదర్శులుగా చనగాని దయాకర్‌గౌడ్, దైద రవీందర్, చకిలం రాజేశ్వర్‌రావు, వీ.రామారావుగౌడ్‌ని నియమించారు. పీసీసీ కార్యవర్గంలో ఉమ్మడి జిల్లా నుంచి ఎంపీతో పాటు, కీలకనేతలకు పదవులు దక్కడంపై కాంగ్రెస్ శ్రేణుల్లో హర్షం వ్యక్తమవుతోంది.



# పాలన.. పండగ!

సాగుతున్న రాజానగరం- కాకినాడ ఏడీబీ రోడ్డు పనులు

సుపరిపాలన దిశగా అడుగులు -అద్దంలా మారిన రహదారులు - పింఛన్ల పెంపు..1నే అందజేత

- ఉచిత సిలిండర్ల హామీ అమలు - తెరుచుకున్న అన్న క్యాంటీన్లు - గృహ నిర్మాణాలకు ఇసుక ఫ్రీ

దందాల్లేవు.. దౌర్జన్యాల్లేవు.. బెదిరింపుల్లేవు.. వేధింపుల్లేవు.. పథకాల్లో కోతల్లేవు.. మండు వేసవిలోనూ విద్యుత్ కోతల్లేవు.. పథకాలపై సొంత ప్రచార యావ లేదు.. ప్రతి దానికీ పార్టీల రంగు ల్లేవు.. ఒకటే లక్ష్యం.. ఒకటే గమ్యం.. ఐదేళ్ల విధ్వంసానికి గురైన జిల్లాను మళ్లీ నిలబెట్టాలని... అభివ ృద్ధిలో పరుగులు తీయించాలని.. సుపరిపాలనే లక్ష్యంగా.. ప్రజలకు సంక్షేమం అందించ డమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వ ఏడాది పాలన సాగింది. కూటమి ప్రభుత్వం ఏర్పడి జూన్ 12వ తేదీకి ఏడాది అవుతోంది. ఈ నేపథ్యంలో ఏడాది పాలన ఎలా సాగిందనే

# హలో జగన్ గారూ...

## మీ కపట బుద్ధి చూస్తే నవ్వొస్తోంది

నాది కాలేజీ జీవితం, మీది జైలు జీవితం అంటూ లోకేశ్ విమర్శలు

నాకు క్లాస్‌మేట్స్ ఉంటే... మీకు జైల్‌మేట్స్ ఉన్నారు

కన్నతల్లి, చెల్లిని రోడ్డుకీడ్చి, కోర్టుకు లాగారు

మీ ఐదేళ్ల పాలన కక్ష సాధింపులతో చీకటిమయం

మీ హయాంలోని నేరాలకు మమ్మల్ని నిందించే ప్రయత్నం చేయొద్దంటూ లోకేశ్ ఫైర్


2లో




సాక్షి చానల్లో ఓ డిబేట్లో అమరావతి మహిళలను కించపరిచేలా తీవ్ర వ్యాఖ్యలు చేయడం ఏపీలో రాజకీయ దుమారం రేపుతోంది. టీడీపీ, వైసీపీ నేతల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. ఈ క్రమంలో మంత్రి నారా లోకేశ్ వైసీపీ అధినేత జగన్ ను ఉద్దేశించి విమర్శనాస్త్రాలు సంధించారు.

## అఖిల పక్ష బృందాలతో సమావేశమైన ప్రధాని మోదీ..



ఆపరేషన్ సిందూర్" తర్వాత వివిధ దేశాలకు భారత ప్రతినిధి బృందాలు

పాక్ ప్రేరిత ఉగ్రవాదంపై భారత్ గట్టి వైఖరిని ప్రపంచానికి వెల్లడి

మంగళవారం సాయంత్రం ప్రధాని మోదీతో ప్రతినిధుల సమావేశం

తమ విదేశీ పర్యటన అనుభవాలను ప్రధానికి వివరించిన సభ్యులు

ఉగ్రవాదంపై పోరులో జాతీయ ఐక్యతను చాటిన వివిధ పార్టీల నేతలు

మొత్తం ఏడు బృందాల్లో 50 మందికి పైగా ప్రస్తుత, మాజీ ఎంపీలు, దౌత్యవేత్తలు

## కొమ్మినేని శ్రీనివాసరావుకు 14 రోజుల రిమాండ్



# తూరుపు నుంచే..చంద్రూదయం!

2024 జూన్ 12.. ఉదయం 11.27 గంటలు.. ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణం చేసి... వైసీపీ అస్తవ్యస్తం, అంధకారం చేసిన రాష్ట్రంలో తన అనుభవంతో వెలుగులు నింపడానికి అధి కార పగ్గాలు చేపట్టిన ఘడియలు. రాష్ట్రంలో నవశకం..జనం కళ్లలో ఆనందం పునః ప్రారంభమైన రోజు.. చెడు తాత్కాలికంగా విర్ర వీగవచ్చు గానీ అంతిమంగా మంచిదే పైచేయి అని మరోసారి చరిత్రలో నిలిచిన సాక్ష్యం. ఐదేళ్ల నరకం నుంచి రాష్ట్రం బయటపడే దిశగా 'చం ద్రూదయాని'కి అంకురార్పణ మన 'తూర్పు'లోనే జరగడం ఉమ్మడి తూర్పు ప్రజ లకు గర్వకారణం. దుష్టపాలనను అంత మొం దించడానికి పడిన ప్రతి అడుగునకు రాజమ హేంద్రవరం వేదికైంది. రాష్ట్ర చరిత్రను తిరగరా సిన అద ృష్టం గోదావరి తీరం కీర్తి సిగలో మరో కలికితురాయిగా చేరింది.పడి లేచిన 'చంద్రా'నికి.. తోడున్న 'పవనా'నికి ఊతమై నిలిచింది.

**ముహూర్తం..మహానాడు** రాష్ట్రంలోని అసురపాలన అంతం కావడానికి మహానాడు రోజునే ముహూర్తం రాట పడిం ది.రాజమహేంద్రవరంలో 2023 మే నెల 27, 28న జరిగిన మహానాడు విజయవంత మైంది. భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో ఆరు ప్రధాన హామీలను ప్రజలతో చంద్రన్న పం చుకున్నారు. మహిళలపై వరాల జల్లు కురి పించారు.ఆనాటి నుంచీ వైసీపీ వెన్నులో వణుకు మొదలైంది. అరచేతితో చంద్రూ దయాన్ని ఆపలేమనే నిజాన్ని మరిచి.. చివరికి చంద్రబాబును జైలుకు పంపించా రు. 'ప్రజలతో నేను.. నాతో ప్రజలు' అని గట్టిగా నమ్మే చంద్రబాబు జనం కోసం ఇబ్బ ందులను తట్టుకున్నారు. 2023 సెప్టెంబరు 14న చంద్రబాబును ములాఖత్‌లో కలిసి బయటకు వచ్చిన పవన్ కల్యాణ్ 'టీడీపీ– జనసేన' కలిసి నడుస్తాయని ప్రకటించారు.

**పొత్తు పొడిచిన తర్వాత..** 2023 అక్టోబరు 24 మూడో శు భపరి ణామా నికి గోదావరి తీరం వేదికైంది. రాష్ట్ర ప్రజల భవిత మళ్లీ గాడిలో పడే దిశగా రాజ కీ యంగా అత్యంత కీలకమైన సభ జరిగింది. టీడీపీ, జనసేన పార్టీల ఉమ్మడి కార్యాచరణ కమిటీ(జేఏసీ) సమావేశం ఇక్కడే నిర్వహిం చారు.ఆ సమావేశం సూపర్ సక్సెస్ అయ్యిం ది. న్యాయం కోరుతూ చంద్రబాబు సతీమణి భువనేశ్వరి 'సత్యమేవ జయతే' సభ నిర్వ హించారు.ఆ సభకు మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆమెకు అండగా నిలిచారు. అప్పు డు కూడా వైసీపీ నాయకుల వెకిలి చేష్టలకు అడ్డు లేకుండా పోయింది.

**నిరంతర శ్రామికుడి కోసం** ఒక్క చాన్స్ అని గద్దెనెక్కి సాగించిన నియంతపాలన అంతానికి జనం ఎదురు చూస్తున్న తరుణంలో చంద్రబాబును జగన్ ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేసి జైలుకు పంపింది. ఆ సమయంలో జగన్ పైశాచిక ఆనందం చిందులు వేసినా.. జనంలో మాత్రం ఆగ్రహం పెల్లుబి కింది. మహానాడు విజయం, టీడీపీతో పొత్తును పవన్ ప్రకటించడం, జేఏసీ భేటీ సక్సెస్.. ఇలా రాష్ట్రంలో మళ్లీ వెలుగులు నిండడానికి మంచి శకునాలే కనిపించినా నిరం తర శ్రామికుడి రాక కోసం జనం ఎదురు చూశారు. జైలు నుంచి విడుదలై వచ్చే ఘడియ కోసం అభిమానులు రోజులు లెక్క పెట్టుకున్నారు. 53 రోజుల అక్రమ కారాగార వాసం నుంచి మళ్లీ జనాల్లోకి వచ్చిన చంద్ర బాబు విజయవాడ వెళ్లే వరకూ కూడా అడు గడుగునా జనం నీరాజనం పట్టారు. ఆయన జైలు నుంచి సాయంత్రం విడుదలైతే విజయ వాడ చేరేసరికి మరుసటి రోజు తెల్లవారు జా ము అయిందంటే..ఆయనపై జనానికి ఉన్న నమ్మకానికి అంతకంటే రుజువేం కావాలి.

**మళ్లీ పుష్కరాలకు ఆయనే..** గత పుష్కరాలకు చంద్రబాబు ఏకంగా 12 రోజులు ముఖ్యమంత్రి హోదాలో రాజమ హేంద్ర వరంలోనే బస చేశారు. కేబినెట్ సమా వేశం సైతం ఇక్కడే నిర్వహించారు. గోదావరి ఘాట్ల అభివ ృద్ధికి పెద్ద ఎత్తున నిధులు ఇచ్చా రు. దేశంలోనే పెద్దదైనా కోటిలింగాల ఘా ట్‌ను అప్పుడు నిర్మించుకున్నాం. ఆయనే స్వ యంగా లోటు పాట్లను తెలుసుకుని తక్షణ పరి ష్కారం చూపిస్తూ పుష్కరాలను ఔరా అని పించారు. బ్రిటిష్ వాళ్లు నాలుక తిరగక చారిత్రక నగ రానికి మార్చేసిన పేరును మళ్లీ తీసుకొచ్చారు. రాజమండ్రి పేరును రాజమహేంద్రవరంగా మార్పు చేస్తూ ఇక్కడే చంద్రబాబు ప్రకటన చేశారు. 2027లో మళ్లీ ఆయన చేతి తోనే పుష్కరాల క్రతువును గోదారమ్మ నిర్వ హించుకోనుంది. ఈ సారి మరింత ఘనంగా చేయాలనే తలంపుతో సీఎం చంద్రబాబు ఇప్పటి నుంచే కసరత్తు మొదలు పెట్టారు.

# మంత్రుల శాఖల్లో భారీ మార్పులు

కల్పించిన విషయం తెలిసిందే. దీంతో కొత్త మంత్రులకు ఏ శాఖలు కేటాయించాలనే అంశంపై నిర?యించేందుకుగాను.. ప్రస్తుత ఎవరెవరివద్ద ఏయే మంత్రిత్వ శాఖలు ఉన్నాయనే దానిపై చర్చించినట్లు తెలిసింది. ఇందులో కీలక శాఖలు నిర్వహిస్తున్న మంత్రులెవరు? వారి పనితీరు ఎలా ఉంది? అనే విషయాలపై రేవంత్‌రెడ్డిని రాహుల్‌గాంధీ ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి.ఆర్థిక, నీటిపారుదల, రెవెన్యూ తదితర ప్రధాన శాఖల పనితీరు ఈ సందఠరేగా చర్చకు వచ్చినట్లు తెలిసింది. పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షీ నటరాజన్ ఇప్పటికే మంత్రులందరి పనితీరుపై అధిషా'నానికి నివేదిక ఇచ్చినట్లు సమాచారం. కాగా, ఇటీవల జరిగిన విస్తరణలో మంత్రివర్గంలో చోటు దక్కుతుందని ఆశించి, నిరాశ చెందిన వారి గురించీ అధిషా'నంతో రేవంత్ భేటీలో చర్చకు వచ్చినట్లు తెలిసింది. దీంతోపాటు ఇటీవల ప్రకటించిన పీసీసీ పదవులు, పెండింగ్‌లో ఉన్న వర్కింగ్ ప్రెసిడెంట్ పదవులపైనా చర్చించినట్లు సమాచారం. ఓవైపు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రెండురోజులుగా ఢిల్లీలోనే ఉండి.. అధిషా'నం పెద్దలతో వరుసగా సమావేశం కాగా, మంగళవారం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హుటాహుటిన హస్తినకు వచ్చారు. దీంతో ఈ పరిణామాలన్నింటినీ పరిశీలిస్తే.. మంత్రుల శాఖల్లో మార్పులు భారీగానే ఉండే అవకాశం ఉందని కాంగ్రెస్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. మరోవైపు తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణనపై రెండు బహిరంగ సభలు నిర్వహించాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వం నిర?యించింది. ఈ సభలకు హాజరు కావాల్సిందిగా రాహుల్‌గాంధీ, మల్లికార్జున ఖర్గేలను రేవంత్‌రెడ్డి కోరగా.. వారిద్దరూ సానుకూలంగా స్పందించినట్లు తెలిసింది. అలాగే, 11 ఏళ్ల నరేంద్రమోదీ పాలనా వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని రేవంత్‌రెడ్డికి రాహుల్‌గాంధీ సూచించినట్టు సమాచారం. కాగా, ఇందిరా భవన్‌లో అధిషా'నం పెద్దలతో సమావేశం ముగిసిన తర్వాత సీఎం రేవంత్‌రెడ్డి నేరుగా తన అధికారిక నివాసానికి చేరుకున్నారు. అనంతరం సాయంత్రం సునీల్ కనుగోలుతో రేవంత్ సుధీరంగా సమావేశమైనట్లు తెలిసింది. మంత్రివర్గ విస్తరణ, టీపీసీసీ పనితీరు తదితర అంశాలపై వీరి మధ్య కీలక చర్చ జరిగినట్టు కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. ప్రస్తుత పరిస్థితులను పరిశీలిస్తే.. మంత్రుల శాఖల్లో మార్పులు, చేర్పులు అన్నీ ఈ వారంలోనే జరిగే అవకాశం ఉందంటున్నారు.

**త్వరలోనే మంత్రులకు శాఖల కేటాయింపు: వివేక్**

త్వరలోనే రాష్ట్ర మంత్రులకు శాఖల కేటాయింపు ప్రక్రియ పూర్తవుతుందని కొత్తగా మంత్రిగా బాధ్యతలు చేపట్టిన గడ్డం వివేక్ వెంకటస్వామి ఆశాభావం వ్యక్తం చేశారు. తనయుడు, పెద్దపల్లి ఎంపీ వంశీక ృష?తో కలిసి మంగళవారం ఢిల్లీలోని ముఖ్యమంత్రి అధికారిక నివాసంలో రేవంత్‌రెడ్డిని కలిశారు. తనకు క్యాబినెట్‌లో చోటు కల్పించినందుకు క ృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఇందిరా భవన్ వద్ద ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సీఎం చేతిలోనే మంత్రులకు శాఖల కేటాయింపు ఉంటుందన్నారు. మంత్రివర్గ విస్తరణలో సామాజిక న్యాయం పాటించారని, శాఖల కేటాయింపులోనూ అన్ని అంశాలను క్షుణ?ంగా పరిశీలించి తగు నిర?యం తీసుకుంటారని ఆయన పేర్కొన్నారు. కొత్త మంత్రులకు శాఖల కేటాయింపు విషయమై కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలతో సీఎం చర్చిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆలోచనా విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని అధిష్టానం తనకు సూచించిందని చెప్పారు.

# పీసీసీ కార్యవర్గంలో ఉమ్మడి జిల్లాకు ప్రాధాన్యం

పీసీసీ కార్యవర్గంలో ఉమ్మడి జిల్లా నుంచి కీలకమైన నాయకులకే పీసీసీ కార్యవర్గంలో అవకాశం దక్కిందని కాంగ్రెస్ వర్గాల్లో చర్చ సాగుతోంది. జిల్లా నుంచి ప్రాతినిధ్యం దక్కిన వారిలో ముగ్గురు ఓసీ నేతలుండగా, ఇద్దరు ఎస్సీ నేతలు, ఇద్దరు బీసీ నేతలకు పదవులు వరించాయి. యువతరంతో పా టు ఆయా సందరాల్లో పార్టీకి పట్టుగొమ్మల్లా నిలిచిన నాయకులకు ఈ పదవులు దక్కాయనే అభిప్రాయం వెల్లడవుతోంది. రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీ విజయానికి క ృషి చేయడంతో పాటు కేడర్‌ని బలోపేతం చేయడం ద్వారా వచ్చే ఎన్నికల నాటికి పార్టీకి సులభంగా విజయం దక్కేలా చూడాల్సిన కీలకబాధ్యతలు ఈ పీసీసీ కార్యవర్గంపై ఉందని పార్టీ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ ఇప్పటికే పేర్కొన్న దం ఈ పదువులు పొందిన నేతలపై ఉన్న బాధ్యతలని తెలుపుతోంది. దక్షిణ భారతదేశంలోనే అత్యధిక మెజార్టీతో గెలిచిన నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్‌కి పీసీసీ ఉపాధ్యక్షుడిగా అవకాశం దక్కింది. గత పీసీసీ కార్యవర్గంలో ప్రధా న కార్యదర్శిగా పనిచేసిన రఘువీర్, అంతకుముం దు రాష్ట్ర యువజన కాంగ్రెసలో జాయింట్ సెక్రటరీ గా పనిచేశారు. మరో ఉపాధ్యక్షుడిగా నియమితులైన గుమ్ముల మోహన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీకి వీరవిధేయుడుగా పేరుగాంచారు. విద్యార్థి దశ నుంచే కాంగ్రెస్ కార్యకర్తగా పనిచేస్తున్న ఆయన ఒక పర్యాయం జడ్పీటీసీ సభ్యుడిగా పనిచేయగా, ఉమ్మడి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా సుదీరకాలం పనిచేశారు. నల్లగొండ పట్టణాధ్యక్షుడిగా ప్రస్తుతం కొనసాగుతున్నారు. ఉపాధ్యక్షపదవి వరించిన మరో నేత కొండే టి మల్లయ్య గత పీసీసీ కార్యవర్గంలో ప్రధాన కార్యదర్శిగా ఉండగా, అంతకుమునుపు ఆయన నిడమనూరు జడ్పీటీసీ సభ్యుడిగా పనిచేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో నకిరేకల్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే టిక్కెట్ ఆశించగా, అప్పటి సమీకరణాల్లో అవకాశం దక్కలేదు. తాజాగా ఈయనకు ఈ పదవి వరించింది.

**ప్రధాన కార్యదర్శులుగా నలుగురికి ఛాన్స్**

పీసీసీ తాజా కార్యవర్గంలో ఉమ్మడి జిల్లా నుంచి నలుగురు కీలకనాయకులు ప్రధాన కార్యదర్శులుగా నియమితలయ్యారు. సూర్యాపేట నియోజకవర్గం తాళ్లఖమ్మంపహాడ్‌కు చెందిన సీనియర్‌నేత చకిలం రాజేశ్వరరావుకు ఈ కమిటీలో ప్రధాన కార్యదర్శిగా అవకాశం దక్కింది. ఈయన గత కార్యవర్గంలో పీసీసీ అధికార ప్రతినిధిగా పనిచేయగా, అంతకుమునుపు ఉమ్మడి జిల్లా డీసీసీ అధికార ప్రతినిధిగా సుదీరకాలం పనిచేశారు. ఎన్‌ఎసయూఐ, యూత్ కాంగ్రెసలలో పనిచేస్తూ వచ్చిన రాజేశ్వరరావు పార్టీలో తుంగతుర్తి నియోజకవర్గ కోఆర్డినేటర్‌గానూ పనిచేశారు. అదేవిధంగా పార్టీ అనుబంధ సంఘాల్లో, పార్టీ కార్యక్రమాల్లో విస్త ృతస్థాయిలో పనిచేసిన అనుభవం రాజేశ్వరరావుకు ఈ పదవి దక్కడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. ప్రధాన కార్యదర్శిగా మరో కీలకనేత దైద రవీందర్‌కు అవకాశం దక్కింది. సూర్యాపేట మాజీ ఎమ్మె ల్యే దైద సుందరయ్య తనయుడైన దైద రవీందర్ 2016లో కాంగ్రెసలో చేరారు. అనంతరం పీసీసీ కార్యదర్శిగా నియమితులైన ఆయన నకిరేకల్ ఇన్‌చార్జిగా పనిచేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో నకిరేక ల్ ఎమ్మెల్యే టిక్కెట్ ఆశించి, చివరివరకు పోటీపడ్డా రు. ప్రస్తుతం ఈయనకు పీసీసీ ప్రధాన కార్యదర్శి గా అవకాశం ఇవ్వడం ద్వారా మరోసారి ఆయన క్రియాశీలకమయ్యేందుకు అవకాశం ఏర్పడింది. పీసీసీ ప్రధాన కార్యదర్శిగా జిల్లా నుంచి మరో బీసీ యువనేత చనగాని దయాకర్‌గౌడ్‌ని నియమించా రు. నకిరేకల్ మండలం తాటికల్‌కు చెందిన ఈయ న విద్యార్థి జేఏసీ నేతగా తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేశారు. పీసీసీ అధ్యక్షుడిగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పనిచేసిన సమయంలో పార్టీలో చేరిన దయాకర్‌గౌడ్ పార్టీ నిరుద్యోగ జేఏసీ నాయకుడిగా, పార్టీ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో పలు ఆందోళనలు, ఉద్యమాల్లో క్రియాశీలకపాత్ర పోషించారు. ఈ నేపథ్యంలో ఆయనకు తాజాగా పీసీసీ ప్రధానకార్యదర్శి పదవి దక్కింది. మరో బీసీ యువనేత వట్టికూటి రామారావుగౌడ్‌కి ప్రధాన కార్యదర్శిగా ఈ కార్యవర్గంలో ఛాన్స్ దక్కింది. సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కీతవారిగూడానికి చెందిన రామారావు వామపక్ష విద్యార్థి సంఘాల్లో క్రియాశీలకంగా పనిచేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఓయూ జేఏసీ నాయకుడిగా క్రియాశీలకంగా పనిచేసిన ఆయన బీసీ సామాజిక ఉద్యమాల్లో పనిచేశారు. హైకోర్టు న్యాయవాదిగా పనిచేస్తున్న ఆయన కొంతకాలం క్రితం కాంగ్రెసలో చేరారు. తాజాగా ఆయన్ను పీసీసీ ప్రధాన కార్యదర్శి పదవి వరించింది.

**పీసీసీ ఉపాధ్యక్ష పదవిపై గుమ్ముల నారాజ్**

పీసీసీ ఉపాధ్యక్షుడిగా నియమితులైన గుమ్ముల మోహన్‌రెడ్డి ఈ పదవి తీసుకోవడానికి సుముఖత చూపడం లేదని తెలుస్తోంది. కేడర్ సైతం ఆయన్ను ఈ పదవి తీసుకోవద్దని ఒత్తిడి తెస్తున్నట్లు నల్లగొండ కాంగ్రెసలో చర్చ సాగుతోంది. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అనుచరుడైన మోహన్‌రెడ్డి పార్టీలో ఎన్‌ఎసయూఐ నుంచి పార్టీలో అంచెలంచెలుగా ఎదుగుతూ వచ్చారు. జడ్పీటీసీ సభ్యుడిగా పనిచేసిన ఆయన ఉమ్మడి జిల్లా యూత్‌కాంగ్రెస అధ్యక్షుడిగా సుదీరకాలం పనిచేశారు.

ప్రస్తుతం నల్లగొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా కొనసాగుతున్న ఆయనకు పార్టీ నేతలందరితో సాన్నిహిత్యముండడంతో పాటు, కేడర్‌తో విస్త ృత స్థాయి సంబంధాలున్నాయి. పార్టీ అధికారంలో లేని సంక్షోభ సమయంలోనూ పార్టీని వీడకుండా కొనసాగడమే కాకుండా, కార్యకర్తలను పార్టీ వీడకుండా కాపాడిన వ్యక్తిగా మోహన్‌రెడ్డికి పార్టీలో పేరుంది. పార్టీకి వీరవిధేయుడిగా పేరున్న మోహన్‌రెడ్డికి రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ పదవి రాబోతోందని మంత్రి వెంకటరెడ్డి లోక్‌సభ ఎన్నికల సందఠరేలో కార్యకర్తల సమావేశంలో ప్రకటించగా, ఆయనకు కార్పొరేషన్ ఛైర్మన్ పదవి ఖాయమని భావించారు. ఈ నేపథ్యంలో డీసీసీ అధ్యక్షపదవికి సైతం ఇటీవల ఆయన పేరుని అధిష్టానం పరిశీలించింది. జిల్లా కేంద్రంలో అందుబాటులో ఉండే నేతగా, పార్టీ వ్యవహారాలను, కార్యక్రమాలను సమర్థంగా నిర్వహించే నాయకుడిగా గుర్తించి డీసీసీ బాధ్యతలివ్వాలని జిల్లానేతలు సూచించగా, కీలకమైన పదవి ఇవ్వాలని కేడర్ అభిప్రాయపడింది. ఈ పరిస్థితుల్లో అయితే రాష్ట్ర కార్పొరేషన్ పదవి, లేకపోతే డీసీసీ అధ్యక్ష పదవి ఖాయంగా వస్తుందని భావిస్తున్న తరుణంలో అనూహ్యంగా మోహన్‌రెడ్డికి పీసీసీ ఉపాధ్యక్షపదవి రావడంపై నల్లగొండ పార్టీశ్రేణుల్లో నైరాశ్యం నెలకొంది. ఈ పదవి స్వీకరించవద్దనే అభిప్రాయాలు వెల్లడవుతున్నాయి. ఆశించని పదవిని ఎందుకిచ్చారనే అంశంపై తర్జనభర్జనపడుతున్నారు.

**ఇంటి పేరు తెచ్చిన తంటా..**

మోత్కూరు: కాంగ్రెస్ అధిషా'నం ప్రకటించిన రాష్ట్ర ప్రధాన కార్యద ర్శుల జాబితాలో పేరు పక్కన ఇంటి పేరు లేకపోవడంతో ఇద్దరు నాయ కులు ఆ పదవి నాదేనంటే నాదే అని చెప్పుకున్నారు. కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ సోమవారం టీపీసీసీ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. అందులో రాష్ట్ర ప్రధాన కార్యదర్శుల్లో ఒక పేరు ఉపేందర్‌రెడ్డి అని ఉంది. ఆ పేరు పక్కన ఇంటి పేరు లేదు.

దీంతో మోత్కూరు మునిసిపాలిటీ పరిధిలోని రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు చింతల ఉపేందర్‌రెడ్డి తనకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవి ఇచ్చారని చెబుతుండగా, ఆలేరు నియోజక వర్గం పరి?ధిలోని కొల్లూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు జనగామ ఉపేందర్‌రెడ్డి తనకే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవి ఇచ్చారని చెబుతున్నారు. ఇద్దరూ ఎవరికి వారు ఆ జాబితాలో ఉన్నది తన పేరేనని చెబుతున్నారు. ఇద్దరూ ఒకరి తర్వాత ఒకరు వెళ్లి టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌ను కలిసి సన్మానించి క ృతజ్ఞతలు తెలిపారు.

ఇద్దరు నాయకులు తానే రాష్ట్ర ప్రధాన కార్యదర్శినని చెబుతుండడంతో కాంగ్రెస్ నాయకులు, కార్య కర్తలు అయోమయానికి గురయ్యారు. ఈ విషయమై యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డిని అడగ్గా ఏఐసీసీ నుంచి వచ్చిన జాబితా అయినందున రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎవరు నియమితులయ్యారని పార్టీ నాయకత్వమే చెబుతుందన్నారు.

**పీసీసీ ప్రధాన కార్యదర్శిగా జనగాం ఉపేందర్‌రెడ్డి**

ఆలేరు రూరల్: పీసీసీ ప్రధాన కార్యదర్శిగా యాదాద్రిభువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొల్లూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జనగాం ఉపేందర్‌రెడ్డిని నియమిస్తూ మంగళవారం పీసీసీ అధ్యక్షుడు మహేషకుమార్‌గౌడ్ నియామకపత్రం అందజేశారు. తన నియామకానికి సహకరించిన పీసీసీ అధ్యక్షుడు మహేషకుమార్‌గౌడ్‌కు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఉపేందర్‌రెడ్డి క ృతజ్ఞతలు తెలిపారు.

## కొమ్మినేని శ్రీనివాసరావుకు 14 రోజుల రిమాండ్

అమరావతి మహిళల పట్ల అనుచిత వ్యాఖ్యలకు సంబంధించిన కేసులో అరెస్టయిన సాక్షి ఛానల్ న్యూస్ యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావుకు న్యాయస్థానంలో చుక్కెదురైంది. ఆయనకు 14 రోజుల పాటు జ్యుడిషియల్ రిమాండ్ విధిస్తూ గుంటూరు జిల్లా మంగళగిరి కోర్టు నేడు ఆదేశాలు జారీ చేసింది. సోమవారం నాడు కొమ్మినేని శ్రీనివాసరావును హైదరాబాద్‌లో పోలీసులు అదుపులోకి తీసుకున్న సంగతి తెలిసిందే. ఆయనను ఇవాళ గుంటూరు జిల్లా మంగళగిరిలోని కోర్టు ముందు హాజరుపరిచారు. వాదనలు విన్న న్యాయస్థానం ఆయనకు 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ విధించింది. కోర్టు ఉత్తర్వుల అనంతరం కొమ్మినేని శ్రీనివాసరావును తదుపరి చర్యల నిమిత్తం గుంటూరు జిల్లా జైలుకు పోలీసులు తరలించారు.

# పాలన.. పండగ!

దానిపై ప్రత్యేక కథనం..ప్రభుత్వం అంటే ఎలా ఉండాలి.. ప్రజలు మెచ్చేటట్టు ఉండాలి.. భయపడేటట్టు కాదు..గత ప్రభుత్వంలో నోరెత్తితే ఏం జరుగుతుందో అనే భయం సాధారణ ప్రజానీకం నుంచి ఉద్యోగుల వరకూ ఉండేది.. నాటి ఐదేళ్లు నియంత పాలన సాగిందని ప్రజలు తమ ఓటు ద్వారా చెప్పకనే చెప్పారు.. గోదావరి జిల్లాలో ఫ్యాన్‌కు రెక్కలు లేకుండా చేసేశారు. కూటమికి పట్టం కట్టారు.. ఈ ఏడాదిలో కూటమి ప్రభుత్వ పాలన ప్రజలు ఆశించినట్టుగానే ఉందనేది ఓటరు అభిప్రాయం.. ఎందుకంటే ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం గా ముందడుగు వేస్తోంది. అధికారంలోకి వచ్చిన వెంటనే ఐదేళ్ల రహదారుల నరకానికి స్వస్తి చెప్పింది..అవ్వా తాతలకు ఆర్థిక భరోసా నిస్తూ పింఛన్ల పెంపు..రీసర్వే చిక్కులపై ప్రత్యేక ద ృష్టి.. మహిళామణులకు ఉచిత సిలిండర్లు.. రేషన్ బియ్యం మాఫియాపై ఉక్కుపాదం.. పేద లకు కడుపు నిండా భోజనం.. భవన నిర్మాణ దారు లకు ఉచిత ఇసుక.. మత్స్య కారులకు భరోసా.. విద్యార్థులకు కిట్లు.. ప్రసవా నంతరం బేబీ కిట్లు.. జీవనాడి పోలవరం ప్రాజెక్టు చకచక..ఇలా ఒకటేంటి ఒకపక్క అభివ ృద్ధి మరో పక్క సంక్షే మమే అజెండాగా సీఎం చంద్రబాబు ఏడాది పాలన సుపరిపాలన దిశగా అడుగులు వేసింది.

**రేషన్ మాఫియాపై ఉక్కుపాదం..** వైసీపీ ఐదేళ్ల పాలనలో కాకినాడ కేంద్రంగా వందలకోట్ల రేషన్ బియ్యం మాఫియా నడి చింది.ప్రధానంగా వైసీపీ అధికారంలో ఉన్న ఐదేళ్లలో నాటి కాకినాడ సిటీ వైసీపీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి కుటుంబం, ఆయన అనుచరులు బియ్యాన్ని కనివినీ ఎరుగని రీతిలో బొక్కేశారు. నౌకల ద్వారా ఆఫ్రికా దేశాలకు అమ్మేసుకుని వేల కోట్లు గడించారు. వైసీపీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి, ఆయన ప్రధాన అనుచరుడు వినోద్ అగర్వాల్‌కు చెందిన రెండు కంపెనీలు వైసీపీ ఐదేళ్ల పాలనలో రూ.4,995 కోట్ల విలువైన 13.41లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం విదేశాలకు విక్రయించినట్టు సమాచా రం. కాకినాడ నుంచి పశ్చిమ ఆఫ్రికా దేశానికి స్టెల్లా నౌకలో రహస్యంగా ఎగుమతికి సిద్ధం చేసిన రేషన్ బియ్యం పట్టుబడ్డంతో ఈ స్మగ్లింగ్ వ్యవహారం అధికారికంగా బయటకు వచ్చింది. ఈ నేపథ్యంలో రేషన్ మాఫియాపై ప్రభుత్వం సిట్‌ను నియమించింది. మొత్తం రూ.84.87 కోట్ల విలువైన 22,947 మెట్రిక్ టన్నుల బియ్యం పట్టు బడిన 13 కేసులపై విచారణకు ఆదేశించడంతో రేషన్ మాఫియా వణికిపోయింది.

**గ్యాస్ కాదని తేల్చేశారు!** మహిళలకు ఏటా మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లను అందిస్తామన్న హామీ మేరకు సీఎం చంద్రబాబు ఈ పథకాన్ని అమలు చేస్తున్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 13 లక్షల గ్యా స్ కనెక్షన్లు ఉన్నాయి.తొలి విడత ఉచిత సిలిం డర్ కింద ఉమ్మడి జిల్లాలో 11.52 లక్షల మంది ఈ సదుపాయం వినియోగించుకోగా వీరికి రూ.95 కోట్లు ఖాతాల్లో ప్రభుత్వం జమ చేసింది. రెండో ఉచిత సిలిండర్ ఇప్పటికే 6.70 లక్షల మంది తీసుకున్నారు.డబ్బులు జమవుతున్నాయి.

**డీఎస్సీ నిర్వహణ..** నిరుద్యోగులకు ప్రభుత్వం వరం ప్రకటిం చిం ది.జగన్ ప్రభుత్వంలో నోటిఫికేషన్‌కు నోచుకోని డీఎస్సీని కూటమి అమలు చేసింది. గతేడాది ఏప్రిల్ 22న చంద్రబాబు జగ్గంపేట ఎన్నికల ప్రచార సభకు వచ్చినప్పుడు డీఎస్సీపై తొలి సంతకం చేసే పెన్ను ఇదేనంటూ హెలీ ప్యాడ్ వద్ద ఓ యువతి ఇచ్చిన పెన్నును ప్రజ లకు చూపించారు.దానికి తగ్గట్టుగా ఉమ్మడి జి ల్లాలో 1,278 ఖాళీలను భర్తీ చేయడానికి నోటిఫి కేషన్ వేసి పరీక్ష కూడా నిర్వహించారు.

**నేడు నాణ్యమైన సరుకు..** వైసీపీ ఐదేళ్లలో మందుబాబులు నరకం చూ శా రు.అప్పట్లో మందు బాబులకు ప్రభుత్వ మద్యం దుకాణాల పేరుతో నాసిరకం మద్యం అంటగట్టి అప్పటి ప్రభుత్వ పెద్దలు వేలకోట్లు సంపాదిం చారు.కూటమి ప్రభుత్వం రాగానే మద్యం మాఫి యాకు చెక్ పెట్టింది.ప్రైవేటు దుకాణాలకు అను మతిచ్చి నాణ్యమైన మద్యాన్ని తెచ్చింది.

**వచ్చిన వెంటనే.. దారి..చూపారు** వైసీపీ ఐదేళ్ల పాలనలో ప్రజలు రహదా రులపై ప్రత్యక్ష నరకం చూశారు. ప్రతిపక్ష హెూ దాలో సమస్యలపై పోరాడిన కూటమి అధికారంలోకి రాగానే రహదారులపై గుం తలు పూడ్చడాన్ని ప్రాధాన్య ప్రాజెక్టుగా చేప ట్టింది. ఈ ఏడాది సంక్రాంతి నాటికి ఎక్కడా రహదారులపై గుంతలు ఉండకూదన్న సీఎం చంద్రబాబు ఆదే శాలతో జిల్లాలో సుమారు 400 కిలోమీటర్ల మేర గుంతలన్నీ పూడ్చారు. ఒకప్పుడు రాజానగరం– కాకినాడ ఏడీబీ రోడ్డు, వేమగిరి–సామర్లకోట రహదారులపై ప్రయా ణించాలంటే నరకం. కానీ ఇప్పుడు కూటమి ప్రభుత్వ చొరవతో ఈ రహదా రులన్నీ అద్దాలను తలపిస్తున్నాయి. కాకినాడ– రాజ మహేంద్రవరం కెనాల్ రోడ్డు అభివ ృద్ధికి రూ.160 కోట్ల వరకు వ్యయం కానుంది.

**గ ృహ'యోగమే'** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో గత వైసీపీ ప్రభుత్వం ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 3.06 లక్షల మందిని పేదల ఇళ్లస్థలాలకు అర్హులుగా గుర్తించింది.పేదల ఇళ్లస్థలాలకు అనువు కాని ప్రాంతాలను ఎంపిక చేసి ఇబ్బందులకు గురిచేసింది.కూటమి వచ్చాక ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా వ్యాప్తంగా 32 వేల మంది పేదల దరఖాస్తు చేసుకున్నారు. పేదలు ఇల్లు కట్టుకుంటే ఉచితంగా ఇసుక అందిస్తున్నారు.

**పేదలకు పండగే...** సీఎం చంద్రబాబు గద్దెనె క్కిన తర్వాత పింఛన్‌ను రూ.4వేలు చేశారు. తొలి నెల జూలై మాత్రం పాత ఏరి యర్స్ రూ.3 వేలు కలిపి రూ.7 వేలు చొప్పున అందించారు. జిల్లాలో 2.35 లక్షల మంది పింఛన్ దారులు ఒకటో తేదీనే నెలకు రూ.102 కోట్లు అందుకుంటున్నారు. మరో పక్క గత వైసీపీ ప్రభుత్వంలో మూసేసిన అన్న క్యాంటీన్లు మళ్లీ తెరుచుకున్నాయి. జిల్లా కేంద్రం రాజమహేంద్ర వరంలో మూడు, కొవ్వూరు, నిడదవోలులో ఒక్కొక్కటి చొప్పున తెరుచు కున్నాయి. అనపర్తి నియోజక వర్గ కేంద్రంలోనూ ఏర్పాటు చేశారు.

# హలో జగన్ గారూ... మీ కపట బుద్ధి చూస్తే నవ్వొస్తోంది

సాక్షి చానల్లో ఓ డిబేట్లో అమరావతి మహిళలను కించపరిచేలా తీవ్ర వ్యాఖ్యలు చేయడం ఏపీలో రాజకీయ దుమారం రేపుతోంది. టీడీపీ, వైసీపీ నేతల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. ఈ క్రమంలో మంత్రి నారా లోకేశ్ వైసీపీ అధినేత జగన్ ను ఉద్దేశించి విమర్శనాస్త్రాలు సంధించారు. జగన్ తీరును ఎండగట్టారు. గత ఐదేళ్ల పాలనపై ఘాటైన ఆరోపణలు చేశారు. "జగన్ గారూ! మీ కపట బుద్ధి చూస్తే నవ్వొస్తోంది" అంటూ ధ్వజమెత్తారు. తన జీవితాన్ని, జగన్ జీవితాన్ని పోల్చారు. "నాకు కాలేజీ జీవితం ఉంది, మీకు జైలు జీవితం ఉంది. నాకు క్లాస్‌మేట్స్ ఉన్నారు, మీకు జైల్‌మేట్స్ ఉన్నారు. అర్థం అయ్యిందా రాజా?" అని లోకేశ్ ప్రశ్నించారు. మహిళలను గౌరవించడం తనకు నేర్పించారని, కానీ జగన్ మాత్రం కన్నతల్లిని, సొంత చెల్లిని ఇంటి నుంచి గెంటేసి, కోర్టుకు లాగారని ఆరోపించారు. అంతేకాకుండా, వారిపై రోజూ మీడియా, సోషల్ మీడియా ద్వారా దుష్ప్రచారం చేయిస్తున్నారని లోకేశ్ విమర్శించారు. జగన్ ఐదేళ్ల ముఖ్యమంత్రి పాలన ఒక చీకటి అధ్యాయమని లోకేశ్ అభివరి?ంచారు. ఈ కాలంలో కక్ష సాధింపు రాజకీయాలు, దళితులు మరియు మహిళలపై అఘాయిత్యాలు, మీడియా ద్వారా అబద్ధాల ప్రచారం జరిగాయని ఆరోపించారు. తమ ప్రభుత్వాన్ని విమర్శించిన వారిపై అక్రమ కేసులు బనాయించి, జైళ్లలో పెట్టించారని, ఆంధ్రప్రదేశ్‌ను పోలీస్ రాజ్యంగా మార్చారని దుయ్యబట్టారు. "మీ హయాంలో జరిగిన నేరాలకు మమ్మల్ని నిందించే ప్రయత్నం కూడా చేయొద్దు. కప్పిపుచ్చే రోజులు పోయాయి" అని నారా లోకేశ్ స్పష్టం చేశారు.

## అఖిల పక్ష బ ృందాలతో సమావేశమైన ప్రధాని మోదీ..

'ఆపరేషన్ సిందూర్' చేపట్టిన తర్వాత, భారత్ వైఖరిని ప్రపంచ దేశాలకు తెలియజేయడానికి వివిధ దేశాల రాజధానులలో పర్యటించిన పలు పార్టీల ప్రతినిధి బ ృందాల సభ్యులతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంగళవారం సాయంత్రం సమావేశమయ్యారు. ఈ సందఠరేగా, ప్రతినిధి బ ృందాల సభ్యులు తమ పర్యటన అనుభవాలను ప్రధానితో పంచుకున్నారు. ఈ సందఠరేగా కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ తో ప్రధాని మోదీ ప్రత్యేకంగా ముచ్చటించారు. ఆయనకు షేక్ హ్యాండ్ ఇచ్చి అభినందించారు. విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్. జైశంకర్ ఇప్పటికే ఈ ప్రతినిధి బ ృందాలతో సమావేశమై, పాకిస్థాన్ ప్రేరిత ఉగ్రవాదంపై భారతదేశం యొక్క బలమైన వాదనలను ప్రపంచానికి తెలియజేయడంలో వారు చేసిన క ృషిని ప్రశంసించారు. సుమారు 50 మందికి పైగా సభ్యులతో కూడిన ఏడు ప్రతినిధి బ ృందాలు ఈ పర్యటనలు చేపట్టాయి. వీరిలో అధికశాతం ప్రస్తుత పార్లమెంట్ సభ్యులు కాగా, మాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ దౌత్యవేత్తలు కూడా ఉన్నారు. ఈ బ ృందాలు మొత్తం 33 విదేశీ రాజధానులు మరియు యూరోపియన్ యూనియన్‌ను సందర్శించాయి. ఈ ప్రతినిధి బ ృందాలలో నాలుగు పాలక కూటమికి చెందిన ఎంపీల నేత ృత్వంలో పర్యటించాయి.

# ప్రైవేటు విద్యా వ్యాపారులతో కుమ్మక్కైన విద్యాశాఖ అధికారులు.

### పర్యవేక్షణ నిల్. కమిషన్లు ఫుల్. పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ ఎం డి రఫీ.



**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు నూతన అడ్మిషన్ల ప్రక్రియ ముగించుకున్నా పరిశీలన చేయాల్సిన విద్యాశాఖ అధికారులు తమకేమీ తెలియనట్లుగా పట్టింపు లేని ధోరణితో మొద్దు నిద్ర పోతున్నారని పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ ఎం డి.రఫీ అన్నారు. నంద్యాల పట్టణం లో పి డి యస్ యూ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందరరేగా పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ ఎం డి.రఫీ మాట్లాడుతూ ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యా ప్రమాణాలు పాటించకుండా సంపాదనే లక్ష్యంగా విద్యా వ్యాపారానికి పాల్పడుతూ పేద వర్గాల వద్ద అధిక మొత్తంలో డొనేషన్ల పేరుతో ఫీజులను గుంజుతూ పేదల రక్తాన్ని జలగల్లా పీల్చుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధనలు పాటించని ఏ ఒక్క ప్రైవేట్ విద్యాసంస్థపై అధికారులు చర్యలు తీసుకునే సాహసం చేయలేకపోతున్నారని దీని అంతర్యం ఏమిటో విద్యాశాఖ అధికారులే చెప్పాలని డిమాండ్ చేశారు. ఆకాశాన్ని తాకే ఎత్తయిన భవనాలలో తరగతులు నిర్వహించడం, సురక్షిత మంచినీటి సౌకర్యం కల్పించకపోవడం, గ్రౌండ్ సౌకర్యం లేకపోవడం, ఫైర్ సేఫ్టీ లేకపోవడం, ఫ్రీ ప్రైమరీ కి పర్మిషన్ తీసుకొని హై స్కూల్స్ నడిపిస్తున్న వైనం,తరగతి గదులలో కనీసం వెలుతురు,గాలి లేకుండా చీకటి గదులలో తరగతులను కొనసాగించడం, అర్హతలు లేని ఉపాధ్యాయులను తక్కువ జీతభత్యాలకు నియమించుకోవడం లాంటి అసౌకర్యాలను విద్యార్థులకు కల్పించి లక్షల రూపాయలు డిమాండ్ చేసినా విద్యాశాఖ అధికారులు నోరు మెదపకుండా గప్ చుప్ సంబర బుడ్డి లాగ వ్యవహరించడం బాధాకరమని వారు అన్నారు. కమిషన్లకు కక్కుర్తి పడిన అధికారుల నిర్లక్ష్యం వైఖరి మూలంగా ప్రభుత్వ బడులు నిర్లక్ష్యానికి గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు మేల్కొని విద్యాహక్కు చట్టం ప్రకారం నడుచుకోని ప్రైవేటు విద్యాసంస్థలపై తక్షణమే చర్యలు తీసుకొని తమ నిజాయితీని నిరూపించుకోవాలని వారు తెలిపారు. జిల్లా కలెక్టర్లు సైతం స్పందించి ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజులు, సౌకర్యాలను పర్యవేక్షించి ప్రభుత్వానిబంధనలు పాటించని వారిపై చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పి డి ఎస్ యు ఆధ్వర్యంలో దశాలి వారిగా కార్యక్రమం చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో పిడి ఎస్ యూ జిల్లా ఉపాధ్యక్షులు షైక్ షాహీద్,జిల్లా నాయకులు. మధు,వినోద్, కిరణ్,బాలాజీ,కిరణ్,నాయక్,వంశీ, తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి

### శేషయ్య,మూడవ పట్టణ సిఐ



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు నగరం,మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధి,జొహరాపురం రోడ్డు,అశ్విని ఆసుపత్రికి సమీపంలో ఫూట్ పాత్ పై గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన జరిగింది. ఈ మేరకు సిఐ శేషయ్య తెలిపిన వివరాలు...ఆ వ్యక్తిని ఆసుపత్రి సెక్యూరిటీ సిబ్బంది గు ర్తించినట్లు చెప్పారు.అతన్ని పరిశీలించగా అతని వయసు ( 30 నుండి 40 సం..లు మ ధ్య) ఉంటుందని అన్నారు.అతను చామనచాయ వర?ంలో ఉండి,మాసిన గడ్డంతో ఉన్నా డు.అతని శరీరంపై 1) నీలం రంగు గల అంగి,2) ముదురు నీలం రంగు గల పాంట్,3) పింక్ రంగు గల బనియన్ వేసుకొని ఉన్నాడన్నారు.ఇతని ఆచూకి తెలిసిన వారుసిఐ : 9121101061,ల్యాండ్ నం : 08518-277187 అనే నెంబర్లకు సమాచారం ఇవ్వా లని సిఐ తెలిపారు.

## గడివేముల గ్రామ అభివృద్ధి కొరకు ముళ్లపొదలను తొలగిస్తున్న టిడిపి నాయకులు..



**పల్లె వెలుగు దినపత్రిక** గడివేముల నంద్యాల జిల్లా గడివేముల మండలంలో మండల టిడిపి కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి, గడివేముల మూల పెద్దమ్మ ఆలయ కమిటీ చైర్మన్ దేశం రమణారెడ్డి. గడివేముల గ్రామ ప్రజలు మురుగునీరు వెళ్ళాక ఇబ్బంది పడుతూ ఉంటే రహదారి వెంట ప్రతిరోజు , పొలాలకు వెళ్లే రైతులు అవస్థలు పడకుండా గ్రామ అభివృద్ధిగా దశగా పరుగులు తీసే విధంగా తనదైన శైలిలో ఈరోజు మూలమడ దారిలో పొక్లిన్తో సైడ్ కి ఉన్న మురుకు కుంటలోను కంపచెట్లను శుభ్రం చేసి మురుగనీరు గ్రామం నుండి వెళ్లిపోయే విధంగా గ్రామ అభివృద్ధి కొరకు పాటుపడుతున్న గడివేముల మండల టిడిపి కన్వీనర్ దేశం సత్యనారాయణ రెడ్డి స్వయాన దగ్గర ఉండి పర్యవేక్షణతో శుభ్రం చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ చెందిన రమణారెడ్డి షఫీ మొదలు పాల్గొన్నారు.



## చిన్న వయసులోని పెళ్లి చేసిన వారిపై తల్లిదండ్రులు ఇద్దరు పైన కేసు నమోదు చేస్తాం

### బాల్య వివాహాలను అరికడదాం



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూన్ 10** ఎమ్మిగనూరు మండలంలో ఏనుగు బాల గ్రామంలో కిశోర వికాసం వేసేవి సెలవుల కార్యక్రమంలో కిషోర్ బాలికల తల్లిదండ్రుల సమావేశ నికి ముఖ్య అతిథులుగా మహిళా పోలీస్ శ్రేష్ట ఏఎన్ఎం నాగజ్యోతి మాట్లాడుతూ గ్రామంలో కిశోర బాలికలకు చిన్న వయసులో పెళ్లిళ్లు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు అమ్మాయికి 19 సంవత్సరాలు అయిన తర్వాతనే పెళ్లిళ్లు చేయాలని తల్లిదండ్రులు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ జి అంజినమ్మ జయమ్మ పెద్దక్క ఆశ వర్కర్స్ మారెమ్మ అరుణ జ్యోతి సరస్వతి ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులుపాల్గొన్నారు

## బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి.



**రుద్రవరం. జూన్ 10 పల్లె వెలుగు** బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మీదేవి తెలిపారు. మంగళవారం మండలంలోని కోటకొండ గ్రామపంచాయతీలోని చెంచుగూడెం అంగన్వాడి సెంటర్లో కిషోరి వికాసం వేసవి సెలవులు కార్యక్రమాలలో భాగంగా కిశోర బాలికలు, వారి తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించడం జరిగింది. బాల్య వివాహాల నిర్మూలన , చట్టాలు, విద్య హెల్దీ ఫుడ్ , రుతుక్రమం జాగ్రత్తలు, వారి హక్కుల గురించి తెలియజేశామన్నారు. తల్లులతో కిశోర బాలికలతో యోగాసనాలు చేయించడం జరిగింది. అనంతరం ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ కూడా చేయించడం జరిగింది. కిశోర బాలికలు కల్చరల్ ఆక్టివిటీస్ లో పాల్గొనడం జరిగింది. బహుమతులు ఇవ్వడం జరిగినది. బాల్యవివాహాల రహిత గ్రామంగా చేసే బాధ్యత మన అందరి మీద ఉన్నది.మన అంగన్వాడీ పిలుస్తుంది ప్రోగ్రాం లో భాగంగా మూడు సంవత్సరాలు నిండినపిల్లలను మా అంగన్వాడికి పంపించాలని అవగాహన కల్పించడం జరిగింది.. స్నాక్స్ ఇవ్వడం జరిగినది. ఈ సమావేశంలో సచివాలయం పంచాయతీ సెక్రటరీ నరసింహ వర్మ, పొదుపు వివో ఏ, ఏఎన్ఎం, సచివాలయం వెలోరే అసిస్టెంట్, డిజిటల్ అసిస్టెంట్, అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

## పారదర్శకంగా సమగ్ర భూ సర్వే.



**రుద్రవరం. జూన్ 10 పల్లె వెలుగు :** పారదర్శకంగా సమగ్ర భూ సర్వే నిర్వహిస్తున్నట్లు వీఆర్వో పుల్లయ్య తెలిపారు. మంగళవారం సమగ్ర భూ సర్వేలో భాగంగా ఆర్ నాగులవరం పొలిమేరలో ఉన్న భూములకు సర్వే నిర్వహించారు. సంబంధిత రైతులకు ముందు రోజు నోటీసులు జారీ చేసి వారి సమక్షంలో భూముల హద్దులను చూపించి వాటిదగ్గర సర్వే చేసి రైతుల దగ్గర నుంచి భూమికి సంబంధించిన పత్రాలు తీసుకొని సమగ్ర భూ సర్వే నిర్వహిస్తున్నామన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా రీ సర్వే నిర్వహిస్తున్నామన్నారు. రైతులు కూడా సర్వే కార్యక్రమానికి సహకరించాలని ఆయన కోరారు. ఈ సర్వే కార్యక్రమంలో సర్వేర్లు రఫీ, జ్యోతి, వీఆర్ఏ ఓబులేసు పాల్గొన్నారు.

## మంత్రి ఎన్ఎండి ఫరూక్ ను మర్యాదపూర్వకంగా కలిసిన నాగేశ్వరరావు యాదవ్ , పోతురాజు రవికుమార్.



**పల్లె వెలుగు నంద్యాల.** కర్నూల్ డిస్టిక్ కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటి చైర్మన్ గా ఎన్నికైన నాగేశ్వరరావు యాదవ్ మొదటిసారిగా ఆంధ్రప్రదేశ్ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ని వారి నంద్యాల క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అనంతరం నియోజకవర్గ పరిశీలకులు పోతురాజు రవి కుమార్ తో పలు రాజకీయ అంశాలపై వారి చర్చించడం జరిగింది . ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఏ.వి.ఆర్ ప్రసాద్ , డిస్ట్రిబ్యూషన్ కమిటీ చైర్మన్ చాబోలు ఇలియాస్ తదితరులు పాల్గొన్నారు.



## కర్నూల్ ఇందిరా గాంధి నగర్ నందు గల పట్టణ నిరాశ్రయుల వసతి గృహాన్ని పరిశీలించిన న్యాయమూర్తి



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి ఇందిరా గాంధి నగర్ నందు గల పట్టణ నిరాశ్రయుల వసతి గృహాన్ని తనిఖీ చేశారు. కార్యాలయాలకు సంబందించిన రిజిస్టర్ లను పరిశీలించి అక్కడి సౌకర్యాలు, పరిశుభ్రతను పరిశీలించారు.అక్కడి వారిని అడిగి వారికీ అందించే భోజన వసతి సదుపాయలను గురించి తెలుసు కొన్నారు . వసతి గృహానికి సంబంధించిన రిజిస్టర్ లను తప్పనిసరిగా మెయింటైన్ చేయాలని పట్టణ వసతి గృహ నిర్వాహకురాలి ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ వెంకటరమణ, డాక్టర్ రాయపాటి శ్రీనివాసులు తదితరులు పాల్గొనారు.



## నంద్యాల జిల్లా లో కదంతొక్కిన వైసిపి మహిళ నేతలు.

### రెడ్ బుక్ రాజ్యాంగం నశించాలంటూ నిరసన గళం వినిపించారు. ఊగి ఊగి ప్రసంగాలు చేసిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎక్కడ వున్నాడు అంటూ మండిపడ్డ మహిళలు.



**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల పట్టణంలోని స్థానిక బొమ్మల సత్రం లో బీఆర్ అంబెడ్కర్ విగ్రహం వద్ద వైసిపి మహిళా విభాగం ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. రెడ్ బుక్ రాజ్యాంగం వద్దు అంబెడ్కర్ రాజ్యాంగం ముద్దు అంటూ వైసీపీ మహిళా నేతలు నినాదాలు చేశారు. కూటమి ప్రభుత్వం తీరు మారకుంటే రానున్న రోజుల్లో మహిళలు , ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

## ఎక్స్ ద్వారా బాలకృష్ణ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎం.పి బస్తిపాటినాగరాజు



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** సినీ నటుడు, హిందూపురం ఎం.ఎల్.ఏ పద్మభూషణ్ నందమూరి బాలక ృష? కి కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.. ఢిల్లీ పర్యటన లో ఉన్న ఆయన సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ ద్వారా శు భాకాంక్షలు తెలియజేశారు.. బసవతారకం క్యాన్సర్ ఆసువత్రి ద్వారా ఎంతో మంది పేద ప్రజలకు ఉచిత వైద్యం అందిస్తున్న మీకు సంపూర? ఆరోగ్యం , సుఖసంతోషాలు అందించాలని దేవుడిని ప్రార్థిస్తున్నా..సినీ , రాజకీయ రంగాల్లో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటూ బాలక ృష? కు జన్మదిన శుభాకాంక్షలు అంటూ ఎక్స్ లో పోస్ట్ చేసారు...

# పాకెట్ పార్కు పనులు త్వరితగతిన పూర్తి చేయాలి




### నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** నగరంలోని ఆనంద్ థియేటర్ సమీపంలోని హంద్రీ నది ఒడ్డున డంప్ తొలగించి నిర్మిస్తున్న పాకెట్ పార్కు త్వరితగతిన పూర్తి చేయాలని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన పాకెట్ పార్కు పనులు పరిశీలించారు.

ఈ సందరరేగా కమిషనర్ మాట్లాడుతూ.. రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి టీజీ భరత్ ఆదేశాల మేరకు, హంద్రీ నది ఒడ్డున ఉన్న డంప్ తొలగించామని,ఆ స్థానం రూ.10 లక్షలతో పాకెట్ పార్కు నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. ఫెన్సింగ్, గ్రావెల్ పనులు దాదాపు పూర్తి అయ్యాయని, పచ్చదనం పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

కాగా అంతకుముందు కమిషనర్.. వెంకటరమణ కాలనీ, అశోక్ నగర్ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పరిష్కార పనులను పరిశీలించారు. కార్యక్రమంలో ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, హార్టికల్చర్ ఏడి విజయలక్ష్మి, డిఈఈలు క ృష?లత, గంగాధర్, టిపిఈలు మహేష్, మనోజ్, పాల్గొన్నారు.

# కర్నూలు నందు గల సాయి అనాధ ఆశ్రమాన్ని తనిఖీ చేసిన న్యాయమూర్తి



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** గౌరవ జాతీయ, రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీ బి. లీలా వెంకట శేషాద్రి , మరియు %ూాఖవీ% కమిటీ సభ్యులైన శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ వెంకట హరినాథ్, రాయపాటి శ్రీనివాసులు, పారా లీగల్ వాలంటీర్ లు కలసి మంగళవారం నాడు కర్నూలు బుధవారపేట నందు గల సాయి అనాధ ఆశ్రమాన్ని తనిఖీ చేయడం జరిగింది. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలతో తనిఖీ చేపట్టారు. ఆశ్రమంలోనీ పిల్లలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అనాధ ఆశ్రమంలో పరిశీలించడానికి సరైన రికార్డులు లేవని అలాగే పరిశుభ్రతను పాటించడం లేదని అక్కడి సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనాధాశ్రమానికి సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేసుకోలేదని వారిని మందలించారు, ఇకనుంచైనా రికార్డులను మెయింటైన్ చేస్తూ అనాధ ఆశ్రమాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ డీసిపిఓ శారద మరియు పద్మ డిస్ట్రిక్ట్ ప్రొబేషనరీ ఆఫీసర్ దివాకర్ పాల్గొన్నారు.

# ఆరోగ్యానికి యోగా దివ్యౌషధం




### నగరపాలక మేనేజర్ యన్.చిన్నరాముడు

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** సంపూర్ణ ఆరోగ్యానికి యోగా సాధన దివ్య ఔషధమని నగరపాలక మేనేజర్ యన్.చిన్నరాముడు తెలిపారు. మంగళవారం బిర్లా కాంపౌండ్‌లోని ఖానా–ఖజానా వద్ద 'స్ట్రీట్ యోగా' కార్యక్రమానికి ఆయన హాజరై, ఆసనాలు చేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ.. ఆరోగ్యంగా జీవించడానికి యోగాసనాలను నిత్యం ఆచరించాలన్నారు. ప్రజలకు యోగాపై మరింత అవగాహన కల్పించాలనే లక్ష్యంతోనే ప్రభుత్వం యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. నగరంలో ప్రతి సచివాలయ పరిధిలో ఉచిత యోగ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, నగర ప్రజలంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కోచ్‌లు అవినాష్ శెట్టి, మునిస్వామి, అక్షర, తదితరులు పాల్గొన్నారు.

# కిశోర బాలికల సాధికారత మనందరి బాధ్యత..

## చిన్న వయసులో బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరం..



**పల్లె వెలుగు దినపత్రిక గడివేముల** నంద్యాల జిల్లా గడివేముల మండలం పరిధిలోగల పెసరవాయి గ్రామంలో బాలికల కిషోర అవగాహన గురించి ఈరోజు సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ఒడ్డు లక్ష్మీదేవి ముఖ్యఅతిథిగా హాజరైనారు, సమావేశానికి హాజరైన ముఖ్య అతిథులు మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు క ృషి చేయాలని గ్రామపంచాయతీలోని గ్రామ సచివాలయంలో కిషోర వికాసం వేసవి సెలవులు కార్యక్రమాలలో భాగంగా కిశోర బాలికలు, వారి తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి బాల్య వివాహాల నిర్మూలన ,చట్టాలు, విద్య, ఆరోగ్యకరమైన ఆహారం , రుతుక్రమం జాగ్రత్తలు, వారి హక్కుల గురించి తెలియజేశారు. అనంతరం ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ కూడా చేయించడం జరిగింది. బాల్యవివాహాల రహిత గ్రామంగా చేసే బాధ్యత మన అందరి మీద ఉన్నది. గ్రామంలో ఉన్న అంగన్వాడీ పిలుస్తుంది ప్రోగ్రాం లో భాగంగా మూడు సంవత్సరాలు నిండినపిల్లలను మా అంగన్వాడికి పంపించాలని అవగాహన కల్పించడం జరిగింది. ఈ సమావేశంలో సచివాలయం మహిళా పోలీస్ అమల, పొదుపు వివో ఏ, ఏఎన్ఎం, సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్, శ్రావణి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ సువర?, అంగన్వాడీ టీచర్స్, ఆశ వర్కర్లు, ఆరోగ్య కేంద్రం సిబ్బంది, పాల్గొన్నారు.

# కేడిసీసీబి చైర్మన్ డి విష్ణు వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** పద్మభూషణ్ నందమూరి బాలక ృష? జన్మదిన సందరరేగా %ఖణజజదీ% చైర్మన్ డి విషు?వర్ధన్ రెడ్డి మరియు కర్నూల్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్క రెడ్డి మరియు కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ముఖ్య అతిథులుగా పాల్గొని కర్నూల్ జిల్లా పరిషత్ కార్యాలయంలో ఘనంగా జరిగిన బాలక ృష? జన్మదిన వేడుకలు జరిగిన సందరరేగా డి విషు?వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ సినీ నటుడిగా కళామతల్లికి, కాన్సర్ హాస్పటల్ చైర్మన్‌గా ,హిందూపురం, శాసనసభ్యునిగా ప్రజలకు సేవ చేస్తూ అందరి మన్ననలు పొందుతున్న నటసింహం నందమూరి బాలక ృష?కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆ భగవంతుని కోరుకున్నారు. నందమూరి బాలక ృష? స్వర్గీయ ఎన్టీఆర్ నట వారసుడిగా సినీరంగ ప్రవేశం చేసి, అతి తక్కువ కాలంలోనే తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపును, అభిమాన గణాన్ని సంపాదించుకుని, గత నాలుగు దశాబ్దాలుగా నందమూరి నట వారసత్వాన్ని కొనసాగిస్తున్నారని అని అన్నారు. అనంతరం కర్నూలు బ్లడ్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని సందర్శించి బ్లడ్ డొనేషన్ చేసిన వారికి అభినందించారు. అభిమానుల మధ్య కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో నందమూరి బాలక ృష? అభిమానులు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



# నేడు సి సి రోడ్లను ప్రారంభించనున్న ఎమ్మెల్యే బుడ్డా



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 10 :** పల్లె పండుగలో భాగంగా నూతనంగా నిర్మించిన సిసి రోడ్లను శ్రీశైలం శాసనసభ్యుడు బుడ్డా రాజశేఖర్ రెడ్డి బుధవారం ప్రారంభిస్తారని ఎంపీడీవో దస్తగిరి తెలిపారు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద 8 నెలల క్రితం బండి ఆత్మకూరులోని సంత గేటులో సిమెంటు రోడ్డు నిర్మించింది గాను 25 లక్షల రూపాయలు కేటాయించారు. ప్రస్తుతం రోడ్డు పూర్తయిన సందరరేగా నూతన రోడ్డను ప్రారంభిస్తారు. అదేవిధంగా బండి ఆత్మకూరు నుండి ఎర్రగుంట్ల గ్రామం వరకు 3.75 లక్షల రూపాయలతో బ్లాక్ టాప్ రోడ్డును కూడా నిర్మించారు ఈ రోడ్డును కూడా ఎమ్మెల్యే ప్రారంభిస్తారని అధికార వర్గాలు తెలిపాయి.

# బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలి.




**మహానంది, పల్లె వెలుగు** బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు క ృషి చేయాలని ఆత్మకూరు సీడీపీవో కోటేశ్వరీ తెలిపారు. మంగళవారం మహానంది మండలంలోని అబ్బీపురం, తిమ్మాపురం గ్రామాల్లో కిషోరి వికాసం వేసవి సెలవుల కార్యక్రమాలలో భాగంగా కిశోర బాలికలు, వారి తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు.ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ.. బాల్యవివాహాల రహిత గ్రామాలుగా చేసే బాధ్యత మన అందరి మీదా ఉందన్నారు. విద్య,ఆరోగ్యం,ఆన్లైన్ మోసాలు,బాల్య వివాహాలు గురించి అవగాహన కల్పించామన్నారు. అనంతరం కిశోర బాలికలకు కల్చరల్ ఆక్టివిటీస్ పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల ఐసిడిఎస్ సూపర్వైజర్లు తోట.కవిత, కుమారి, వెల్ఫేర్ చంద్ర కాంత్,డిజిటల్ అసిస్టెంట్ జహీర్, పంచాయతీ సెక్రెటరీ దివ్య, ఏఎన్ఎం అరుణ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బొలెరో వాహనం ఢీకొని వ్యక్తికి గాయాలు..

**మహానంది, పల్లె వెలుగు** బొలెరో వాహనం ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలైన ఘటన సోమవారం రాత్రి గాజులపల్లెలో చోటుచేసుకుంది. స్థానికుల వివరాల మేరకు. మహానంది మండలం గాజులపల్లె గ్రామానికి చెందిన చాకలి శ్రీను అనే వ్యక్తి రోడ్డుపై నడుచుకుంటూ బోయలకుంట్ల గ్రామానికి వెళ్తుండగా, మదీనా రైస్ మిల్ సమీపంలో బొలెరో వాహనం ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయని తెలిపారు. విషయం తెలుసుకున్న మహానంది రోడ్డు భద్రత విభాగం సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని, గాయపడిన వ్యక్తిని నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని, విచారణ చేపడుతున్నట్లు మహానంది ఎస్ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి తెలిపారు.



# బండలాగుడు సీనియర్ విభాగంలో మొదటి బహుమతి లక్షా 50 వేల రూపాయలు

### బో రెడ్డికేశవరెడ్డి, పెద్ద కొట్టాలగ్రామం



**దొర్నిపాడు జూన్ 10 పల్లె వెలుగు న్యూస్** దొర్నిపాడు మండలంలోని డబ్ల్యూ గోవిం దిన్నే గ్రామంలో ఈనెల 8, 9 ,10 తేదీలలో నిర్వహించిన మూల పెద్దమ్మ దేవర సందరరేగా ఏర్పాటుచేసిన వ ృషభరాజములపోటీలలో సీనియర్ విభాగానికి చెందిన పెద్ద కొట్టాల గ్రామానికి చెందిన బో రెడ్డి కేశవరెడ్డి వ ృషభలకు మొదటి బహుమతిని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, భర్త భార్గవ్ రాముడు లు ప్రకటించిన లక్ష 50 వేల రూపాయలను తెలుగుదేశం పార్టీయువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి అందజేశారు, అదేవిధంగా రెండవ బహుమతి లక్ష రూపాయలను రమేష్ బాబు తాడిపత్రి కి చెందిన వ ృషభాలకు మిల్క్ డైరీ మాజీచైర్మన్ భూమా నారాయణరెడ్డి భార్య స్వర్గీయ దస్తగిరమ్మ ,మనవళ్లు సందీప్ రెడ్డి సంతోష్ రెడ్డిలు అందజేశారు మూడవ బహుమతి 75 వేల రూపాయలను లక్ష్మణరావు కుమారుడు నందీశ్వర రావు కడప జిల్లా మైదుకూరు చెందిన కర్ర వెంకటేష్ యాదవ్ కు ,నాలుగో బహుమతి నంద్యాల జిల్లా హుసేనాపురానికి చెందిన రామ సుబ్బారెడ్డి కి50 వేల రూపాయలను భూమా రమేష్ రెడ్డి, కొత్తపల్లి గ్రామ సర్పంచి అభిలాష్ రెడ్డిలు అందజేశారు , ఐదవ బహుమతి 40 వేల రూపాయలనున హైదరాబాద్ కు చెందిన రోహన్ బాబుకు, కొత్తపల్లెగ్రామానికి చెందినపగడాల నాగేశ్వరరావు అందజేసినట్టు ఆలయ కమిటీ సభ్యులు యాంకర్ చిరంజీవిలు తెలిపారు, ఈ సందరరేగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ జూనియర్ విభాగానికి చెందిన పోటీలను బుధవారం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు

# అమరావతి మహిళలను కించపరిచిన వారిపై
# కఠిన చర్యలు తీసుకోవాలి






### వేశ్యల రాజధాని అనడం ఆడ జాతికే అవమానం
### జర్నలిస్టు కృష్ణంరాజు, వ్యాఖ్యాత కేఎస్ఆర్ వ్యాఖ్యలపై మండిపడిన టిడిపి మహిళా నాయకురాల్లు
### కర్నూల్లో టిడిపి మహిళా విభాగం ఆధ్వర్యంలో రోడ్డెక్కి నిరసన తెలిపిన మహిళలు

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** అమరావతి వేశ్యల రాజధాని అంటూ వ్యాఖ్యలు చేసిన జర్నలిస్టు క ృష?ంరాజు, డిబేట్ నిర్వహించిన సాక్షి టివి ఛానల్ వ్యాఖ్యాత కొమ్మినేని శ్రీనివాసరావులపై కఠినమైన చర్యలు తీసుకోవాలంటూ కర్నూల్లో తెలుగుదేశం పార్టీ మహిళా విభాగం ఆధ్వర్యంలో మహిళలు రోడ్డెక్కి నిరసన తెలియజేశారు. శ్రీక ృష?దేవరాయల విగ్రహం వద్ద నుండి కలెక్టరేట్ వరకు భారీగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం గాంధీ విగ్రహం ఎదుట నిరసన తెలిపారు. మహిళల జోలికొస్తే ఊరుకోమని హెచ్చరించారు. టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ ముంతాజ్ మాట్లాడుతూ వైసీపీ పేటీయం బ్యాచ్ మహిళలను కించపరిచే విధంగా మాట్లాడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ విషయంలో రాష్ట్ర వ్యాప్తంగా మహిళల్లో ఆగ్రహం కట్టలు తెంచుకుందన్నారు. ఇలాంటి పాలన గత ఐదేళ్లు చూసిన తర్వాతనే ప్రజలు వైసీపీని సాగనంపారని.. ఇప్పటికైనా వైఎస్ జగన్ బుద్ధి తెచ్చుకోవాలని హితవుపలికారు. తల్లికి, చెల్లికి విలువ ఇవ్వని వ్యక్తికి మహిళల విలువ ఏం తెలుస్తుందని మండిపడ్డారు. రాజధాని నిర్మాణానికి అమరావతి రైతులు 30 వేల ఎకరాలు త్యాగం చేస్తే ఆ మహిళలపై జుగుప్సాకరమైన వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు. కొమ్మినేనిని అరెస్టు చేసిన విధంగానే క ృష?ంరాజును కూడా వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలన్నారు. వై.ఎస్ భారతిరెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేదంటే తాడెపల్లి ప్యాలెస్‌ను ముట్టడిస్తామన్నారు. అనంతరం వాల్మికి కార్పొరేషన్ డైరెక్టర్ సంజీవలక్ష్మి మాట్లాడుతూ సాక్షి మీడియా మహిళల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసిందన్నారు. జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకే ఇదంతా జరుగుతోందన్నారు. వాళ్ల ఇంట్లో మహిళల గురించి ఎవ్వరూ, ఏ రోజూ ఇలాంటి వ్యాఖ్యలు చేయలేదని తెలిపారు. రాజధాని అంటే ఏంటో తెలియని పరిస్థితి అప్పట్లో ఉండేదని, చంద్రబాబు అమరావతిని రాజధాని చేస్తే చూస్తూ ఓర్వలేక ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. టిడిపి నగర అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి మాట్లాడుతూ జర్నలిస్టు క ృష?ంరాజు, కొమ్మినేని శ్రీనివాసరావుపై ఇప్పటికే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదుచేశామన్నారు. అమరావతి దేవతల రాజధాని అని సీఎం చంద్రబాబు నాయుడు అంటుంటే.. వీళ్లు వేశ్యల రాజధాని అంటూ మాట్లాడటం దారుణమన్నారు. మహిళలు వీళ్లకు వేశ్యల్లాగా కనిపిస్తున్నారని మండిపడ్డారు. అమరావతి మహిళలను అవమానిస్తే ఆడ జాతిని అవమానించినట్లేనన్నారు. సాక్షి ఛానల్‌లో సిగ్గు లేకుండా మహిళలను కించపరుస్తూ మాట్లాడుతున్నారన్నారు. జగన్‌మోహన్ రెడ్డి క్షమాపణ చెప్పితీరాలన్నారు. నియోజకవర్గ అధ్యక్షురాలు మారుతీశర్మ మాట్లాడుతూ సాక్షి ఛానల్‌ను వెంటనే బ్యాన్ చేయాలని డిమాండ్ చేశారు. భారతి రెడ్డి మహిళే కాబట్టి ఇలాంటి వ్యాఖ్యలు చేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయంలో మహిళల మనోభావాలు తీవ్రంగా దెబ్బతిన్నాయన్నారు. వీరిపై చర్యలు తీసుకోకపోతే నిరసనలు ఉద ృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రమణమ్మ, మాజీ కార్పొరేటర్లు, బూత్ ఇంచార్జీలు, తదితరులు పాల్గొన్నారు.



# పారదర్శకంగా బదిలీల ప్రక్రియ చేపట్టిన
# జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా

### క్రమశిక్షణ ఎంతో ముఖ్యం ప్రజల భద్రతే లక్ష్యంగా విధులు నిర్వర్తించాలి.
### 101 మందికి కౌన్సిలింగ్ ప్రక్రియ.
### 03 మంది ఏఎస్సైలకు, 07 మంది హెడ్ కానిస్టేబుల్లకు, 91 మంది కానిస్టేబుళ్ళకు బదిలీలు చేసిన జిల్లా ఎస్పీ.

**పల్లె వెలుగు నంద్యాల.** బదిలీల ప్రక్రియలో భాగంగా 5 సంవత్సరాలు పూర్తి చేసుకున్న పోలీసుసిబ్బందికి పారదర్శకంగా బదిలీలు చేపట్టామని జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపియస్ తెలిపారు. ఈ సంధర్బంగా మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని కానారేన్స్ హాల్ లో బదిలీల ప్రక్రియ కార్యక్రమం నిర్వహించారు. క్రమశిక్షణ ఎంతో ముఖ్యం, ప్రజల భద్రతే లక్ష్యంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పోలీసుస్టేషన్ల ఖాళీలను చూపించి ఖాళీలకు అనుగుణంగా వారు కోరుకున్న స్థానాలకు సిబ్బందిని బదిలీలు చేశారు. పారదర్శకత, నిబంధనలే ప్రామాణికాలుగా తీసుకుని సీనియార్టీ ఆధారంగా సిబ్బంది కోరుకున్న చోటుకే ఈరోజు స్థాన చలనం చేశారు. మొత్తం 101మందిలో ముగ్గురు ఏఎస్సైలకు, 07 మంది హెడ్ కానిస్టేబుళ్లకు, 91 మంది కానిస్టేబుళ్లకు కౌన్సెలింగ్ ప్రక్రియ నిర్వహించి బదిలీ చేశారు. ఒకే పోలీసు స్టేషన్లో ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సిబ్బంది జాబితాను సిద్ధం చేసి కౌన్సెలింగ్ కు పిలిచారు. ముందుగా ఒకే చోట ఐదేళ్లు పూర్తి చేసుకున్న సీనియార్టీ జాబితాను ప్రొజెక్టర్ పై ప్రదర్శింపజేశారు. జిల్లాలో ఉన్న సిబ్బంది ఖాళీలను అందులో చూయించారు. ఖాళీలకు అనుగుణంగా పోలీసుస్టేషన్లను ఎంపిక చేసుకోవాలని సిబ్బందికి సూచించారు. పట్టణాలలో పని చేస్తున్న వారిని రూరల్ పోలీసు స్టేషన్లకు, రూరల్ ఏరియాలలో పని చేస్తున్న వారిని పట్టణ ప్రాంతాల పోలీసు స్టేషన్లకు బదిలీ చేశారు. స్పౌస్ ( భార్య, భర్తలు ఉద్యోగస్తులు ) , అనారోగ్యం తో ఉన్న పోలీసు సిబ్బందికి మినహాయింపు ఇచ్చి కోరుకున్న చోటుకి బదిలీ చేశారు. బదిలీల ప్రక్రియ పారదర్శకంగా జరగడంతో సిబ్బంది సంత ృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు , డిపిఓ సూపరింటెండెంట్ ఖాదర్ , స్పెషల్ బ్రాంచ్ సిఐ 1 మోహన్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ సీఐ 2 సూర్య మౌళి,డిపిఓ కార్యాలయ సిబ్బంది ఉన్నారు.




# నిరుద్యోగ భృతి సాధనకై యువత ఉద్యమిద్దాం. ఏ ఐ వై ఎఫ్.

### నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి ఇవ్వకపోతే ప్రత్యక్ష ఉద్యమాలే శరణ్యం.
### కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించిన ఏ ఐ వై ఎఫ్ నంద్యాల జిల్లా కార్యదర్శి నాగరాముడు.

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** నిరుద్యోగ భృతి ఇవ్వాలని ఈరోజు స్థానిక నంద్యాల సిపిఐ సిపిఐ కార్యాలయంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి జి నాగరాముడు విలేకరుల సమావేశం నిర్వహించారు.ల్ల ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ మన రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు నెలకు 3000 చొప్పున నిరుద్యోగ భ ృతి చెల్లిస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు నిరుద్యోగ యువతకి ఎన్నికలకు ముందు హామీ ఇచ్చి అధికారం చేజిక్కించుకున్నారు. అయితే తీరా అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తున్నా నిరుద్యోగ ఊసే ఎత్తని పరిస్థితి ఉంది అయితే ఈ ప్రభుత్వం నిరుద్యోగులను ను నట్టేట ముంచే విధంగా తయారవుతున్నది.రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా 2025 ఫిబ్రవరి నెలలో గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల ద్వారా నిర్వహించిన"స్కిల్ సెన్సెక్స్ సర్వే"26 జిల్లాలో 2.67 కోట్ల మంది దగ్గర వివరాలు సేకరించగా ఉపాధి లేని వారి సంఖ్య ,,కోటిన్నర,, పైనే ఉందని, రాష్ట్రంలో 18 నుండి 50 సంవత్సరాలు మధ్య వయసు వారిలో ఏ ఉపాధి లేనివారు ఒక కోటి 56 లక్షలు మంది ఉన్నారని ప్రభుత్వ గణంకాలు తెలియజేస్తున్నాయి అని తెలిపారు.వీరులో 52.69 లక్షల మంది ఏదో ఒక పని చేస్తున్నట్లు తెలపగా 52.76 లక్షల మంది ఏ పనైనా చేయడానికి ఉన్నట్లుగా తెలపడం గమనార్హం నిరుద్యోగ యువతకు వివిధ రంగాల్లో నైపుణ్యం కలిగించేలా శిక్షణ ఇచ్చి 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని, ప్రకటనలే తప్ప సంవత్సర కాలంలో నిరుద్యోగ యువతకు ఒరిగేది ఏమీ లేదు ఒకపక్క రాష్ట్ర ప్రభుత్వ శాఖలో సుమారు 3.20 లక్షలు ఖాళీగా ఉన్నట్లు లెక్కలు చెబుతున్నా కాళీ పోస్టుల పై శ్వేత పత్రం విధులు చేసే పరిస్థితులు రాష్ట్ర ప్రభుత్వం లేదని అన్నారు . ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ ఎప్పుడు ఇస్తారో తెలియక నిరుద్యోగులు కోటి ఆశలతో ఎదురుచూస్తున్నారని తెలిపారు. తక్షణమే ప్రభుత్వం నిరుద్యోగ పోస్టులను భర్తీ చేసి దాన్ని క ృషి చేయాలని లేని పక్షంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలు చేపడతామని, వేలాది మంది నిరుద్యోగులు కలుపుకొని ఉద్యమాలకు శ్రీకారం చుడుతామని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ పట్టణ కార్యదర్శి విషు?, అంజి ,రవి ,హరి తదితరులు పాల్గొనడం జరిగింది.




## పెసరవాయి,కరిమద్దెల, గ్రామాలలో వికసిత కృషి సంకల్ప అభియాన్ పై రైతులకు అవగాహన కార్యక్రమం..
### రైతులకు శాస్త్రవేత్తల సలహాలు సూచనలు



**పల్లె వెలుగు దినపత్రిక గడివేముల** నంద్యాల జిల్లా మండలం పరిధిలోగల పెసరవయి, కరిమద్దెల, గ్రామంలో .రైతులు శాస్త్రవేత్తల సలహాలు సూచనలు పాటించి పంటసాగు చేసుకోవాలని భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి శాస్త్రవేత్త డాక్టర్ సూగన్న, కెవికె శాస్త్రవేత్త రమణయ్య, సూచించారు. వికసిత క ృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా గడివేముల మండలంలోని పెసరవాయి,కరిమద్దెల గ్రామాల్లో రైతులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. రైతులకు సలహాలు సూచనలు ఇచ్చారు.రైతులు నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేయాలన్నారు. పంటల దిగుబడి కోసం రసాయనిక ఎరువుల వాడకం తగ్గించాలన్నారు. రసాయనిక ఎరువుల కన్నా సేంద్రియ ఎరువులు, పక ృతి వ్యవసాయ పద్ధతుల గురించి వాటి ఉపయోగించడం వలన నేల ఆరోగ్యాన్ని కాపాడిన వారు అవుతారన్నారు. విత్తన శుద్ధితో తెగుళ్లను నివారించవచ్చున్నారు. విత్తనాలను శు ద్ధి చేయకుంటే పంట ఎదుగుదల, దిగుబడి తగ్గి నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. ఈ కార్యక్రమం లో పెసరవాయి గ్రామానికి చెందిన టిడిపి నాయకురాలు ఒడ్డు లక్ష్మీదేవి, సర్పంచ్ ఎర్రగుడి శేఖర్, గ్రామ రైతులు వ్యవసాయ శాఖ సిబ్బంది నాగార్జున రెడ్డి, భావన, గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ఈనెల 12 నుండి దేవాలయ భూములు వేలం ఈవో నాగప్రసాద్



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 10 :** బండి ఆత్మకూరు మండలంలోని దేవాలయ భూములను ఏడాది పాటు కవులు నిమిత్తమై ఈ నెల 12వ వేలం పాటలు నిర్వహించ నున్నట్లు ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నాగప్రసాద్ తెలిపారు. మండల పరిధిలో ఉన్న సింగవరం గ్రామానికి సంబంధించి వెంకటేశ్వర స్వామి ఆలయానికి చెందిన భూములు 339 సర్వే నంబర్లు 9.19 ఎకరాలు 371 సర్వే నెంబర్లు లో 3.44 ఎకరాలు, 487 బార్ ఏలో 7.76 ఎకరాలు 391 సర్వేనెంబర్ లో 3.07 ఎకరాలు వేలం వేయడం జరుగుతుందని అన్నారు. ఇదే గ్రామంలో ఆంజనేయస్వామి దేవాలయానికి సంబంధించి 17.60 ఎకరాలను వేలం వేయడం జరుగుతుందని తెలిపారు. ఓంకార దేవస్థానానికి సంబంధించి 7.60 ఎకరాల భూమిని వేలంపాట నిర్వహిస్తామని అన్నారు. నారాయణపురం గ్రామంలోని ఆంజనేయస్వామి నారాయణస్వామి దేవాలయానికి సంబంధించి 23.96 ఎకరాలు వేలం%ఎ% నిర్వహిస్తామని అన్నారు. ఈ నెల 13న భోజనం గ్రామంలో వేలంపాట నిర్వహిస్తామని ఈవో తెలిపారు . ఈనెల 14న కడపలో గ్రామంలోని చెన్నకేశవ వెంకటేశ్వర స్వామి భైరవ దేవాలయాలకు సంబంధించి వేలంపాటలు నిర్వహిస్తామని అన్నారు. 64 సర్వే నెంబరు లో6- 58, 238లో 6.58, 372లో 1.23, 88 128 లో 8.89 ఎకరాలు వేలంవేస్తామని అన్నారు. వెంకటేశ్వర స్వామి సంబంధించి 390లో 079 ఎకరాలు 455లో 3.25 ఎకరాలు నిర్వహిస్తామని అన్నారు. చెన్నకేశవ స్వామి కి సంబంధించి 749లో 1.02 ఎకరాలు, 506 లో 13.39 ఎకరాలు 134 లో 17.19 ఎకరాలు 305 లో 2.52 ఎకరాలు, భైరవ ఆలయానికి సంబంధించి 667లో 6.49 ఎకరాలు 667 /బీ లో 4.21 ఎకరాలను వేలం నిర్వహించడం జరుగుతుంది అన్నారు. ఈనెల 16న ఈర్నపాడు గ్రామంలోని ఈశ్వర, చెన్నకేశవ, కోదండరామ స్వామి ఆలయాలకు సంబంధించి వేలం నిర్వహించడం జరుగుతుంది అని అన్నారు. 503 సర్వే నెంబర్లో 8.42 ఎకరాలు 91/2లో 0.50ఎకరాలు, 194 సర్వే నెంబర్లు 8.12 ఎకరాలు 467లో 8.38 ఎకరాలు, 242, 380 సర్వే నెంబర్లలో 11.49 ఎకరాల భూమిని వేలం ఇస్తామని అన్నారు. 219 లో 5.17 ఎకరాలు 146/బీ లో 0.57 ఎకరాలు, 233, 267 లో 4.20 ఎకరాలు, 101 సర్వే నంబర్లు 0.38 ఎకరాల భూమిని వేలం వేయడం జరుగుతుందని ఈవో పేర్కొన్నారు. ఆయా గ్రామాలలో నిర్వహించే ఈ వేలం పాటలకు గ్రామస్తులు గ్రామ పెద్దలు సహకరించాలని ఈవో నాగ ప్రసాద్ విజ్ఞప్తి చేశారు.

## సరఫరాలో అంతరాయం ఉండదు
### ట్రాన్స్ కో ఏ ఈ కంబగిరి



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 10 :** విద్యుత్ సరఫరా లో ఇక నుండి అంతరాయం ఉండదని బండి ఆత్మకూరు విద్యుత్ ట్రాన్స్కో అసిస్టెంట్ ఇంజనీర్ కంబగిరి మంగళవారం రాత్రి తెలిపారు. గత రెండు రోజుల నుండి విద్యుత్ సబ్స్టేషన్ లో మరమ్మతులు చేస్తూ ఉండటం వల్ల ప్రజలకు అంతరాయం కలిగిందని అన్నారు. చాలా సంవత్సరాల నుండి పొలాల్లో లైన్ వర్కులు పెండింగ్ గా ఉన్నాయని వాటిని పూర్తి చేయడం జరిగిందని అన్నారు. విద్యుత్ సబ్స్టేషన్ లో ఏ ఫీడర్ కు ఆ ఫీడర్ను సపరేట్ చేయడం జరిగిందని అన్నారు. కాకనూరు ఏ కోడూరు సింగవరం పార్నపల్లి గ్రామాలకు సంబంధించి ప్రత్యేక బ్రేకర్లను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. దీనివల్ల ఇకనుండి విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉండదని. చీటికిమాటికి ట్రిప్పుల బెడద కూడా ఉండదని ఏఈ కంబగిరి పేర్కొన్నారు.

## శ్రీరామ్ ఫైనాన్స్ కంపెనీ ఆగడాలు అరికట్టాలిలి..!!!
### డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీర ణాల శివకుమార్ డిమాండ్



**జమ్మలమడుగు పల్లె వెలుగు ప్రతినిధి జూన్ 10** కడప జిల్లా జమ్మలమడుగులో స్టేట్ బ్యాంక్ ప్రక్కన ఉన్న ప్రైవేట్ శ్రీరామ్ ఫైనాన్స్ కంపెనీ ఆగడాలను అరికట్టాలని వారు చేసే దౌర్జన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ డిమాండ్ చేశారు. ప్రైవేట్ శ్రీరామ్ ఫైనాన్స్ కంపెనీల దౌర్జన్యంతో మైలవరం మండలం వద్దిరాల గ్రామానికి చెందిన జి.ఓబులేసు కు చెందిన బైకు కంతు కట్టలేదని ఫైనాన్స్ వారు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా దౌర్జన్యంగా ద్విచక్రవాహనాన్ని ఎత్తుకెళ్లడం దారుణం అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అడిగినా, అడగకపోయినా వెంటపడి మరీ అప్పులు తీసుకోమని శ్రీ రామ్ ఫైనాన్స్ ప్రైవేట్ కంపెనీలు ఒత్తిడి చేయడం, తీర తీసుకున్నాక అప్పు తీర్చడం ఆలస్యమైతే దౌర్జన్యానికి పాల్పడం ఆనవాయితీగా మారిందని తెలిపారు. ఫైనాన్స్ కంపెనీల దౌర్జన్యాలను ఆగడాలను అరికట్టేందుకు పోలీస్ శాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. జి. ఓబులేసు ద్విచక్ర వాహనాన్ని శ్రీ రామ్ ఫైనాన్స్ అనే ప్రైవేట్ కంపెనీ నుండి తీసుకున్న అప్పు రూ1, లక్షా 50,000, తీసుకోగా 1, లక్షా20 వేలు చెల్లించారు. ఇక రూ 30, వేలు రూపాయలు మాత్రమే చెల్లించాలి, 4 రోజులో మిగతా డబ్బులు ఇస్తామని అన్నా వినకుండా బలవంతంగా ఇంటి దగ్గరికి వచ్చి దౌర్జన్యంగా బైక్ తీసుకువెళ్లడం జరిగినది. 30 వేలు డబ్బులు చెల్లించడంలో ఆలస్యం అవ్వడంతో జమ్మలమడుగు శ్రీరామ్ ఫైనాన్స్ మేనేజర్ నాగరాజు, రికవరీ ఏజెంట్లు అయిన రవీంద్ర బాబు, ఓబులేసు, గిరి ప్రసాద్ రెడ్డి అతనిపై తీవ్ర ఒత్తిడి తీసుకురావడం వలన మానసిక క్షోభకు గురైన పరిస్థితి ఏర్పడిందని దౌర్జన్యానికి పాల్పడిన సంబంధిత ఫైనాన్స్ కంపెనీ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి విరణాల శివకుమార్ డిమాండ్ చేశారు. ప్రజలను ఇబ్బందులు పాలు చేసి ఇలాంటి ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీలపై ఎప్పటికప్పుడు నిఘాపెట్టి వారి లైసెన్సులను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# మహిళా బీసీ కాలేజ్ హాస్టల్ ఇంతవరకు తెరవని అధికారుల పై చర్యలు తీసుకోవాలని

### విద్యార్థి యువజన సంఘాల డిమాండ్

ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి జూన్ 10 ప్రొద్దుటూరు పట్టణంలోని అన్బిసెంట్ స్కూల్ ఆవరణంలోని బిసి మహిళల కాలేజీ హాస్టల్ ను జూన్ 1వ తేదీన ఓపెన్ చేయాలని చెప్పేసి గవర్నమెంట్ ఆర్డర్స్ ఉన్న ఇంతవరకు ఎటువంటి ఓపెన్ చేయకుండా తమ యొక్క స్వలాభం చూసుకుంటున్న హాస్టల్ వార్డెన్ ను సస్పెండ్ చేయాలని పి ఎస్ వై ఎఫ్ (ప్రగతిశీల విద్యార్థి యువజన సమైక్య) రాష్ట్ర కన్వీనర్ ఓబులేష్ కత్తి, టిఆర్ఎస్ ఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జయరాజ్,ఎన్ డి ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రమేష్ లు మాట్లాడుతూ అమ్మాయిల బీసీ హాస్టల్ అయినా కాలే హాస్టల్ ని పర్యవేక్షణ చేయని ఏ బి సి డబ్ల్యూ క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని రోజులు గడుస్తున్న విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న బీసీ వెలేఫేర్ ఆఫీసర్ ఏ బి సి డబ్ల్యూ పై డి బి సి డబ్ల్యూ పై చర్యలు తీసుకోవాలని పేద విద్యార్థుల కోసం మధ్యతరగతి విద్యార్థుల కోసం బడుగు బలహీన వర్గాలకు సంబంధించిన విద్యార్థుల కోసం వారి చదువు కోసం వారి ఎదుగుదల కోసం జూన్ ఒకటవ తారీఖున తెరవవలసిన బీసీ వెలేఫేర్ హాస్టల్లో తెరవకపోవడం వారి అడ్మిషన్లు చేసుకోకపోవడం హాస్టల్ వార్డెన్ లా నిర్లక్ష్యానికి నిదర్శనమని ఇక్కడ పనిచేస్తున్న అమ్మాయిల హాస్టల్ వార్డెన్లు పనిచేస్తున్నారో లేదో వారి వ ృత్తి ధర్మం నిర్వహిస్తున్నారని చెప్పేసి విద్యార్థి సంఘాలుగా జిల్లా అధికారులను ఈ సందరరేగా అడుగుతా ఉన్నాము కూత వేటు దూరంలోనే ఏ బి సి డబ్ల్యూ ఆఫీస్ కార్యాలయము ప్రొద్దుటూరులో ఉన్న ఇటువంటి వారిపై పర్యవేక్షణ చేయడంలో ఏ బి సి డబ్ల్యూ క ృష?య్య గారు పూర్తిగా విఫలమయ్యారని వార్డెన్లపై అజ్మాయిసి చలాయిచడంలో పూర్తిగా విఫలం చెందారని తక్షణమే జిల్లా కలెక్టర్ గారు ఇటువంటి నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తున్న డీబీసీడబ్ల్యూఓ ఏ బి సి డబ్ల్యూ గారిపై శాఖా పరమైన చర్యలు తీసుకొని విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని విద్యార్థుల సంఖ్యను హాస్టల్స్ లలో గణనీయంగా పెంచాలని ఈ సందరరేగా విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది లేనిపక్షంలో జిల్లా వ్యాప్త ఉద్యమాలకు వినిపిస్తామని ఈ సందరరేగా తెలియజేశారు



## అన్నీ తామై అంత్యక్రియలు నిర్వహించిన మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్



జమ్మలమడుగు పల్లె వెలుగు పత్రిక ప్రతినిధి జూన్ 10 జమ్మలమడుగు లో నీళ్ల ట్యాంక్ నందు నరెడ్డి శివారెడ్డి(50) అనే వ్యక్తి అనారోగ్యం చేత మరణించాగ అంతిమ సంస్కరణలు చేయడానికి బందువులు ఎవరు ముందుకు రాకపోవడంతో స్థానికులు సిబ్బంది ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ అహమద్ హుస్సేన్ ని సంప్రదించగా వారు వెంటనే స్పందించి ఈరోజు సాయంత్రం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు,టౌన్ ప్రెసిడెంట్ అహమద్ హుస్సేన్, సుబహాన్, వైస్ ప్రెసిడెంట్ మునింద్ర,ఈశ్వర్ వర్ధన్ రెడ్డి,నక్క గురు రాజశేఖర్,రెడ్డప్ప మరియు తదితరులకు క ృతజ్ఞతలు తెలిపారు... మా శ్రీ అమ్మ శరణాలయం లోని వ ృద్ధులకు సహాయం చేయదలచిన ఎవరైనా దాతలు ఉంటే ఈ నెంబర్లను సంప్రదించ వలసిందిగా కోరుచున్నాము.. 82972 53484, 9182244150.

## యస్సి కాలనిలో డ్రైనేజీ కాలువ నిర్మించాలని మునిసిపల్ డి ఈ సురేంద్ర కు వినతిపత్రం



జమ్మలమడుగు పల్లె వెలుగు ప్రతినిధి జూన్ 10 జమ్మలమడుగు పట్టణం యస్సి కాలనీ చివరి సందులో డ్రైనేజీ కాలువ నిర్మించాలని మునిసిపల్ డి ఈ సురేంద్ర కు మాజీ బిజెపి యస్సి మోర్చా రాష్ట్ర మీడియా కన్వినర్ మేకల ఆంజనేయులు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం మేకల ఆంజనేయులు మాట్లాడుతూ డ్రైనేజీ కాలువ లేకపోవడంతో మురుగు నీరు రోడ్డుపై పారి దుర్గంధం వెదజల్లుతుండడంతో రోగాల బారిన పడుతున్నామని కాలనీ వాసులు వాపోతున్నారని యస్సి, ఎస్టీ సబ్ ప్లాన్ నుండి నిధులు కేటాయించి తక్షణమే డ్రైనేజీ కాలువ ఏర్పాటు చేయాలని కోరిన వెంటనే స్పందించిన డి ఈ సురేంద్ర తన సిబ్బందితో కాలువ నిర్మాణం కోసం కొలతలు వేసి త్వరతగతిన కాలువ నిర్మాణం చేస్తామని హామీ ఇవ్వడం ఎంతో హర్షించదగ్గ విషయమని కాలనీ వాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ నీలావతి,జడ అరుణ కుమారి,భాస్కర్ ఓబుళమ్మ,కారపాకుల రాజశేఖర్, మేకల ఓబన్న, మోషే తదితరులు పాల్గొన్నారు



# చంద్రబాబు నాయుడు పాలనలో నరబలి






### మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం కర్నూలు జిల్లా అధ్యక్షురాలు

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో చంద్రబాబు నాయుడు పాలనలో నరబలి కర్నూలు లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళ విభాగం నాయకురాలు మండిపడుతున్నారు. కూటమి ప్రభుత్వానికి మద్యం అమ్మకాలపై ఉన్న శ్రద్ధ మహిళల రక్షణ పై లేదని మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం కర్నూలు జిల్లా అధ్యక్షురాలు శశికళ విమర్శించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం ఆధ్వర్యంలో కర్నూలు పాత బస్టాండ్ వద్ద ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని అందజేసి కూటమి ప్రభుత్వం పై నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం అమలు కావడం లేదని, రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సోషల్ మీడియా పై కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని వారు తెలిపారు. చంద్రబాబు పాలనలో అత్యాచారాలు, హత్యలు జరిగాయని, చిన్న పిల్లల నుండి మహిళల వరకు రక్షణ లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మద్యం ఏరులై పారుతుందని ప్రతి గ్రామంలో బెల్ట్ షాపులు దర్శనం ఇస్తున్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువైందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఇంత జరుగుతున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందించడం లేదన్నారు. ఇదే వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఉండి ఉంటే మహిళలకు పెద్దపీట వేసి సంక్షేమ పథకాలు అమలు చేసే వారని, దిశ యాప్ ద్వారా రక్షణ కల్పించారని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఇప్పటికైనా మహిళలకు రక్షణ కల్పించాలని లేదంటే పెద్ద ఎత్తున ప్రజలు మహిళలు తిరగబడి కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, మహిళలు పాల్గొన్నారు.

## కిశోర బాల బాలికల సాధికారత మనందరి బాధ్యత

### ప్రతి గ్రామాన్ని బాల్యవివాహ రహిత గ్రామంగా తీర్చిదిద్దాలి

### - ఐసిడిఎస్ సూపర్వైజర్ వరలక్ష్మి

### - మహిళా సంరక్షణ కార్యదర్శి శ్వేత



దువ్వూరు పల్లె వెలుగు ప్రతినిధి జూన్ 10 మండల పరిధిలోని దువ్వూరు, ఏఎస్ పల్లి,చల్లబసాయపల్లి, ఎర్రబల్లి సచివాలయాల పరిధిలో మంగళవారం కిషోరి బాలికల వేసవి ప్రత్యేక కార్యక్రమాల ముగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా మండల కేంద్రంలోని వివేకానంద హై స్కూల్ నందు నిర్వహించిన కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ వరలక్ష్మి పాల్గొనడం జరిగింది.ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ కిశోర బాలబాలికల సాధికారత మనందరి బాధ్యత అని అలాగే ప్రతి గ్రామాన్ని బాల్యవివాహరహిత గ్రామంగా తీర్చిదిద్దాలని తెలిపారు.మే రెండవ తేదీ నుంచి జూన్ 10వ తేదీ వరకు జరిగిన 12 కీలక అంశాలపై శిక్షణలో పాల్గొన్న ప్రతి ఒక్కరిని అభినందించడం జరిగింది. అనంతరం కిశోర బాల బాలికలు మరియు తల్లిదండ్రులతో ర్యాలీ నిర్వహించి మానవహారంగా ఏర్పడి బాల్యవివాహాల నివారణ గురించి ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. చివరగా ముగింపులో కిశోర బాలబాలికలు బెలూన్లు గాలిలోకి వదలడం జరిగింది.ఈ కార్యక్రమంలో మహిళా సంరక్షణ కార్యదర్శి శ్వేత,ఏఎన్ఎం సుజిలలిత,ఆయా గ్రామాల జిఎంఎస్కేలు,ఏఎన్ఎంలు అంగన్వాడి కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, డ్వాక్రా యానిమేటర్లు, అంగన్వాడి ఆయాలు, కిషోరి బాల బాలికలు, మరియు తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.



## నిబంధనలు పాటించని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలేవి:

### - పి.ఎస్.ఎఫ్. రాష్ట్ర సహాయ కార్యదర్శి నాగరాజు.

రాయచోటి పల్లె వెలుగు ప్రతినిధి జూన్ 10 రాయచోటి నగరంలోని అన్నమయ్య జిల్లా విద్యాశాఖ సూపర్నెంట్ సురేష్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందరరేగా ప్రోగ్రెస్ స్టూడెంట్స్ ఫెడరేషన్ (%ూాఖీ%) రాష్ట్ర సహాయ కార్యదర్శి కొడవటికంటి నాగరాజు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ఇంటర్నేషనల్, టెక్నో, ఇ-టెక్నో, ఒలంపియాడ్, కాన్సెప్ట్, ఐఐటి, సైనిక్ వంటి పేర్లతో ప్రచారాలు నిర్వహిస్తూ వేలరూపాయలు ఫీజులు వసూలు చేస్తున్నా కూడా జిల్లా విద్యాశాఖ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని జిల్లా విద్యాశాఖ అధికారులను ప్రశ్నించారు. జిల్లా వ్యాప్తంగా రాజంపేట, రాయచోటి, మదనపల్లె వంటి ప్రాంతాల్లోకార్పొరేట్, ప్రైవేట్ విద్యా సంస్థలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రచారం చేస్తూ అడ్మిషన్లు నిర్వహిస్తున్నా జిల్లా విద్యాశాఖ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని వారు ప్రశ్నించారు. కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలల్లో ఇప్పటికే అడ్మిషన్లు నిర్వహించి పాఠ్యపుస్తకాలు కూడా విక్రయిస్తున్నారని వారు తెలిపారు. ఎల్.కే.జీ పాఠ్యపుస్తకాలు 4000 రూపాయల నుండి ప్రారంభమై పది వేల రూపాయల వరకు విక్రయిస్తున్నా జిల్లా విద్యాశాఖ అధికారులు ఎందుకు పాఠశాలలపై దాడులు చేసి చర్యలు తీసుకోవడం లేదని వారు ప్రశ్నించారు. కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడీ గురించి తెలిసి కూడా అధికారులు మౌనంగా ఉండటం వెనుక అనేక అనుమానాలకు తావిస్తుందన్నారు. ప్రభుత్వ నిబంధనలు పాటించని విద్యాసంస్థలపై గతంలో అనేక సార్లు పిర్యాదు చేసిన ఎలాంటి చర్యలు తీసుకున్న పాపాన పోలేదన్నారు. జిల్లాలో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్లే స్కూల్స్, గుర్తింపు లేని పాఠశాలలు, షిఫ్టింగ్ లేని పాఠశాలలు, రెన్యువల్ కానీ పాఠశాలలు జిల్లాలో అనేకం ఉన్నాయని వాటిపై చర్యలు తీసుకోవడంలో జిల్లా విద్యాశాఖ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని వారు తెలిపారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలకు



కొమ్ముకాయకుండా వారు ఇచ్చే ముడుపులకు అమ్ముడు పోకుండా నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు ఉధ ృతం చేస్తామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో పి.ఎస్.ఎఫ్ జిల్లా నాయకులు హాజీ అహ్మద్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డలను అవమానపరిస్తే ఉపేక్షించేది



### పాణ్యం నియోజవర్గ కూటమి పార్టీ మహిళలు

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో మహిళలను అత్యంత జుగుప్సాకరమైన భాషలో దూషించిన సాక్షి ఛానల్ కొమ్మినేని, వైసీపీ జర్నలిస్టు క ృష?ంరాజులపై చర్యలు తీసుకోవాలంటూ పాణ్య%శీ% నియోజకవర్గం మహిళలు డిమాండ్ చేశారు. ఆడబిడ్డలకు వైయస్ భారతి రెడ్డి క్షమాపణ చెప్పాలి సజ్జల వ్యాఖ్యలను ఖండించకపోక మహిళలను సంకర జాతి అనటం వారి వివేకానికి వారి అజ్ఞానానికి నిదర్శనమని మహిళలు తలుచుకుంటే నువ్వు పాతాళానికి వెళ్లడం ఖాయమని ముక్తకంఠంతో హెచ్చరించారు సాక్షి ఛానల్ సాక్షి దినపత్రిక మూసివేయాలంటూ పాణ్యం ఎమ్మెల్యే శ గౌరు చరిత రెడ్డి వారి ఆధ్వర్యంలో, మాధవి నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి అమ్మ హాస్పిటల్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు అనంతరం సాక్షి దినపత్రికలను దగ్ధం చేశారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కూటమి పార్టీ మహిళలు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మహిళ నాయకురాలు శైలజ యాదవ్,వసుంధర,రాములమ్మ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కల్లూరు అర్బన్ కన్వీనర్ పెరుగు పురుషోత్తం రెడ్డి, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్, వాణిజ్య విభాగం అధ్యక్షుడు బ్రాహ్మణ పల్లె నాగిరెడ్డి, పల్లె రఘునాథ్



రెడ్డి మరియు అర్బన్ వార్డ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# కిషోరి వికాసమే సమాజ వికాసం

### ఈవో దీప్తి - సిహెచ్ఓ రామ్మోహన్ రెడ్డి

**శిరివెళ్ళ : పల్లె వెలుగు** - మండలం- మంగళవారం.నాడు స్థానిక పంచాయతీ కార్యాలయం నందు ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఈవో దీప్తి నిర్వహిస్తున్న కిశోర వికాసం ముగింపు కార్యక్రమాల్లో సిహెచ్ఓ రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మే రెండో తేదీ ప్రారంభమైన ఈ కార్యక్రమము జూన్ 10వ తేదీతో ముగింపు అవగాహన కార్యక్రమమని తెలిపారు. బాలికల బంగారు భవిష్యత్తుకు కిశోర వికాసం పునాది అని ఉజ్వల ఆరోగ్యకరమైన సాధికారిక దిశగా సమిష్టిగా చేయూత నివ్వాల్సిన అవసరముందని తెలిపారు. కిషోరి వికాసం అంటే సమాజ వికాసం అని, 15 నుండి 19 సంవత్సరాల వయస్సు గల బాలికలకు అవగాహన కల్పించారు. ఆరోగ్యం విద్య బాల్య వివాహాలను అరికట్టడం శారీరక మానసిక మార్పు, పోషకాహారం రక్తహీనత వ్యక్తిగత శుభ్రత గురించి అవగాహన కల్పించారు. బాల్య వివాహాలపై అవగాహన పెంచుకొని పకడ్బందీగా చట్టాలను అమలు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఆడపిల్లలకు 18 సంవత్సరాలు మగ పిల్లలకు 21 సంవత్సరాలు కనీస వివాహ వయస్సు అని తెలిపారు. బాలికల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ చూపడంతో పాటు బాలికలపై జరుగుతున్న అత్యాచారాలు వాటి నుండి బాలికలు ఎదుర్కొనే పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈవో. దీప్తి మాట్లాడుతూ బాల్య వివాహాల నివారణ దిశగా ప్రత్యేక చర్యలు చేపట్టటానికి ఫేక్సో చట్టం అమలులో ఉందని తెలిపారు. బాల్య వివాహాలపై భవిష్యత్తులో ఆడపిల్లలు ఎదుర్కొనే సమస్యల పై అవగాహన కల్పించారు నంద్యాల జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా మార్చుడానికి మహిళా శిశు సంక్షేమ శాఖ సంబంధిత అధికారులు మరియు ఇతర శాఖల అధికారుల సమన్వయంతో సమిష్టి కృషి చేస్తున్నారని తెలిపేరు. చివరిగా ముగింపు సమావేశంలో పాల్గొన్న వారిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిబ్బంది ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు యుక్త వయస్సు బాలికలు



## యువకుడు అదృశ్యం పై కేసు నమోదు..



**మహానంది, పల్లె వెలుగు** యువకుడు అదృశ్యం పై కేసు నమోదు చేసినట్టు మహానంది ఎస్ఐ ఎన్ .రామ్మోహన్ రెడ్డి తెలిపారు.మంగళవారం ఎస్సై తెలిపిన వివరాల మేరకు.. మహానంది మండలం మసీదుపురం గ్రామానికి చెందిన దూదేకుల పకీర కుమారుడు దూదేకుల సర్దార్ ( 26) ఉద్యోగం కోసం గత రెండున్నర సంవత్సరాల క్రితం ఇంటి నుంచి వెళ్లారన్నారు. ఇప్పటివరకు ఇంటికి తిరిగి రాకపోవడంతో, తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టామన్నారు.

## విశాఖపట్నంలో ఫాప్సీ ఎక్సలెన్స్ అవార్డ్స్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి టి.జి భరత్



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** విశాఖపట్నంలో ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ చాంబర్ ఆఫ్ కామర్స్ మరియు ఇండస్ట్రీస్ ఎక్సలెన్స్ అవార్డ్స్ 2025 కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని తమ ఎన్డీఏ ప్రభుత్వం 11 నెలల్లో రూ.9.2 లక్షల కోట్ల పెట్టుబడులను ఏపీకి ఆకర్షించిందన్నారు. ఇది మామూలు విషయం కాదని.. గత ప్రభుత్వం ఐదేళ్లలో సాధించలేని విజయమన్నారు. ఒక రాష్ట్ర ప్రభుత్వం ఒక్క సంవత్సరంలోనే ఇంత భారీ మొత్తంలో పెట్టుబడులు తీసుకొచ్చిందంటే ఐదేళ్లలో ఎలాంటి అభివృద్ధి ఉంటుందో ప్రజలందరూ ఒక్కసారి తెలుసుకోవాలన్నారు. ఈ పెట్టుబడులన్నీ గ్రౌండింగ్ అయ్యాక ఫలితాలు అందరికీ కనిపిస్తాయన్నారు. తమ ప్రభుత్వం పెట్టుబడిదారుల్లో నమ్మకాన్ని కలిగిస్తోందని తెలిపారు. సీబీఎన్ బ్రాండ్‌తో ఏపీని అభివృద్ధివైపు తీసుకెళుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్, సీఐఐ ప్రతినిధులు పాల్గొన్నారు.

# శ్రీశైలంలో సాంప్రదాయబద్ధంగా గిరిప్రదక్షిణ,పాల్గొన్న ఆలయ ఈవో శ్రీనివాసరావు,భక్తులు





**పల్లె వెలుగు శ్రీశైలం....** నంద్యాల జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలంలో వైశాఖ శుద్ధ పౌర?మిని కావడంతో శ్రీభ్రమరాంబ మల్లికార్జునస్వామి అమ్మవారి శ్రీశైల గిరిప్రదక్షిణ కార్యక్రమాన్ని దేవస్థానం ఘనంగా నిర్వహించింది సాయంత్రం శ్రీస్వామి అమ్మవార్ల మహమంగళహరతుల అనంతరం శ్రీస్వామి అమ్మవారి ఉత్సవమూర్తులను పల్లకీలో ఆశీనులనుజేసి ప్రత్యేక పూజలు నిర్వహించి తరువాత శ్రీస్వామి అమ్మవార్లను ధర్మప్రచార రథంలో ఊరేగింపుగా గిరిప్రదక్షణ కార్యక్రమాన్ని ఆలయ ఈవో శ్రీనివాస రావు,అర్చకులు ప్రారంభించారు

ఈ గిరిప్రదక్షిణ కార్యక్రమం ఆలయ రాజగోపురం నుంచి ప్రారంభమై గంగాధర మండపము, అంకాళమ్మ ఆలయం, నందిమండపము, గంగాసదనము,బయలు వీరభద్రస్వామి ఆలయం పంచమఠాలు,మల్లమ్మ కన్నీరు పుష్కరిణి వద్దకు చేరుకొని తిరిగి నంది మండపము మీదుగా ఆలయ మహద్వారము చేరుకోవడంతో శ్రీశైల గిరిప్రదక్షిణ కార్యక్రమం ముగిసింది క్షేత్రాన్ని ఆధ్యాత్మికంగా తీర్చిదిద్దడంలో భాగంగా గిరి ప్రదక్షిణ కార్యక్రమాన్ని నిర్వహిస్తునట్లు ఆలయ ఈవో శ్రీనివాసరావు తెలిపారు ఈ గిరి ప్రదక్షిణలో వందలాది మంది భక్తులు, అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు గిరి ప్రదక్షిణ ముగిసింది....





## దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అక్షరాభ్యాసం.



**శిరివెళ్ళ :- పల్లె వెలుగు.** (కోటపాడు) : మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో గల వీరభద్ర చెన్నకేశవ శివాలయం స్వాముల వారి దేవాలయంలో 11-6-2025 బుధవారం ఉదయం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ ధర్మ ప్రచారక్ నాగ మల్లేశ్వర రెడ్డి తెలిపారు. దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగే సామూహిక అక్షరాభ్యాసంలో పలువురు చిన్నారుల చేత వేద పండి తులు మంత్రోచ్చనలు శాస్త్రంగా నిర్వహించే విశేష పూజ ఆచార సాంప్రదాయ పద్ధతులలో అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహిస్తున్నామని దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ ధర్మ ప్రచారక్ ఏ నాగమల్లేశ్వర రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సకల జ్ఞానులకు సర్వాంతర్యామి అయినటువంటి సరస్వతీమాతకు విశేష పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామని అనంతరం అక్షరాభ్యాసాలకు శుభసమయం సమీపించిన వెంటనే చిన్నారుల చేత (విద్యారంబం) అక్షరాభ్యాసం నిర్వహించి చదువుల తల్లి సరస్వతి దేవి ఆశీర్వాదాలు చిన్నారులకు ఎల్లవేళలా ఉండేలా సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.

## పార్టీలకతీతంగా ఘనంగా నందమూరి బాలకృష్ణ 65 జన్మదిన వేడుకలు.



**రుద్రవరం జూన్ 10 పల్లె వెలుగు:** మండల కేంద్రం రుద్రవరంలోని అమ్మవారి శాల నాలుగు రోడ్ల కూడలిలో పద్మభూషణ్ నందమూరి బాలకృష? 65 జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం పార్టీలకతీతంగా ఆయన అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. నందమూరి బాలకృష? అభిమాని, టిడిపి నాయకులు జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కొమ్మలపాటి రాజారావు ఆధ్వర్యంలో నందమూరి బాలకృష? చిత్రపటానికి పూలమాలవేసి కేక్ కట్ చేసి బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం వచ్చిన అభిమానులందరికీ స్వీట్లను పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బండారు బాలరాజు అభిమానులు నల్లవాగు పల్లి ఖాదర్ భాష, ఆనంద్, రామారావు నందమూరి బాలకృష? అభిమానులు, టిడిపి నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# పార్టీ అధిష్టానం మేరకే బీసీలకు మార్కెట్ యార్డ్ చైర్మన్ నిర్ణయించారు





## నందవరంలో మండల నాయకుల అందరి కష్టంతోనే టీడీపీకి మెజార్టీ వచ్చింది అన్యాయం జరిగి ఉంటే ఎమ్మెల్యేతో మాట్లాడి చర్చించాలి పార్టీలో సీనియర్లు పదవి ఉన్నా లేకున్నా కొనసాగుతున్నారు నందవరం టిడిపి నాయకులు

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూన్ 10** తెలుగుదేశం పార్టీ అధిష్టానం మేరకే నియోజకవర్గంలో దాదాపు 40 వేలకు పైగా ఉన్న కురువ బీసీ సామాజిక వర్గాన్ని గుర్తించి కురువ మల్లయ్యను వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గా నిర్వహించారని టీడీపీ నందవరం మండల నాయకులు ఖాసీం వలి, ఈరన్న గౌడ్,నాగరాజు గౌడ్,రైస్ మిల్లు నారాయణరెడ్డి,చిన్న రాముడు,ధర్మపురం గోపాల్ లు పేర్కొన్నారు.ఎమ్మిగనూరు పార్టీ కార్యాలయంలో వారు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ మాధవరావు దేశాయ్ నా ద్వారా మెజారిటీ వచ్చిందని చెప్పడం శోచనియంగా ఉందన్నారు. మండలంలో ఉన్న టిడిపి సీనియర్ నాయకులు,కార్యకర్తలు అందరూ కష్టపడితేనే మొన్న జరిగిన ఎన్నికల్లో ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మెజారిటీ వచ్చిందన్నారు. మీకేమైనా అన్యాయం జరిగి ఉంటే ఎమ్మెల్యే తో మాట్లాడి చర్చించాలని ఇలాంటి ప్రకటనలు మానుకోవాలన్నారు.తెలుగుదేశం పార్టీలోని సీనియర్లు ఉన్నారని వారు పదవి ఉన్నా లేకున్నా పార్టీ కోసం కష్టపడుతున్నారని, రానున్న రోజుల్లో అందరికీ న్యాయం జరుగుతుందని తెలిపారు.తెలుగుదేశం పార్టీ దుష్ప్రచారం చేయడం మంచి పద్ధతి కాదన్నారు.అసంతృప్తిలో పడి రాజీనామా చేసిన మాధవరావు దేశాయ్ మీ రాజీనామాను నిర?యించుకొని వెనక్కి తీసుకోవాలని సూచించారు.భవిష్యత్తు ఉంటుందని దుర్వినియోగం చేసుకోవద్దన్నారు.నందవరం మండలంలో ఏ నాయకుడు బాధలు లేవని అందరు సంతోషంగా ఉన్నారన్నారు.మండల నాయకులందరూ ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి అడుగుజాడల్లో నడుస్తున్నామని స్పష్టం చేశారు.మాధవరావు దేశాయి కూడా పార్టీలో చాలా కాలం నుండి ఉన్నారని అటువంటిది పార్టీపై తప్పుడు ప్రచారాలు చేయడం మంచి పద్ధతి కాదన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ప్రతి సామాజిక వర్గానికి న్యాయం చేసుకుంటూ,పార్టీ పదవుల్లో సముచిత స్థానం కల్పిస్తూ వస్తున్నారని పేర్కొన్నారు. అటువంటివారిని అండగా నిలవాల్సిన మేమందరం ఇలాంటి రాజీనామా ప్రకటనల ద్వారా తప్పుడు ప్రచారం చేయడం మంచిది కాదన్నారు.ఏమన్నా మీ సమస్య ఉంటే మండల సీనియర్ నాయకుల ద్వారా ఎమ్మెల్యే తో చర్చించి సమస్యకు పరిష్కారం చూసుకోవాలన్నారు.మేమంతా ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి వెంటే ఉన్నాం.ఏమన్నా సమస్య ఉంటే ఆయనతో చర్చించి పరిష్కరించుకుంటామని పేర్కొన్నారు.ఈ సమావేశంలో నందవరం మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## శ్రీశైలం దేవస్థానం అధికారులతో ఈవో శ్రీనివాసరావు సమీక్ష సమావేశం



**పల్లె వెలుగు శ్రీశైలం...** నంద్యాల జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలంలో ఈరోజు దేవస్థానం అధికారులతో ఈవో శ్రీనివాసరావు సమీక్ష సమావేశం నిర్వహించారు ఈవో శ్రీనివాసరావు మాట్లాడుతూ అన్ని విభాగాల అధికారులు పరస్పరం సమన్వయంతో విధులు నిర్వహించాలన్నారు భక్తుల సౌకర్యాల పట్ల సిబ్బంది అందరూ కూడా ఎప్పటికప్పుడు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలన్నారు అన్న ప్రసాద వితరణలో వంటకాలన్నీ రుచికరంగా ఉండే విధంగా అన్న ప్రసాద సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు అన్న ప్రసాద వితరణలో ప్రతి వంటకం కూడా ప్రతి భక్తుడికి అందే విధంగా సంబంధించిన అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు క్యూ కాంప్లెక్స్‌లో నిరంతరం భక్తులకు మంచినీరు, బిస్కెట్లు, అల్పాహారం అందిస్తుండాలన్నారు రోజుకు రోజుకు పెరుగుతున్న భక్తుల రద్దీ అనుగుణంగా ఆయా మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఇంజనీరింగ్ విభాగం వారు తగు ప్రణాళికలు రూపొందించాలన్నారు అదేవిధంగా భక్తుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఆయా పనులకు ప్రణాళికలు సిద్ధం చెయ్యాలన్నారు....



# మిల్లర్లకు దోచి పెట్టారా..?
# అధికారులు దోచుకున్నారా..?







**జిల్లాలో 29 వేల 645 మంది రైతుల నుంచి వరి ధాన్యం కొనుగోలు.**

**తూకంలో 40 కిలోల బస్తాకు 1కిలోనుంచి 3కిలోలు తూకం అదనం.**

**రైతులను దోచుకున్నారనే ఆరోపణలు.**

**మంచిర్యాల బ్యూరో, జూన్ 10, పల్లె వెలుగు** ( జిల్లాలో 321 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఈ జూన్ 06 వరకు 29 వేల 645 మంది రైతుల వద్ద నుండి 1 లక్ష 98 వేల 307 టన్నుల వరిధాన్యం కొనుగోలు చేసి సంబంధిత రైతుల ఖాతాలలో 345 కోట్ల 13 లక్షల రూపాయలు జమ చేశారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని కరీంనగర్లోని 68 మిల్లులకు, పెద్దపల్లిలోని 110 మిల్లులకు, మంచిర్యాల జిల్లాలోని 22 మిల్లులకు తరలించారు .ట్ల ప్రతి రోజు 10 నుండి 20 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని అదికారులు తెలిపారు. గత యాసంగి 2023-24 సీజన్లో 1 లక్షా 55 వేల 67 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా, యాసంగి 2024-25 సీజన్లో లక్షా 98 వేల 307 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని అదికారులు తెలియజేశారు. గతంతో పోలిస్తే ఈ సీజన్లో 78శాతం అంటే 53 వేల మెట్రిక్ టన్నుల వరిధాన్యం రైతుల నుండి కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించి కొనుగోలు చేశారు.) వరి కోత యంత్రం ద్వారా వరి కోసినం, వడ్లల్ల దుమ్ము లేదు, ధూళి లేదు. ఎండబెట్టినం మ్యాచర్ 17 వచ్చింది. అడ్లు బండల లెక్క ఉన్నాయి .ఐనా బస్తాకు రెండు కిలోలు అదనంగా తూకం వేశారని. ఎందుకు ఇలా అంటే కిలో సంచి బరువుకు తూకం అన్నారు. మరో కిలో ఎందుకో చెప్పలేదనీ జైపూర్ మండలంలోని ఒక రైతు తెలిపాడు. ఈ విదంగా జిల్లాలో దాదాపు గా చాలా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇదే తంతు కొనసాగింది . కొన్ని మండలాల్లో ఐతే మూడు కిలోలు అదనంగా తూకం వేసినట్లు స్థానిక రైతులు చెబుతున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పలు కొనుగోలు కేంద్రాల్లో తూకం లో మోసం చేస్తే అధికారులను రైతులు బందించిన సంఘటనలు విధితమే. ఇదీ లా ఉండగా 40 కిలోలకు అదనంగా తూకం వేసిన వరి ధాన్యం మిల్లర్లకు అధికారులు దోచి పెట్టారా..? లేక మిల్లర్ల నుంచి దొడ్డిదారిన అధికారులు లాభపడ్డారా ..? అనే చర్చ సాగుతోంది. వరి ధాన్యం తీసుకుని ప్రభుత్వం కు బియ్యం ఇచ్చె ఒప్పందంలో జిల్లాస్థాయి అధికారులను మచ్చిక చేసుకొని, ఒప్పందం లో ఉన్న లొసుగుల ఆధారంగా లాభాలు పొందాలని పలువురు రైస్ మిల్లుల యాజమాన్యాలు ప్రయత్నించారని, రైతుల నుండి సమాచారం.

**వరి ధాన్యం మహారాష్ట్ర కు తరలించారని ఆరోపణలు.**

జైపూర్ మండలంలోని పలు రైస్ మిల్లులను స్వయంగా వెళ్లి పరిశీలించడం జరిగింది. ఒక రైస్ మిల్లు లో భద్రపరిచిన వరి ధాన్యం బస్తాలను వేరె బస్తాల లో చాలా వేగంగా డంప్ చేయడం గమనించడం జరిగింది. అక్కడే ఒక లారీ బస్తాలను తీసుకుని వెళ్లడానికి లోడింగ్ చేస్తున్నారు. ఆ లారీ డ్రైవర్ ను అడిగినపుడు. వడ్లను మహారాష్ట్ర నాందెడ్ కు తీసుకొని వెళ్ళుతాం అని చెప్పారు. రైస్ మిల్లు లో ఉన్న గుమాస్తా మాత్రం ఈ వరి ధాన్యం ను వేరే గోదాంకు తరలిస్తున్నామని చెప్పారు. ఐతే బస్తాలను వేరె సంచుల్లో ఎందుకు మారుస్తున్నారని అడుగగా సమాదానం దాటేసిన ఆయన మా యాజమాని తో మాట్లాడండి పనైపోతుంది అని ప్రాధేయపడ్డాడు. వరి ధాన్యం అమ్మి పెద్దసారుకు ఇవ్వాలట. షేటు (రైస్ మిల్లు యజమాని)దగ్గర డబ్బులు లేవు పాపం అని ఇద్దరు హమాలీ మాట్లాడుకోవడం పలు అనుమానాలకు బలం చేకూరుతుంది. అవినీతిని అరికట్టే వారే ప్రోత్సాహిస్తున్నారా..? దేశానికి రైతే రాజు అని చెప్పె అధికారులే వారిని దోచుకుంటున్నారా అనే అనుమానం బలపడుతుంది.

**సంతోషంగా రైతులే వడ్లు ఇచ్చారు బీ ఒక రైస్ మిల్లర్.**

వరి ధాన్యం లో రాళ్ల ఉరప్పలు దుమ్ము ధూళి ఉందని రైతులే సంతోషంగా 40 కిలోలకు ఒకటి లేదా రెండు కిలోలు అదనంగా రైతులే సంతోషంగా వరి ధాన్యం ఇస్తున్నారని జన్నారం మండలానికి చెందిన ఒక రైస్ మిల్ యజమాని పేర్కొన్నారు. రైతులే సంతోషంగా ఇస్తుంటే ఇందులో దోపిడీ గానీ మోసం గానీ ఏలా ఉంటుందని అన్నారు. అయితే పలు ఐకెపి సెంటర్లను నడిపే మహిళలను ఈ విషయం అడగగా రైతులెవరు సంతోషంగా ఇవ్వడం లేదని ఖచ్చితంగా ఒకటి లేదా రెండు కిలోలు అదనంగా జోకాల్సిందేనని వాళ్ళు పేర్కొన్నారు. అలా ఇచ్చిన రైతుల వద్ద నుంచి మాత్రమే ధాన్యం కొనుగోలు చేయాలని, ఎక్కడ కాంట్రవర్షన్ రాకుండా, రైతుల నుండి విమర్శలు రాకుండా కొనుగోలు కేంద్రాలు నడిపే వారే చూసుకోవాలని పైనుండి ఒక అధికారి ఆదేశించినట్లు పేర్కొన్నారు. ఏదేమైనా కొందరు అధికారుల దన దాహానికి రాష్ట్ర ప్రభుత్వం పై రైతులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇందులో ఉన్నది పెద్ద తలకాయలే కాబట్టి రాష్ట్ర స్థాయి అధికారులు స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.

## విద్యార్థులకు బస్సు పాస్ చార్జీలను తగ్గించాలి.

**ఆర్టీసీలో విద్యార్థులకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించాలి.**

**ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ బచ్చలి అభిరామ్.**

**మంచిర్యాల బ్యూరోబీ జూన్ 10, పల్లె వెలుగు** మంచిర్యాల జిల్లా ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఆర్టీసీ డిపో మేనేజర్ మంచిర్యాల కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు... ఈ సందరరేగా ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా కన్వీనర్ బచ్చలి అభిరాం మాట్లాడుతూ........ తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ విద్యార్థుల బస్ పాస్ చార్జీలను పెంచుతూ తీసుకున్న నిర?యాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలనీ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని 10 లక్షలకు పైగా పేద, మధ్యతరగతి, గ్రామీణ ప్రాంత విద్యార్థులు చదువుకోవడానికి ఆర్టీసీ బస్సుల ద్వారా పట్టణాలకు వెళ్తుంటారని ఈ చార్జీల పెంపు ద్వారా వారి పై అధిక భారం పడుతుందని ఆర్టీసీ యాజమాన్యం నెలకు రూ" .400 ఉన్న బస్ పాస్ చార్జీని రూ.600 కు పెంచుతూ 3 నెలల ప్యాకేజీని రూ. 1200 నుంచి రూ ' 1800 పెంచుతూ 20% పైగా చార్జీలను పెంచి పేద మధ్యతరగతి విద్యార్థులపై ఆర్థిక భారం మోపారని, ప్రభుత్వం విద్యార్థులకు ఇప్పటికే ఇవ్వాల్సిన స్కాలర్షిప్లను ఇవ్వకుండా ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేస్తూ ఇప్పుడు బస్ పాస్ చార్జీలను పెంచడం ఎంతవరకు సమంజసం అని ప్రభుత్వాన్ని వారు ప్రశ్నించారు.

రాష్ట్ర ప్రభుత్వం పెరిగిన ధరలకు అనుగుణంగా బస్సు చార్జీలు పెంచినట్లే, విద్యార్థులకు ఇచ్చే స్కాలర్షిప్లను కూడా పెంచాలని, ఆర్టీసీలో విద్యార్థులందరికీ ఉచిత బస్సు పాసులు ఇవ్వాలని, పెంచిన 20 శాతం బస్సు చార్జీల నిర?యాన్ని వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## ఇందిరమ్మ ఇళ్ల పథకం జాబితాల్లో అనర్హుల పేర్లు ఉంటే తొలగిస్తాం





**- ప్రతీ పేదవాడి సొంతింటి కలను నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం..**

**- కొరికిశాలలో భూ భారతి అవగాహన సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎస్సార్..**

**- మొట్లపల్లి, పిడిసిల్ల, రంగాపురం గ్రామాల్లో పల్లె దవాఖానాలను ప్రారంభించిన ఎమ్మెల్యే..**

**- గుండ్లకర్తి గ్రామంలో జీపీ బిల్డింగ్ కు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే..**

**- పలు గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే..**

**- మొగుళ్ళపల్లి మండలంలో వివిధ గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన, లబ్ధిదారులకు మంజూరీ పత్రాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే జీఎస్సార్..**

**భూపాలపల్లి జూన్ 10 పల్లె వెలుగు ప్రతినిధి :** ఇందిరమ్మ ఇళ్ల పథకం జాబితాల్లో అనర్హుల పేర్లు ఉంటే తొలగిస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.మంగళవారం మొగుళ్ళపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో ఎమ్మెల్యే విస్తృతంగా పర్యటించారు. మొగుళ్ళపల్లి మండల కేంద్రంతో పాటు ఇప్పలపల్లి, పోతుగల్, కొరికిశాల, గణేష్ పల్లి, పెద్దకోమటిపల్లి, పర్లపల్లి, మొట్లపల్లి, గుండ్లకర్తి, మెట్టుపల్లి, నర్సింగాపూర్, వేములపల్లి, బంగ్లాపల్లి, ఎల్లారెడ్డిపల్లి, పిడిసిల్ల, ములకలపల్లి, ఇస్సిపేట, పాత ఇస్సిపేట, వాగొడ్డుపల్లి, చింతలపల్లి, రంగాపురం గ్రామాలల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే టెంకాయ కొట్టి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయా గ్రామాలల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు మంజూరీ పత్రాలను జిల్లా అదనపు కలెక్టర్, జడ్పీ సీఈవో విజయలక్ష్మీ, జిల్లా హౌసింగ్ పీడీ లోకీలాల్, ఎంపీడీఓ, ఎమ్మార్వో లతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై మంజూరీ పత్రాలను అందజేశారు. కొరికిశాలలో భూ భారతి అవగాహన సదస్సులో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. అనంతరం పలు గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. మొట్లపల్లి, పిడిసిల్ల, రంగాపురం గ్రామాల్లో పల్లె దవాఖానాలను ప్రారంభించారు. గుండ్లకర్తి గ్రామంలో జీపీ బిల్డింగ్ కు శంకుస్థాపన చేశారు. మొగుళ్ళపల్లిలో అంగన్వాడీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందరరేగా ఆయా గ్రామాలల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ... పేదవాడి సొంతింటి కలను నిజం చేయడమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, ప్రజలకు ఉపయోగపడే పని చేస్తే వారి నుంచి వచ్చే స్పందన బాగుంటుందన్నారు. గుడిసెలో ఉంటున్న నిరుపేదలకు మొదటి విడతలో ప్రభుత్వం ఇండ్లు మంజూరు చేస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం పారదర్శకంగా అమలు చేయాలని, ఎక్కడ లంచాలకు ఆస్కారం లేకుండా ఇండ్లు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. రాజకీయపార్టీలకు అతీతంగా పేద, నిరుపేదలకు మొదటి విడతలో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. ప్రభుత్వం పెట్టే ప్రతీ రూపాయి కూడా పేదలకు ఉపయోగపడాలని తాము ప్రయత్నిస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, గ్రామస్తులు ఉన్నారు.



## హిందూపురం నందమూరి బాలకృష్ణ జన్మదిన శుభాకాంక్షలు

**ఎమ్మిగనూరు శాసనసభ్యులు బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి**



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూన్ 10** ఎమ్మిగనూరులో ప్రముఖ నటులు, హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలక ృష? జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి కేక్ కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నటనలోనూ, ప్రజాసేవలోనూ తిరుగులేని వ్యక్తిగా బాలయ్య బాబు ఖ్యాతి సంపాదించారని కొనియాడారు. స్వర్గీయ ఎన్టీఆర్ వారసుడిగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారన్నారు. తల్లి పేరిట ఏర్పాటు చేసిన బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి ద్వారా పేదలకు వైద్యసేవలందిస్తున్న మహనీయుడని కితాబిచ్చారు. అదే విధంగా త్వరలో ఎమ్మిగనూరులో దివంగత ఎన్టీఆర్ మరియు బీవీ మోహన్ రెడ్డి విగ్రహాలు ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ కురువ మల్లయ్య, టిడిపి యువ నాయకులు చంద్రశేఖర్, పట్టణ మైనార్టీ నాయకులు బందే నవాజ్, భాస్కర్, వివిధ నాయకులు తదితరులు కలిసి కి కట్ చేశారు



## విద్యార్థులకు బస్సు పాస్ చార్జీలను తగ్గించాలి.

**ఆర్టీసీలో విద్యార్థులకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించాలి.**

**ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ బచ్చలి అభిరామ్.**

**మంచిర్యాల బ్యూరోబీ జూన్ 10, పల్లె వెలుగు** మంచిర్యాల జిల్లా ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఆర్టీసీ డిపో మేనేజర్ మంచిర్యాల కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు... ఈ సందరరేగా ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా కన్వీనర్ బచ్చలి అభిరాం మాట్లాడుతూ........ తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ విద్యార్థుల బస్ పాస్ చార్జీలను పెంచుతూ తీసుకున్న నిర?యాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలనీ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని 10 లక్షలకు పైగా పేద, మధ్యతరగతి, గ్రామీణ ప్రాంత విద్యార్థులు చదువుకోవడానికి ఆర్టీసీ బస్సుల ద్వారా పట్టణాలకు వెళ్తుంటారని ఈ చార్జీల పెంపు ద్వారా వారి పై అధిక భారం పడుతుందని ఆర్టీసీ యాజమాన్యం నెలకు రూ" .400 ఉన్న బస్ పాస్ చార్జీని రూ.600 కు పెంచుతూ 3 నెలల ప్యాకేజీని రూ. 1200 నుంచి రూ ' 1800 పెంచుతూ 20% పైగా చార్జీలను పెంచి పేద మధ్యతరగతి విద్యార్థులపై ఆర్థిక భారం మోపారని, ప్రభుత్వం విద్యార్థులకు ఇప్పటికే ఇవ్వాల్సిన స్కాలర్షిప్లను ఇవ్వకుండా ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేస్తూ ఇప్పుడు బస్ పాస్ చార్జీలను పెంచడం ఎంతవరకు సమంజసం అని ప్రభుత్వాన్ని వారు ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం పెరిగిన ధరలకు అనుగుణంగా బస్సు చార్జీలు పెంచినట్లే, విద్యార్థులకు ఇచ్చే స్కాలర్షిప్లను కూడా పెంచాలని, ఆర్టీసీలో విద్యార్థులందరికీ ఉచిత బస్సు పాసులు ఇవ్వాలని, పెంచిన 20 శాతం బస్సు చార్జీల నిర?యాన్ని వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.



## జాతీయ బీసీ విద్యార్థి సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షులుగా పూరేళ్ల నితీష్ నియామకం

**మంచిర్యాల బ్యూరోబీ జూన్ 10, పల్లె వెలుగు** జాతీయ బీసీ విద్యార్థి సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షులుగా మందమర్రి మండలం,రామక ృషా?పూర్ పట్టణానికి చెందిన పురేళ్ళ నితీష్ ను నియమిస్తున్నట్లు మంగళవారం బిసి సంఘ కార్యాలయంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ఊదరి చంద్రమోహన్ నియామక పత్రాన్ని నితీష్ కు అందజేశారు. ఈ సందరరేగా జాతీయ బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు పూరేళ్ళ నితీష్ మాట్లాడుతూ........ నాకు ఈ బాధ్యత రావడం చాలా సంతోషంగా ఉందని, , విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తానని విద్యార్థుల అభివ ృద్ధికి క ృషి చేస్తానని, బీసీ విద్యార్థుల హక్కుల కోసం నిరంతరం పోరాటాలు చేసి పరిష్కరించే విధంగా క ృషి చేస్తానని, నాపై నమ్మకంతో నాకు ఈ బాధ్యత అప్పజేపిన జాతీయ బీసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, జాతీయ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు విక్రమ్ గౌడ్ , బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నీలకంఠేశ్వర్ ,మంచిర్యాల జిల్లా అధ్యక్షులు పూదరి చంద్రమోహన్ గౌడ్, గౌరవ అధ్యక్షులు రాపోలు విషు?వర్ధన్ లకు ధన్యవాదాలు తెలిపారు.



## బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా కార్యవర్గ సమావేశం.

**మంచిర్యాల బ్యూరో జూన్ 10, పల్లె వెలుగు** మంచిర్యాల జిల్లా కేంద్రంలోనీ చార్వాక సమావేశ మందిరంలో ఈ రోజు బహుజన సమాజ్ పార్టీ జిల్లా కార్యవర్గ సమావేశం, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందరరేగా ముల్కల్ల రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ...... సభ్యత్వ నమోదు నియోజకవర్గ కమిటీలు సెక్టార్ కమిటీలు బూత్ కమిటీల నిర్మాణం చేయాలన్నారు, పార్టీ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాలన్నీ త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు నాగుల కిరణ్ బాబు, జిల్లా నాయకులు గొల్లపల్లి నారాయణ గౌడ్, బెల్లంపల్లి నియోజకవర్గ అధ్యక్షులు దాగం శ్రీనివాస్, కుమ్మరి క ృష? చైతన్య మంచిర్యాల పట్టణ నాయకులు, ఎండి మతిన్ ఖాన్ మందమరి మండల అధ్యక్షులు, గాజుల శంకర్ మందమర్రి పట్టణ అధ్యక్షులు, బూడిద మల్లేష్, భీమారం మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## తాడ్వాయి మండలంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు లో జరిగిన అక్రమాలను అవినీతిని నిరూపించడానికి ప్రజల సమక్షంలో బహిరంగ చర్చకు మేము సిద్ధం మీరు సిద్ధమా

ములుగు జిల్లా ప్రతినిధి జూన్10 పల్లె వెలుగు న్యూస్ తేదీ సమయం స్థలం మీరే నిర?యించండి.. మేము వస్తాము.. మా సవాలను స్వీకరిస్తారా మీ పార్టీకి చెందిన నాయకుడు గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్ కు చెందిన ఇసుక లారీని అప్పటి తాసిల్దార్ గిరిబాబు పట్టుకున్నది వాస్తవం కాదా అక్రమ మైన ఇసుక లారీని పట్టుకున్నందుకు గిరిబాబును బదిలీ చేయించింది వాస్తవం కాదా వాస్తవము కానట్లయితే కాంగ్రెస్ నాయకులు మేడారం సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద ప్రమాణం చేయగలరా

**ఎక్స్ జెడ్పిటిసి రామసహాయం శ్రీనివాస్ రెడ్డి** ఇటీవల తాడ్వాయి మండలంలో మంజూరు ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్లలో పైలెట్ ప్రాజెక్టుగా తీసుకున్నటువంటి అంకంపల్లి గ్రామపంచాయతీ మరియు గవర్నర్ దత్తత తీసుకున్న కొండపర్తి గ్రామము మినహా తాడ్వాయి మండలంలో ఏ గ్రామ పంచాయతీలో అర్హులు అయినటువంటి అత్యంత పేదలకు ఇండ్లు ఇవ్వకుండా అనర్హులు అయినటువంటి కాంగ్రెస్ కార్యకర్తలకు ఇచ్చినటువంటి విషయాన్ని మరియు అందులో జరిగినటువంటి అక్రమాలను అవినీతిని నిరూపించడానికి టిఆర్ఎస్ పార్టీగా మేము సిద్ధం?? మీరు సిద్ధమా?? అని ఈ సందరరేగా మిమ్మల్ని అడుగుతున్నాను మీరు సిద్ధంగా ఉన్నట్లయితే తేదీ సమయం మీరే నిర?యించండి మేము రావడానికి సిద్ధం మేడారం గ్రామం నుండి అక్రమంగా ఇసుక తరలిస్తూ ఇందిరమ్మ ఇండ్ల కోసమే అని అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు కానీ వాస్తవంగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కాకముందే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అప్పటినుండి ఇసుక అక్రమ తరలింపు వాస్తవం కాదా ఇట్టి విషయంలో అక్రమ తరలింపుకు అడ్డుకున్న ఎమ్మార్వో గిరిబాబును బదిలీ చేసింది వాస్తవం కాదా? ఇది వాస్తవం కాకపోతే మేడారం సమ్మక్క సారలమ్మ గద్దెల మీద ప్రమాణం చేయగలరా లేక పోతే మేము ప్రమాణం చేయడానికి సిద్ధం? ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ ఇందారపు లాలయ్య మాజీ కోఆప్షన్ మెంబర్ దిలావర్ ఖాన్ మాజీ సర్పంచ్ మేడిశెట్టి నరసింహులు మాజీ ఎంపిటిసి దానికి నరసింహారావు మాజీ సర్పంచ్ పుల్లూరు గౌరమ్మ మాజీ అధ్యక్షులు నూశెట్టి రమేష్ నాలి నాగేశ్వరరావు నాలి రమేష్ పాయం సమ్మయ్య బీసీ సెల్ మండల నాయకులు గండుబిక్షపతి మాజీ ప్రధాన కార్యదర్శి వహీద్ రామిల్ల లాలయ్య రజాక్ అరేంక ృష? మటన్ శోభన్ ల%శీ%జపల్లి వెంకటేష్ ల%శీ%జాపెల్లి రాంబాబు గడ్డం వెంకన్న బండెల తిరుపతి మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## చౌక ధరల దుకాణాలు ఆకస్మిక తనిఖీ: అదనపు కలెక్టర్



భూపాలపల్లి జూన్ 10 పల్లె వెలుగు ప్రతినిధి: నిత్యావసర వస్తువుల పంపిణీలో పారదర్శకత మరియు జవాబుదారీతనం ఉండాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు.మంగళవారం కాటారం మండలం లోని గారెపల్లి, ధన్వాడ గ్రామాల్లో చౌక ధరల దుకాణాలు ఆకస్మిక తనిఖీ చేశారు.తనిఖీ సందరరేగాఅదనపు కలెక్టర్ స్టాక్ పరిశీలించి లబ్ధిదారులతో సంభాషించారు.చౌక ధరల దుకాణాలు సమర్థవంతంగా పనిచేయాలని లబ్ధిదారులు ఎటువంటి అసౌకర్యం లేకుండా ప్రభుత్వ ఆదేశాల మేరకు కార్డులు కలిగిన ప్రతి కుటుంబానికి నిత్యావసర వస్తువుల పంపిణీ జరగాలని ఆయన ఆదేశించారు. లబ్ధిదారులు లేవనెత్తిన ఏవైనా సమస్యలు లేదా ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. చౌక దుకాణాల పనితీరును పర్యవేక్షించడం మరియు పిడీఎస్ ప్రయోజనాలు పారదర్శకంగా మరియు సమర్థవంతంగా ఉద్దేశించిన లబ్ధిదారులకు చేరేలా చూడటం కోసం నిరంతర పర్యవేక్షణ ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి శ్రీనాద్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్యం వికటించడంతో యువకుడు మ ృతి?

### కలెక్టరేట్ ముందు ధర్నాకు దిగిన తల్లిదండ్రులు

### చికిత్స సక్రమంగానే చేసాం వైద్యులు



భూపాలపల్లి జూన్ 10 పల్లె వెలుగు ప్రతినిధి: కడుపునొప్పితో బాధపడుతూ వచ్చిన ఎల్కేశ్వరం గ్రామానికి చెందిన రాళ్ల బండి నాగరాజు (23) అనే యువకుడు మహాదేవపూర్ సామాజిక వైద్యశాలలో చికిత్స పొందుతూ వైద్యం వికటించడంతో మరణించాడు. కడుపులో మంట తో బాధపడుతున్న నాగరాజు తన తల్లిని వెంట తీసుకొని ద్విచక్ర వాహనంపై మండల కేంద్రంలోని సామాజిక వైద్యశాలను చేరుకున్నాడు. ఓపీలో పరీక్ష నిర్వహించిన అనంతరం ఆసుపత్రిలో చేరిన నాగరాజుకు వైద్యం ప్రారంభించిన క్షణాలలోనే పరిస్థితి చేయి దాటడంతో వైద్యులు అంబులెన్స్ ను రప్పించి వెంటనే జిల్లా కేంద్రంలోని వంద పడకల ఆసుపత్రికి తరలించారు. మహాదేవపూర్ ఆస్పత్రిలో రెండవ ఇంజక్షన్ ఇస్తున్న క్రమంలో 'అమ్మ' అని వెంటనే తన కొడుకు మ ృతి చెందాడని రాళ్లబండి సత్తయ్య ఆరోపిస్తున్నారు. ఆక్సిజను, సెలైన్ ఎక్కించిన వైద్యులు అంబులెన్స్ లో జిల్లా కేంద్రంలోని వంద పడకల ఆసుపత్రికి తరలించారు. కాటారం దాటిన తర్వాత మార్గమధ్యంలోనే నాగరాజు ప్రాణం పోయిందని ఆస్పత్రి సిబ్బంది చెబుతున్నారు.100 పడకల ఆసుపత్రిలో పరీక్షించిన వైద్యులు నాగరాజు మ ృతి చెందినట్లు వెల్లడించారు. వైద్యం వికటించడం మూలంగానే తన కుమారుడు చనిపోయాడని నాగరాజు తల్లిదండ్రులు రాళ్ల బండి సత్తయ్య, సరోజనలు బంధువులతో కలిసి కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నాకు దిగారు. వెంటనే ఉన్నతాధికారులతో విచారించి, బాధ్యులను సస్పెండ్ చేసి బాధితులకు న్యాయం కల్పించాలని డివైఎఫ్ఐ అధ్యక్షుడు శ్రీకాంత్ డిమాండ్ చేశారు. మహాదేవపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్న నాగరాజు రెండు మూడు రోజులుగా విరోచనాలు అవుతున్నాయని కడుపులో మంటగా ఉందని తెలిపినట్లు నాగరాజును పరీక్షించిన డాక్టర్ మాధవి అన్నారు.. అందుకు సంబంధించి వైద్యం ప్రారంభించగానే వాంతి చేసుకునే క్రమంలో ఫిట్స్ వచ్చినట్లు పరీక్షించిన డాక్టర్ తెలిపారు. వెంటనే పరిస్థితిని గమనించి ఆక్సిజన్ అందజేయడంతో పాటు, తగిన జాగ్రత్తలతో అంబులెన్స్ లో జిల్లా కేంద్రంలోని వంద పడకల ఆసుపత్రికి తరలించినట్లు ఆమె తెలిపింది. ఆ సమయంలో అక్కడే ఉన్న ఆసుపత్రి సూపర్డెంట్ విద్యావతి కూడా పరిస్థితి గమనించి తరలించే ఏర్పాట్లు చేశారు. అతనికి ఇంకేమైనా దీరికాలిక వ్యాధులు ఉన్నాయో లేదో తమకు తెలియదన్నారు. కాటారం దాటేవరకు పల్స్ ఉందని, సెలైన్ ఎక్కుతున్న విషయాన్ని కూడా వారి తల్లికి చూపించి ఆందోళన చెందవద్దని కోరినట్లు వార్డు బాయ్ తెలిపారు. ఒకవైపు డాక్టర్ల వివరణ ఇలా ఉండగా, వైద్యం వికటించిన కారణంగానే తమ కుమారుడు మరణించాడని సత్తయ్య, సరోజనలు ఫిర్యాదు చేస్తున్నారు. పరిస్థితి ఏమిటో ఉన్నతాధికారులు వివరిస్తే తప్ప తెలియని పరిస్థితి.

# మేము సైతం "నీలం" కోసం..



**ఆరు జిల్లాల నుంచి భారీగా తరలిన అభిమానులు..**

**చిట్కుల్ క్యాంపు కార్యాలయంలో నీలం తో తెలంగాణ ఎన్ఎంఆర్ యువసేన సోషల్ మీడియా ప్రతినిధుల ఆత్మీయ పరిచయ సమావేశం..**

**సోషల్ మీడియా వారియర్స్ కు తన సంపూర్ణసహకారం ఉంటుంది అని తెలిపిన నీలం మధు..**

పఠాన్ చెరువు జూన్ 10 పల్లె వెలుగు ప్రతినిధి: బహుజనుల కోసం మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ చేస్తున్న సేవలు వెలకట్టలేనివని అలాంటి నాయకుడి బాటలోనే మేము సైతం పయనిస్తు ఆయన చేస్తున్న సేవ కార్యక్రమాలను,కాంగ్రెస్ పార్టీ పథకాలను ప్రతి గ్రామానికి చేరవేస్తామని ఎన్.ఎం.ఆర్ యువసేన సోషల్ మీడియా ప్రతినిధులు స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని ఆరు జిల్లాలు మహబూబ్ నగర్,కరీంనగర్,రాజన్న సిరిసిల్ల,రంగారెడ్డి,మెదక్,జయశంకర్ భూపాలపల్లి జిల్లాలకు చెందిన నీలం మధు సోషల్ మీడియా ప్రతినిధులు, అభిమానులు చిట్కుల్ లోని ఆయన క్యాంపు కార్యాలయానికి తరలివచ్చి నీలంతో ఆత్మీయంగా సమావేశం అయ్యారు. బడుగు బలహీన వర్గాలకు రాజకీయంగా న్యాయం చేయాలని గొంతెత్తి ముందు నిలిచిన నీలం మధు సేవలను విస్తృతంగా ప్రచారం చేస్తామన్నారు. నీలంకు, కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా సోషల్ మీడియా లో ప్రచారం చేయడంతో పాటు ఆయన బహుజనుల అభ్యున్నతి కోసం చేస్తున్న సేవలను ప్రజా క్షేత్రంలో తీసుకుని వెళ్లేలా క ృషి చేస్తామని తెలిపారు. అందుకోసం ప్రతి జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ కమిటీలను వేస్తూ ఎన్ ఎం ఆర్ యువసేన ను బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. ఈ సందరరేగా నీలం మాట్లాడుతూ ఎన్ ఎం ఆర్ యువసేన తరపున ప్రజలకు సేవ కార్యక్రమాలు నిర్వహిస్తూనే బహుజనుల ఐక్యత కు క ృషి చేయాలని



పిలుపునిచ్చారు, ఆ తర్వాత ఆరు జిల్లాలకు సంబంధించిన సోషల్ మీడియా ప్రతినిధులను నీలం అభినందించి వారికి సంపూర? సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల - బోయిని దేవరాజ్, కరీంనగర్- మహేందర్, రంగారెడ్ డి-శ్రీధర్ వర్మ, భూపాలపల్లి-జోడు ప్రదీప్,మెదక్-శేఖర్,మహబూబునగర్ - మేకల శివ,చోక్కల రాములు,గొడుగు శ్రీనివాస్, మహేష్, శేఖర్, రంజిత్, శివ,భిక్షపతి,ఆరు జిల్లాలకు చెందిన ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు , సోషల్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నల్లమల్ల ఘాట్లో రైలు కింద పడి వ్యక్తి మ ృతి

మహానంది, పల్లె వెలుగు నల్లమల ఘాట్ రోడ్డు చలమ సమీపంలోని బొగద టన్నెల్ వద్ద రైలు కిందపడి గుర్తు తెలియని వ్యక్తి మ ృతి చెందారు.మంగళవారం నంద్యాల రైల్వే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మ ృతదేహాన్ని పరిశీలించారు. మ ృతదేహం గుర్తుపట్టలేని స్థితిలో ఉన్నట్టు సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## భూ భారతి రెవెన్యూ సదస్సు పరిశీలించిన: జిల్లా అదనపు కలెక్టర్



భూపాలపల్లి జూన్ 10 పల్లె వెలుగు ప్రతినిధి: అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ భూ భారతి - 2025 రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో భాగంగా కాటారం మండలంలోని గారెపల్లి గ్రామంలో తిరుగుతున్న రెవెన్యూ సదస్సును మంగళవారం పరిశీలించారు.ఈ సందరరేగా ఆయన గ్రామస్థులతో మాట్లాడి భూ సంబంధిత సమస్యలను తెలుసుకున్నారు. భూ నమోదులు, రికార్డులు సర్దుబాటు, వాస్తవికంగా భూములపై ఉన్న హక్కుల విషయాల్లో ప్రజలకు అవగాహన కల్పించి, సంబంధిత రెవెన్యూ అధికారులకు తగిన సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగరాజు, రెవెన్యూ సిబ్బంది, గ్రామస్థులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# హిందూపురం నందమూరి బాలకృష్ణ జన్మదిన శుభాకాంక్షలు





## ఎమ్మిగనూరు శాసనసభ్యులు బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి

ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూన్ 10 ఎమ్మిగనూరులో ప్రముఖ నటులు, హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలక ృష? జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి కేక్ కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు.

ఈ సందరరేగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నటనలోనూ, ప్రజాసేవలోనూ తిరుగులేని వ్యక్తిగా బాలయ్య బాబు ఖ్యాతి సంపాదించారని కొనియాడారు. స్వర్గీయ ఎన్టీఆర్ వారసుడిగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారన్నారు. తల్లి పేరిట ఏర్పాటు చేసిన బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి ద్వారా పేదలకు వైద్యసేవలందిస్తున్న మహనీయుడని కితాబిచ్చారు.

అదే విధంగా త్వరలో ఎమ్మిగనూరులో దివంగత ఎన్టీఆర్ మరియు బీవీ మోహన్ రెడ్డి విగ్రహాలు ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ కురువ మల్లయ్య, టిడిపి యువ నాయకులు చంద్రశేఖర్, పట్టణ మైనార్టీ నాయకులు బందే నవాజ్, భాస్కర్, వివిధ నాయకులు తదితరులు కలిసి కి కట్ చేశారు


## జాతీయ లోక్ అదాలత్ లో పెద్ద ఎత్తున కేసుల పరిష్కారానికి కృషి చేయాలి

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.హెచ్. రమేష్ బాబు



భూపాలపల్లి జూన్ 10 పల్లె వెలుగు ప్రతినిధి: జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అన్ని కోర్టు ప్రాంగణాల్లో జూన్ 14 తేదీన జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి. హెచ్. రమేష్ బాబు తెలిపారు. మంగళవారం పోలీస్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతు రాజి మార్గాన్ని ఎంచుకొని వివాదరహిత జీవితాలను గడిపే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. కేసుల్లో రాజీపడితే ఇరువర్గాలకు మంచిదని అన్నారు. పెద్ద ఎత్తున కేసుల పరిష్కారానికి క ృషి చేయాలనీ వారు అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి ఏ. నాగరాజు,ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్. ఆర్. దిలీప్ కుమార్ నాయక్,అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి జి. అఖిల,జిల్లా అడిషనల్ ఎస్.పి. నరేష్ కుమార్,ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్,డి.ఎస్.పి సంపత్ రావు,సర్కిల్, సబ్ ఇన్స్పెక్టర్లు మరియు కోర్టు కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

## ఇంచెంచెర్వుపల్లి గ్రామ ప్రజలు రోడ్డు మీద బైఠాయించిన సంఘటన



ములుగు జిల్లా బ్యూరో( పల్లె వెలుగు జూన్ 10 : గ్రామానికి వెళ్లాలంటే యముని దగ్గరకు వెళ్లొచ్చినట్టే అంటున్న ప్రజలు. జాతీయ రహదారి నుండి 4 కి. మీ. దూరంలో ఉన్న గ్రామం పరిస్థితి రోడ్డును తోవ్వి కంకర వేసి వదిలేనా కాంట్రాక్టర్. పంచాయతీరాజ్ డిఈ లింగారెడ్డి గారు సూర్య పేపర్ కు ఇచ్చిన వివరణకు నిరసన.ఏమంన్నారంటే ప్యాకేజీలో భాగంగా నిధులు మంజూరైన కూడా కాంట్రాక్టర్ వేరే పనులపై ద ృష్టి సాధించడం వల్ల రోడ్డు పనులు ఆగిపోయిన అంటా మూడు నెలల నుంచి ఎక్కడి పనులు అక్కడ ఆపేసి రోడ్డు ప్రక్కలకు మొరం పోయాకుండా, కంకరపోసిన దానిని రోడ్డు రోలర్ తో తొక్కియకుండా, ఎదురెదురుగా వాహనాలు వచ్చినప్పుడు కనీసం రోడ్డు దిగడానికి ఇబ్బంది పడుతు,ద్విచక్ర వాహనాదారులు ప్రమాదాలు జరిగి నడుములు విరగొట్టుకున్న ఇక్కడ ప్రాణాలు పోయే పరిస్థితిలో ఉన్న పట్టించుకోకుండా అధికారులు కాంట్రాక్టర్ ఏది చెప్పితే అదే అన్నట్లు రోడ్డుపనులను నిర్లక్ష్యం చేస్తున్నారు.

## కొమ్మినేని శ్రీనివాసరావుకు 14 రోజుల రిమాండ్

అమరావతి మహిళల పట్ల అనుచిత వ్యాఖ్యలకు సంబంధించిన కేసులో అరెస్టయిన సాక్షి ఛానల్ న్యూస్ యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావుకు న్యాయస్థానంలో చుక్కెదురైంది. ఆయనకు 14 రోజుల పాటు జ్యుడిషియల్ రిమాండ్ విధిస్తూ గుంటూరు జిల్లా మంగళగిరి కోర్టు నేడు ఆదేశాలు జారీ చేసింది. సోమవారం నాడు కొమ్మినేని శ్రీనివాసరావును హైదరాబాద్‌లో పోలీసులు అదుపులోకి తీసుకున్న సంగతి తెలిసిందే. ఆయనను ఇవాళ గుంటూరు జిల్లా మంగళగిరిలోని కోర్టు ముందు హాజరుపరిచారు. వాదనలు విన్న న్యాయస్థానం ఆయనకు 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ విధించింది. కోర్టు ఉత్తర్వుల అనంతరం కొమ్మినేని శ్రీనివాసరావును తదుపరి చర్యల నిమిత్తం గుంటూరు జిల్లా జైలుకు పోలీసులు తరలించారు.

# కాంగ్రెస్ తోనే సామాజిక న్యాయం..







మాట ఇచ్చి నిలబెట్టుకున్న రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి..

సీఎం రేవంత్ చొరవతో బలహీన వర్గాలకు మంత్రి వర్గంలో ప్రాధాన్యం..

బహుజనులకు అందులో ముఖ్యంగా ముదిరాజ్ లకు పెద్ద పీట వేసిన కాంగ్రెస్ పార్టీ కి రుణపడి ఉంటాం..

స్థానిక సంస్థల ఎన్నికల్లోను అన్నివర్గాలకు ప్రాధాన్యత...

నీలం మధు ముదిరాజ్...

రాహుల్ గాంధీ, రేవంత్,పీసీసీ చిత్రపటాలకు పాలాభిషేకం..

**పటాన్ చెరువు జూన్ 10 పల్లె వెలుగు ప్రతినిధి:** కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు సామాజిక న్యాయం జరుగుతుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. తెలంగాణ మంత్రి వర్గ కూర్పులో బహుజనులకు ప్రాధాన్యత ఇవ్వడాన్ని స్వాగతిస్తూ కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ మహేష్ గౌడ్ గార్ల చిత్రపటాలకు చిట్కుల్ లోని ఎన్ఎంఆర్ క్యాంపు కార్యాలయంలో మహబూబ్ నగర్,కరీంనగర్,రాజన్న సిరిసిల్ల,రంగారెడ్డి,మెదక్,జయశంకర్ భూపాలపల్లి జిల్లాల ఎన్ఎంఆర్ యువసేన సోషల్ మీడియా ప్రతినిధులతో కలిసి పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందరరేగా నీలం మధు మాట్లాడుతూ ఎన్నికల ముందు అన్ని వర్గాలకు ప్రాధాన్యతనిస్తూ బహుజన రాజ్యాధికారం సాధిస్తామని ప్రకటించిన రాహుల్ గాంధీ అందుకు అనుగుణంగా నిర?యం తీసుకున్నారని సంతోషం వ్యక్తం చేశారు.తెలంగాణ మంత్రి వర్గంలో సామాజిక సమీకరణల ఆధారంగా బీసీ ముదిరాజ్ నుంచి వాకాటి శ్రీహరి,ఎస్సీ సామాజిక వర్గం నుంచి వివేక్ వెంకటస్వామి,అడ్లూరి లక్ష్మణ్ లకు మంత్రి పదవులు ఇవ్వడం కాంగ్రెస్ పార్టీ నిబద్ధతకు నిదర్శనమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతోనే బడుగు బలహీన వర్గాల నాయకులకు ముఖ్యంగా ముదిరాజ్ బిడ్డకు మంత్రి వర్గంలో పెద్ద పీట వేశారని కొనియాడారు.బీసీ కుల గణన చేపట్టి దేశానికే ఆదర్శంగా నిలిచిన రేవంత్ సర్కార్ జనాభా దామాషా ను ఆచరణలో పెట్టీ మంత్రి వర్గంలో అన్ని కులాలను భాగస్వామ్యులను చేశారని వివరించారు.

బహుజనులకు పెద్ద పీట వేసిన కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ప్రజలంతా రుణపడి ఉంటామన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం అన్ని వర్గాలకు సమ ప్రాధాన్యత ఇస్తూ అన్ని కులాలకు అవకాశాలు కల్పించాలని కోరారు.



## పెంచిన ఆర్టీసీ బస్సు చార్జీలను తగ్గించి ఆర్టీసీలో విద్యార్థులకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించాలి

### ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి దత్తురెడ్డి




**నారాయణఖేడ్ జూన్/10/ పల్లె వెలుగు** నారాయణఖేడ్ పట్టణంలోని డిపో మేనేజర్ కార్యాలయం ముందు మంగళవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం మంగళవారం నాడు నిర్వహించడం జరిగింది.ఈ సందరరేగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దత్తు రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ విద్యార్థుల బస్ పాస్ చార్జీలను పెంచుతూ తీసుకున్న నిర?యాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని 10 లక్షల కు పైగా పేద,మధ్యతరగతి గ్రామీణ ప్రాంత విద్యార్థులు చదువుకోవడానికి ఆర్టీసీ బస్సుల ద్వారా పట్టణాలకు వెళుతుంటారని ఈ చార్జీల పెంపు ద్వారా వారిపై పెను భారం పడుతుందని ఆర్టీసీ యాజమాన్యం నెలకు 400 ఉన్న బస్ పాస్ చార్జిని 600 కు పెంచుతూ మూడు నెలల ప్యాకేజీని 1200 నుంచి 1800 పెంచుతూ 20% పైగా చార్జీలను పెంచి పేద మధ్యతరగతి విద్యార్థులపై ఆర్థిక భారం పడుతుందన్నారు.ప్రభుత్వం విద్యార్థులకు ఇప్పటికే ఇవ్వాల్సిన స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేస్తూ ఇప్పుడు బస్సు చార్జీలను పెంచడం సరికాదని రాష్ట్రప్రభుత్వం పెరిగిన ధరలకు అనుగుణంగా బస్సు చార్జీలు పెంచినమంటే అదే విధంగా విద్యార్థులకు ఇచ్చే స్కాలర్షిప్ కూడా పెంచాలని ఆర్టీసీలో విద్యార్థులందరికీ ఉచిత బస్సు పాసులు ఇవ్వాలని పెంచిన 20 శాతం బస్సు ఛార్జీల నిర?యాన్ని వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి అశోక్, పుప్పాల అబి ఇసాక్ తదితరులు పాల్గొన్నారు.

## సాక్షి పత్రిక పై దాడిని ఖండిస్తూ జిల్లా కేంద్రంలో జర్నలిస్టుల నిరసన



**భూపాలపల్లి జూన్ 10 పల్లె వెలుగు ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కూటమి ప్రభుత్వం పత్రిక స్వేఛకు సంకెళ్లు వేసే విధంగా సాక్షి సీనియర్ రిపోర్టర్ కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్ట్ నిరసిస్తూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నల్ల బ్యాడ్జీలు ధరించి ర్యాలీ నిర్వహించి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో కాకతీయ ప్రెస్ క్లబ్ జర్నలిస్ట్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కూటమికి వ్యతిరేక నినాదాలతో హెూరోత్తించిన జర్నలిస్టులు సాక్షి ఛానల్ పత్రిక కార్యాలయాలపై దాడులను ఖండిస్తున్నామని అక్రమంగా అరెస్టు చేసిన సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావును వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# అనంత పోలీసులకు సీఎం ఫుల్ పవర్స్..!

# నిందితుడి పథకాలు కట్, ఆస్తుల సీజ్..!

**అనంతపురం జూన్ 10 పల్లె వెలుగు ప్రతినిధి**


అనంతపురం లో వరుసగా మహిళలపై చోటు చేసుకున్న రెండు ఘటనలు ప్రభుత్వాన్ని పూర్తిగా ఆత్మరక్షణలోకి నెట్టేసినట్లు కనిపిస్తోంది. ఓవైపు అమరావతి మహిళల్ని వేశ్యలుగా అభివరి?స్తూ సాక్షి టీవీలో జరిగిన డిబేట్ పై దూకుడుగా చర్యలు తీసుకుంటున్న ప్రభుత్వానికి రాయలసీమలో చోటు చేసుకున్న ఈ ఘటనలు ఇబ్బందికరంగా మారాయి. దీంతో సీఎం చంద్రబాబు వీటిపై తక్షణ చర్యలు తీసుకునేలా పోలీసులతో పాటు ఇతర అధికారులకు ఫుల్ పవర్స్ ఇచ్చేశారు. అనంతలో రెండు ఘటనలపై సీరియస్ గా ఉన్న సీఎం చంద్రబాబు పోలీసులకు పూర్తి స్వేఛ ఇస్తున్నట్లు తెలిపారు. గంజాయి బ్యాచ్ ఆట కట్టించాలి ఆడ బిడ్డలపై చేయి వేయాలంటే భయపడే పరిస్థితి రావాలని వారికి సూచించారు. యువతి హత్య, మరో బాలికపై సామూహిక అత్యాచారం కేసులో విచారణ వేగంగా పూర్తి చేసి నిందితులకు కఠిన శిక్షలు పడేలా చూడాలని ఆదేశించారు. దీంతో పోలీసులు, ఇతర అధికారులు రంగంలోకి దిగారు. ఈ రెండు ఘటనల్లో ఒకటైన ఇంటర్ విద్యార్థిని తన్మయి హత్య కేసును ఛేదించినట్లు ఎస్పీ ఇవాళ తెలిపారు. నిందితుడు నరేష్ను అరెస్ట్ చేశామన్నారు. పోస్ట్మార్టం రిపోర్టులో తలకు దెబ్బతగలడం వల్లే మృతిచెందిదని తేలిందన్నారు. నరేష్తో తన్మయికి 3 నెలల నుంచి పరిచయం ఉందని, పెళ్లి చేసుకుందామని తీసుకెళ్లి కొట్టి చంపేశాడని తెలిపారు. నెల రోజుల నుంచి పెళ్లి చేసుకోవాలని వేధిస్తున్నందునే నరేష్ ఈ హత్య చేసినట్లు తెలిపారు. అలాగే ఈ కేసులో నిర్లక్ష్యం వహించిన వన్టేన్ సీఐ అలాగే ఈ కేసులో నిర్లక్ష్యం వహించిన వన్డేన్ సీఐ రాజేంద్రనాథ్ ను ఎస్పీ సస్పెండ్ చేశారు. ఇలాంటి ఘటనలను ప్రభుత్వం సీరియస్గా తీసుకుంటోందన్నారు. ఈ కేసులో నిందితునికి సంబంధించిన ఆస్తులన్నీ అటాచ్ చేస్తున్నట్లు ప్రకటించారు. అలాగే ఆ కుటుంబానికి సంక్షేమ పథకాలన్నీ రద్దు చేసినట్లు తెలిపారు. ఇలాంటి కేసుల్లో నిందితులపై ఇకపై కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు.



## నూతన ఎస్సై కి ఘన సన్మానం -డైరెక్టర్ ప్రకాష్

**పల్లెవెలుగు/ జహీరాబాద్:** జహీరాబాద్ కి నూతనంగా వచ్చిన ఎస్సై వినయ్ కుమార్ సార్ గారిని రితిన్స్ అకాడమీ కోచింగ్ సెంటర్ డైరక్టర్ మరియు మోటివేషన్ స్పీకర్ ప్రకాష్ మరియు వారి మిత్ర బ ృందం మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల,శాలువాతో సన్మానించి అభినందలు తెలియచేశారు.ఇట్టి కార్యక్రమంలో క ృపాకర్ చారి , రాజేష్ , సంతోష్ పాల్గొన్నారు.





# పనితీరు మార్చుకోవాలి : ఎమ్మెల్యే



**పుట్టపర్తి సత్యసాయి జిల్లా జూన్ 10 పల్లె వెలుగు ప్రతినిధి** పుట్టపర్తి మున్సిపాలిటీలో పనిచేస్తున్న సిబ్బంది తమ పనితీరును మెరుగుపరుచుకోవాలని లేని పక్షంలో చర్యలు తప్పవని శాసనసభ్యులు పల్లె సింధూర హెచ్చరించారు. మున్సిపల్ చైర్మన్ తుంగ ఓబులపతి అధ్యక్షతన మంగళవారం జరిగిన కౌన్సిల్ సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందరరేగా కౌన్సిలర్లు రత్నప్ప చౌదరి, చెరువు భాస్కర్ రెడ్డి, నాగమణి, పల్ల వెంకట రమణమ్మ

తదితరులు మాట్లాడుతూ అధికారులు తమకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా ఇస్తా రాజ్యాంగ అజెండా పెట్టడం బిల్లును పాస్ చేయించుకోవడం జరుగుతోందన్నారు. తాము సొంత నిధులు వెచ్చించి మున్సిపల్ చైర్మన్ తుంగ ఓబులపతి అధ్యక్షతన మంగళవారం జరిగిన కౌన్సిల్ సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందరరేగా కౌన్సిలర్లు రత్నప్ప చౌదరి, చెరువు భాస్కర్ రెడ్డి, నాగమణి, పల్ల వెంకట రమణమ్మ తదితరులు మాట్లాడుతూ అధికారులు తమకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా ఇస్తా రాజ్యాంగ అజెండా పెట్టడం బిల్లును పాస్ చేయించుకోవడం జరుగుతోందన్నారు. తాము సొంత నిధులు వెచ్చించి పనులు చేసినప్పటికీ తమకు మాత్రం బిల్లును మంజూరు కావడం లేదన్నారు. పారిశుధ్యం, వీధిలైట్లు, తాగు నీటి సమస్యలు ఉన్నాయన్నారు. దీంతో ఎమ్మెల్యే మాట్లాడతూ గత రెండు సమావేశాల్లో కూడా ఇవే సమస్యలు చెప్పారని, సంబంధిత సిబ్బంది ఏమి చేస్తున్నారనిఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ ఈ స్వాతి, సారిటరీ ఇన్స్పెక్టర్ శివయ్య తమ పనితీరు మార్చుకోవాలని హెచ్చరించారు. రూ.12 కోట్లు మున్సిపాలిటీలో బకాయిలు ఉన్నాయని ఎందుకు వసూలు చేయడం లేదని ఎమ్మెల్యే ప్రశ్నించారు. కౌన్సిలర్ సూర్య గౌడ్ మాట్లాడుతూ 15 ఫైనాన్స్ కమిషన్ నుంచి రూ.2.35 కోట్లు మంజూరు అయితే వాటిని వినియోగించకపోవటంతో ఆ నిధులు వెనక్కు వెళ్లాయన్నారు. ప్రధానంగా తాగునీరు, పారిశుద్ధ్యం, వీధి దీపాల సమస్యలు పట్టిపీడిస్తున్నాయన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇకపై ప్రతి విషయం కౌన్సిలర్లకు ముందుగానే తెలపాలని వచ్చే సమావేశం నాటికి ఈ సమస్యలన్నీ పరిష్కరించాలని కమిషనర్ క్రాంతికుమార్ను సిబ్బందిని ఆదేశించారు. పడమటి గేటు రహదారి గుంతల మయంగా ఉందని, అలాగే చిత్రావతి నది సుందరీకరణ పనులు చేపట్టాలని అన్నారు. జారు కంపెనీ పుట్టపర్తి అభివద్ధికి కోటి రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. అధికారులు కౌన్సిలర్లు అందరూ కలిసి గ్రీన్ అండ్ క్లీన్ పుట్టపర్తిగా మారుద్దామని ఎమ్మెల్యే చెప్పారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఆర్ ఐ నరసింహులు, మెప్మా అధికారి రమాదేవి సిబ్బంది పాల్గొన్నారు

## ఆర్డీటీ లేని ప్రాంతాన్ని ఊహించలేం:మాజీ ఎమ్.పీ తలారి రంగయ్య

**కుందుర్పి కళ్యాణదుర్గం అనంతపురం జిల్లా జూన్ 10 పల్లె వెలుగు ప్రతినిధి** ఆర్డీటీ లేని ప్రాంతాన్ని ఊహించలేమని కళ్యాణదుర్గం వైఎస్సార్సీపీ సమన్వయకర్త, మాజీ ఎంపీ తలారి రంగయ్య అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చలేని పాలకులు.. ఆవు లాంటి ఆర్డీటీని జిల్లా నుంచి తరిమేసే కుట్రలకు తెరలేపారని మండిపడ్డారు. రంగయ్య చేపట్టిన ఆర్డీటీ పరిరక్షణ పాదయాత్ర సోమవారం ఆరో రోజు కుందుర్పి మండలం యర్రగుంటకు చేరుకుంది. ఈ సందరరేగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఆర్డీటీని కాపాడుకుని తీరుతామని మరోసారి స్పష్టం చేశారు.ఈ ప్రాంతంలో ఆర్డీటీ సేవలు ఆగిపోతే జరిగే నష్టాన్ని ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. తనను అరెస్ట్ చేసినా... చైతన్యవంతులైన ప్రజలే ఆర్డీటీని కాపాడుకుంటారని అన్నారు. గ్రామానికి చెందిన చిట్టెమ్మ మాట్లాడుతూ.... తనకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారని, షుగర్ వ్యాధితో బాధపడుతున్న తాను ఇప్పటి వరకూ ఆర్డీటీ ఆస్పత్రిలోనే ఉచితంగా చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. ఇటీవల విదేశీ నిధులు రాకపోవడంతో ఆస్పత్రిలో మందుల కొరత కారణంగా డబ్బులు ఖర్చు పెట్టి బయట కొనాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్డీటీ లేకపోతే తన ఇద్దరు పిల్లల పెళ్లిళ్లు ఎలా చేయాలో అర్థం కావడం లేదని కన్నీరు పెట్టుకున్నారు. ఆర్డీటీ సేవల పునరుద్ధరణకు తలారి రంగయ్య సాగిస్తున్న పోరాటాన్ని అడ్డుకునేందుకు పోలీసులను పావుగా వాడుకునేందుకు కూటమి నేతలు ప్రయత్నిస్తున్నారని వైఎస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి గోరంట్ల మాధవ్ అన్నారు. పాదయాత్ర అపిలేపల్లికి చేరుకున్న సందరరేగా ఆయన తలారి రంగయ్యను కలసి సంఘీభావాన్ని తెలిపారు. ఈ సందరరేగా బహిరంగ సభలో మాటాడారు. ఆర్డీటీ లేకపోతే ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. ప్రభుత్వానికి సమాంతరంగా పనిచేస్తున్న ఆర్డీటీని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శులు తిప్పేస్వామి, తరిమెల గోకుల్రెడ్డి, పార్టీ నేత మాదినేని ఉమామహేశ్వరనాయుడు, ఎంపీపీ కమలానాగరాజు, పార్టీ మండల కన్వీనర్ హనుమంతరాయుడు, మున్సిపల్ చైర్మన్ రాజ్కుమార్, పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి చామలూరు రాజగోపాల్, అనంతపురం మార్కెట్ యార్డు మాజీ చైర్మన్లు ఫయాజ్, సత్యనారాయణరెడ్డి, గార్లదిన్నె నారాయణరెడ్డి, పాల్గొన్నారు.



# రాయదుర్గం మున్సిపాలిటీ పరిధిలో కొనసాగుతున్న కబ్జాల పర్వం

**విలువైన స్థలాలపై అక్రమార్కుల కన్ను దుర్గం మున్సిపాలిటీ పరిధిలో కొనసాగుతున్న కబ్జాల పర్వం**

రాయదుర్గం జూన్ 10 పల్లె వెలుగు ప్రతినిధి

రాయదుర్గంలోని శాంతినగర్లో వైఎస్సార్ విగ్రహం వెనుక సర్వే నంబర్ 225-ఏలో రూ.కోటి విలువ చేసే సుమారు 10 సెంట్ల స్థలాన్ని కాజేసేందుకు ఓ వ్యక్తి విస్తృత ప్రయత్నాలు చేపట్టాడు. ఈ అంశంపై పత్రికల్లో పలుమార్లు వరుస కథనాలు వెలువడడంతో అధికారులు హెచ్చరిక బోర్డు పాతారు. అయితే రాత్రికి రాత్రే ఆ బోర్డు తొలగించారు. ఆ తర్వాత గతంలో పనిచేసిన ఓ రెవెన్యూ అధికారి ద్వారా నకిలీ పట్టా సృష్టించుకుని రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. రాయదుర్గం: కరా?టక సరిహద్దున ఉన్న రాయదుర్గం మున్సిపాలిటీ పరిధిలో పరిశ్రమలు విస్తృతంగా ఏర్పాటయ్యాయి. దీంతో పట్టణ ప్రాంతంలో స్థిరపడే వారి సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. దీనికి తగినట్లుగా పట్టణ పరిధి సైతం నలుమూలల విస్తరిస్తోంది. దీంతో రాయదుర్గం మున్సిపాలిటీ పరిధిలో సెంటు స్థలం రూ.8 లక్షల నుంచి రూ.14 లక్షలకు ఎగబాకింది. ఇలాంటి తరుణంలో విలువైన ప్రభుత్వ స్థలాలపై కబ్జాదారుల కన్నుపడింది. కుర్చీని మడతపెట్టినంత సులువుగా భూమిని మడతపెట్టి ఎంచక్కా స్వాహా మనిపించేస్తున్నారు.

**మచ్చుకు కొన్ని..** రాయదుర్గంలోని బళ్లారి మార్గంలో ఉన్న పురాతన గంగమ్మ బావి కొన్ని దశాబ్దాలుగా ఆ ప్రాంత వాసుల దాహార్తిని తీరుస్తోంది. శుభకార్యం ఏది జరిగినా బావి, నాగుల వద్ద పూజలు చేస్తుంటారు. ప్రధాన రహదారికి ఆనుకుని ఉండడంతో ఆ పక్కనే నివాసముంటున్న వ్యక్తి ఆ స్థలంపై కన్నేశాడు. వెంటనే బోగస్ పట్టా సృష్టించి దాని ఆధారంగా బావి ఫొటోను మారిరేగ్ చేయించాడు. గంగమ్మబావి చుట్టూ ఉండే చెక్‌బందీని ఎక్కడో శాంతినగర్‌లో ఉండే సర్వే నంబర్ 299కు జత చేయించి అనంతపురంలోని కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించాడు. ఈ ఘటన ఇటీవల వెలుగు చూడడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ విలువైన ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకుని కంచె నిర్మించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, కమిషనర్ దివాకర్‌రెడ్డి, తహసీల్దార్ నాగరాజుకు వినతి పత్రం అందజేశారు. అయినా ఇప్పటి వరకూ దీనిపై ఎలాంటి చర్యలూ లేవు. పట్టణంలోని గొల్లపల్లి రోడ్డులో సర్వే నంబర్ 110లో ఉన్న 50 సెంట్ల ప్రభుత్వ స్థలాన్ని బెస్త కులస్తుల శ్మశాన వాటికకు కేటాయించారు. ఇందులో సమాధులు కూడా ఉన్నాయి. దీని పక్కనే ఉన్న కొంత మిగులు స్థలంలో అయ్యప్ప ఆలయ నిర్మాణానికి కొందరు ప్రయత్నించారు. దీంతో బెస్త కులస్తులు ఆందోళన చేపట్టారు. తమ స్థలం కబ్జాదారుల చేతుల్లోకి వెళ్లకుండా కాపాడాలని తహసీల్దార్‌తో పాటు కలెక్టర్‌కూ ఫిర్యాదు చేశారు. ఈ అంశం ఎటూ తేలకుండా ఉండిపోయింది. పట్టణంలోని బీటీపీ లే ఔట్‌లో ఆక్రమణల పర్వం యధేచ్ఛగా సాగుతోంది. ప్రభుత్వ కార్యాలయాలు, ఇతర అవసరాల కోసం వదిలిన 50 సెంట్ల రిజర్వు స్థలం మొత్తం కబ్జాదారుల చేతుల్లోకి వెళ్లింది.




ఎటుచూసిన ఇష్టారాజ్యంగా నిర్మాణాలు చేపట్టారు. కొందరైతే ఒక్కో ప్లాటును రూ.2.50 లక్షల నుంచి రూ.3 లక్షల వరకు విక్రయించి సొమ్ము చేసుకున్నారు. బినామీలతో ఒక్కొక్కరు 3, 4 ప్లాట్‌లను ఆధీనంలో ఉంచుకున్నట్లు సమాచారం. అలాగే గౌడ, మల్లాపురం లేఔట్లలోనూ కబ్జాల పర్వం కొనసాగినట్లుగా ఆరోపణలున్నాయి.

**సెంటు స్థలాన్ని కూడా వదలం** అన్యాక్రాంతమైన ప్రభుత్వానికి చెందిన సెంటు స్థలాన్ని కూడా వదలకుండా స్వాధీనం చేసుకుంటాం. ఇందులో రాజీ పడేది లేదు. బళ్లారి రోడ్డులోని గంగమ్మబావి, వైఎస్సార్ విగ్రహం వెనుక ఉన్న స్థలాలపై విచారణ జరిపించాం. వాటికి పట్టాలు ఎలా వచ్చాయి? ఎక్కడ రిజిస్ట్రేషన్ జరిపారు అనే అంశాలను పరిశీలిస్తున్నాం. లేఔట్లలోని రిజర్వు స్థలాల్లో కబ్జాకు గురైన వాటిని గుర్తించి స్వాధీనం చేసుకుంటాం. ప్రభుత్వ భూములు, స్థలాలు కబ్జా చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయిస్తాం.

# సన్న బియ్యం పంపిణీతో సంబరాలు చేసుకుంటున్న నిరుపేదలు.





**మూడు నెలల బియ్యం ఒకేసారి పంపిణీతో ప్రతి ఇంట్లో పండుగ వాతావరణం.**

**రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్న లబ్ధిదారులు.**

**జిల్లాలో ఎక్కువగా సన్నవడ్లను పండిస్తున్న రైతన్న**

ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు ) జూన్ 10: ములుగు జిల్లాలో రైతాంగం ఎక్కువగా సన్న వడ్లను సాగు చేస్తున్న తరుణంలో జిల్లాలో పండించిన వరి ధాన్యాన్ని ఇక్కడి ప్రాంత ప్రజలకు బియ్యం రూపంలో రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్నది. సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం గతంలో ఎన్నడు లేని విధంగా దేశంలో ఎక్కడ పంపిణీ చేయని సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్రంలోని నిరుపేదలకు ఈ సంవత్సరం ఉగాది పర్వదినం నుండి ప్రారంభం కావడంతో జిల్లాలో సన్న బియ్యం తీసుకుంటున్న ప్రతి నిరుపేద కుటుంబాలలో సంబరాలు నెలకొన్నాయి.

**1982 సంవత్సరంలో అప్పటి పాలకులు** ఒక్క రూపాయికి కిలో దొడ్డు బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టగా ఆ సమయంలో సంబరాల్లో మునిగిన ప్రజలు అదే తరహాలో నేడు సంతోషాలు వ్యక్తం చేస్తున్నారు. దొడ్డు బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టగా కాదు నిరుపేదలు మాత్రమే ఆహారంగా తీసుకున్నారే తప్ప 80 శాతం ప్రజలు వాటిని ఇతరులకు అమ్మకం చేయడంతో దొడ్డు బియ్యం పథకం పక్కదారి పట్టింది. దీంతో రాష్ట్రం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర?యం తీసుకుని ప్రతి నిరుపేద వ్యక్తి ధనవంతుడు తింటున్న విధంగానే కడుపు నిండా ఆహారం తీసుకోవాలని ఉద్దేశంతో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టడమే కాకుండా సన్న వడ్లను రైతులు పండించే విధంగా ప్రభుత్వం ప్రోత్సహించి సన్న వడ్లను పండించిన ప్రతి రైతుకు క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇవ్వడంతో రైతులు సైతం హర్షం వ్యక్తం చేస్తున్నారు. మూడు నెలలకు సరిపడా బియ్యం ఈనెల 1వ తేదీ నుండి ప్రారంభించిన ఈ కార్యక్రమాన్ని ఈ నెల 30వ తేదీ వరకు కొనసాగించనున్నారు. మూడు నెలల బియ్యాన్ని తీసుకున్న ప్రతి నిరుపేద కుటుంబం ఇంట్లో పండుగ వాతావరణం నెలకొంది. ములుగు జిల్లాలో అధిక మొత్తంలో రైతులు వారి ధాన్యాన్ని సాగు చేస్తుండగా ప్రభుత్వం బోనస్ ప్రకటించడంతో ప్రతి రైతు సన్న వడ్లను పండించడానికే మొగ్గు చూపుతున్నారు. జిల్లాలో పండిస్తున్న సన్న వడ్లను ఇక్కడి జిల్లా ప్రజలకు బియ్యం రూపంలో ప్రజలకు పంపిణీ చేయడం జరుగుతుంది. జిల్లాలోని 10 మండలాల్లో 94,628 తెల్ల రేషన్ కార్డులు కలిగిన నిరుపేదలు ఉండగా ప్రతి నెల వారికి 17 వేల 19 కన్నుల బియ్యాన్ని పంపిణీ చేయడం జరుగుతుంది. ప్రస్తుతం మూడు నెలల బియ్యం పంపిణీ చేస్తున్నడంతో ఐదు వేల 150 టన్నుల బియ్యాన్ని ప్రభుత్వం రేషన్ షాపులకు సరఫరా చేసింది. దీంతో ఒకవైపు రైతులు మరోవైపు నిరుపేదల కళ్ళల్లో ఆనంద భాష్పాలు వెల్లువిరుస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ, రుణపడి ఉంటామని పేదలు అంటున్నారు. కడుపునిండా తిండి కంటి నిండా నిద్ర పోతున్నాం. లబ్ధిదారి రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యంతో పౌష్టిక ఆహారాన్ని అందిస్తున్నాడంతో ప్రతిరోజు కడుపునిండా తిండి తినడమే కాకుండా కంటి నిండా నిద్రపోతున్నామని జిల్లాలోని ఏజెన్సీ గ్రామానికి చెందిన మహిళలు ఆనందం వ్యక్తం చేశారు. గతంలో దొడ్డు బియ్యం పంపిణీ చేయడం వలన తిండి తినలేకపోయామని, నేడు రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నడంతో కష్టపడి పని చేస్తూ ఇష్టంతో సన్న బియ్యంతో భోజనం చేస్తున్నామని అన్నారు. పేదల ఇబ్బందులను గుర్తించిన ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడం ఎంతో గొప్ప విషయమని వారు హర్షం వ్యక్తం చేశారు.



# తెలంగాణలో విద్యార్థుల బస్ పాస్ ఛార్జీలు పెంచడం సిగ్గు చర్య



హైదరాబాద్ పల్లె వెలుగు : తెలంగాణ రాష్ట్ర బిసి కార్యదర్శి.. కేటీఆర్ సేన రంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్ జి విజయ్ కుమార్కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో విద్యార్థులకు ఇచ్చిన అభయస్తం మేనిఫెస్టో బొగస్ప్రస్తుతం 1150 ఉన్న స్టూడెంట్స్ పాస్ ఆర్డినరీ బస్సు రేట్లు 1400కు పెంచడం1300 ఉన్న మెట్రో ఎక్స్ప్రెస్ పాసులను 1600లకు పెంచడం 1450 ఉన్న మెట్రో డీలక్స్ పాసు 1800 పెంచడం విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందు పేద విద్యార్థుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం శాపంగా మారింది అన్నారు ఎన్నికల్లో ఇచ్చిన హామీలల్లో ఏ ఒక్కటి విద్యార్థులకు నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వంవిద్యా భరోసా కార్డు ఐదు లక్షలు ప్రతి విద్యార్థిని విద్యార్థికి ఫ్రీ ఇంటర్నెట్ సౌకర్యం ప్రతి మండలానికి అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన పాఠశాల ఏర్పాటు చేస్తామని ఉచిత ట్రాన్స్పోర్ట్ సౌకర్యం కల్పిస్తామని మాట తప్పిన కాంగ్రెస్ అమ్మాయిలకు ఉచిత ఎలక్ట్రిక్ స్కూటీలు ఇంటర్ పాస్ అయిన వారికి 25000 డిగ్రీలు పాస్ 50000 పీజీ పాసైన వారికి 1,00,000 పోస్ట్ గ్రాడ్యుయేట్ పూర్తయిన వారికి?1,50,000 వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి మోసం కాంగ్రెస్

## నాలుగవ రోజు తెప్పపై విహరించిన శ్రీ పద్మావతీ అమ్మవారు

### గజ వాహనంపై విహరించిన శ్రీ పద్మావతీ అమ్మవారు





తిరుపతి చీఫ్ బ్యూరో జూన్ 10 పల్లె వెలుగు తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి తెప్పోత్సవాల్లో భాగంగా నాలుగవ రోజు మంగళవారం పద్మ సరోవరంలో శ్రీ పద్మావతీ అమ్మవారు తెప్పపై ఐదు చుట్లు విహరించి భక్తులను అనుగ్రహించారు. ఇందులో భాగంగా ఉదయం సుప్రభాతంతో అమ్మవారిని మేల్కొలిపి సహస్రనామార్చన, నిత్యార్చన, నిర్వహించారు. మధ్యాహ్నం 03.00 నుండి 4.30 గంటల వరకు స్వామి వారికి వేడుకగా అభిషేకం నిర్వహించారు. ఇందులోభాగంగా పాలు, పెరుగు, తేనె, చందనం, సుగంధ ద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేశారు. సాయంత్రం 6.30 గంటలకు ఉత్సవమూర్తులను పద్మపుష్కరిణి వద్దకు వేంచేపు చేశారు. సాయంత్రం 6.30 నుండి రాత్రి 7.15 గంటల వరకు తెప్పోత్సవం వైభవంగా జరిగింది.

**గజవాహనంపై శ్రీ పద్మావతీ అమ్మవారు:** అనంతరం శ్రీ పద్మావతీ అమ్మవారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో గజ వాహనంపై ఊరేగి భక్తులను కటాక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో శ్రీ హరీంద్రనాథ్, ఏఈవో శ్రీ దేవరాజులు, సూపరింటెండెంట్ శ్రీ రమేష్, టెంపుల్ ఇన్స్పెక్టర్లు శ్రీ చలపతి ఇతర ఆధికారులు, ఆలయ అర్చకులు, శ్రీవారి సేవకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

## పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల జిల్లా పర్యటన విజయవంతం చేద్దాం ఆళ్లగడ్డ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బరుగొడ్ల హుస్సేన్ భాష



ఆళ్లగడ్డ ప్రతినిధి జూన్ 10 పల్లె వెలుగు డైనమిక్ లీడర్ ఆంధ్ర ఉక్కు మహిళ కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షురాలు అయిన వైయస్ షర్మిలా రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లా పర్యటిస్తున్నారు 2029 రాష్ట్రంలో దేశంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలో తెచ్చుకోవాలి బడుగు బలహీన వర్గాలకు పేదలకు నిరుద్యోగులకు అభివృద్ధి మార్గం వైపు నడిపించాలని చైతన్య వంతులుగా తీర్చిదిద్దాలని నిశ్చయంతో తండ్రికి తగ్గ తనయురాలుగా అలుపు లేని పోరాటం చేస్తా ఉన్నారని ఆళ్లగడ్డ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బర్గోడ్ల హుస్సేన్ భాష తెలిపారు ఈ సందరరేగా ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల . నంద్యాల జిల్లాకు వస్తున్నారు కావున కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కాంగ్రెస్ పార్టీ అభిమానులు దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి అభిమానులు అందరము కలిసి ఆమె పోరాటంలో భాగస్వాములు అయి ఆమె జిల్లా పర్యటను జయప్రదం చేద్దామని ఆళ్లగడ్డ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బరుగొడ్ల హుస్సేన్ భాష తెలిపారు జిల్లా పర్యటనకు వచ్చు కార్యకర్తలు గురువారం ఉదయం 7:00 గంటలకు ఆళ్లగడ్డ కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ వద్దకు రావలసిందిగా కోరుచున్నాము అందరికీ వాహన సౌకర్యం కల్పించినట్లు ఆయన తెలిపారు .

## ఏపీలో గ్రూప్-1 మెయిన్స్ రిజల్ట్స్ విడుదల



ఆంధ్రప్రదేశ్‌లో గ్రూప్-1 సర్వీసుల భర్తీ ప్రక్రియలో కీలక ఘట్టం పూర్తయింది. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల ఫలితాలను మంగళవారం విడుదల చేసింది. ఈ ఏడాది మే నెల 3వ తేదీ నుంచి 9వ తేదీ వరకు ఈ మెయిన్స్ పరీక్షలను నిర్వహించగా, సుమారు నాలుగు వేలకు పైగా అభ్యర్థులు హాజరయ్యారు. పరీక్షలు ముగిసిన నెల రోజుల వ్యవధిలోనే ఏపీపీఎస్సీ ఎటువంటి జాప్యం లేకుండా మూల్యాంకన ప్రక్రియను పూర్తి చేసి ఫలితాలను ప్రకటించడం గమనార్హం. ఎంపికైన అభ్యర్థుల జాబితాను కమిషన్ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. మెయిన్స్ పరీక్షలలో ఉత్తీరు?లైన అభ్యర్థులను 1:2 నిష్పత్తిలో మౌఖిక పరీక్షలకు (ఇంటర్వ్యూలకు) ఎంపిక చేసినట్లు ఏపీపీఎస్సీ వర్గాలు తెలిపాయి. ఈ ఇంటర్వ్యూలను జూన్ 23వ తేదీ నుంచి 30వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు కమిషన్ స్పష్టం చేసింది. ఇంటర్వ్యూలకు సంబంధించిన పూర్తి షెడ్యూల్, కాల్ లెటర్లను త్వరలోనే అభ్యర్థులకు అందుబాటులోకి తీసుకురానున్నారు. ఈ ప్రక్రియ ద్వారా వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న గ్రూప్-1 స్థాయి పోస్టులను భర్తీ చేయనున్నారు. అభ్యర్థులు తదుపరి సమాచారం కోసం ఎప్పటికప్పుడు ఏపీపీఎస్సీ అధికారిక వెబ్‌సైట్‌ను పరిశీలిస్తూ ఉండాలని అధికారులు సూచించారు.

## ఇరాన్ పై దాడికి ఇజ్రాయెల్ సన్నాహాలు.. రహస్యంగా ఆయుధాల తరలింపు!

అమెరికా, ఇరాన్ మధ్య అణు ఒప్పంద చర్చలు మళ్లీ తెరపైకి వస్తున్న తరుణంలో, పశ్చిమాసియాలో యుద్ధ భయాలు నెలకొన్నాయి. ఇరాన్‌పై సైనిక చర్యకు ఇజ్రాయెల్ రహస్యంగా సన్నాహాలు చేస్తున్నట్లు, కీలక ప్రాంతాలకు ఆయుధాలు తరలిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ పరిణామాలు అంతర్జాతీయంగా తీవ్ర ఉద్రిక్తతకు దారితీసే అవకాశాలున్నాయి. ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, పలువురు విదేశీ వ్యవహారాల నిపుణులతో ఇరాన్ విషయంలో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు. అనంతరం, ఆయన ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో సుమారు 40 నిమిషాల పాటు ఫోన్‌లో సంభాషించారు. ఈ సంభాషణ ముగిసిన వెంటనే, నెతన్యాహు రక్షణశాఖ ఉన్నతాధికారులతో అత్యవసర భద్రతా సమావేశం నిర్వహించి, ఇరాన్ అణు కార్యక్రమం, అణ్వాయుధాల తయారీ, ఇజ్రాయెల్ ప్రతిస్పందన వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చించినట్లు సమాచారం. ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడులకు సిద్ధమవుతోందని అమెరికా నిఘా వర్గాలు కూడా గతంలో హెచ్చరించాయి. ఈ నేపథ్యంలో, అంతర్జాతీయ అణుశక్తి సంస్థ (ఐఏఈఏ) డైరెక్టర్ రఫేల్ గ్రోసీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఒకవేళ ఇజ్రాయెల్ ఇరాన్‌పై దాడి చేస్తే, ఇరాన్ తీవ్రంగా ప్రతిఘటిస్తుందని, ఇజ్రాయెల్‌పై అణు ప్రతిదాడికి దిగే ప్రమాదముందని హెచ్చరించారు. ఇది ఊహకందని పరిణామాలకు దారితీస్తుందని, ఇరాన్ అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందం (ఎన్‌పీటీ) నుంచి కూడా వైదొలిగే అవకాశాలను తోసిపుచ్చలేమని ఆయన స్పష్టం చేశారు. మరోవైపు, అణు ఒప్పందంపై అమెరికా ప్రతిపాదనలను ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ తీవ్రంగా విమర్శిస్తూ, ఆ ప్రతిపాదనలు తమ విధానాలకు విరుద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఒప్పందం కుదరకపోతే సైనిక చర్యలకు దిగుతామని ట్రంప్ గతంలోనే హెచ్చరించిన విషయం తెలిసిందే. తాజా పరిస్థితుల నేపథ్యంలో, ఇరాన్‌పై అన్ని వైపుల నుంచి ఒత్తిడి పెంచే వ్యూహంలో భాగంగానే అమెరికా ఇజ్రాయెల్‌ను ప్రోత్సహిస్తోందన్న విశ్లేషణలు కూడా అంతర్జాతీయ వేదికలపై వినిపిస్తున్నాయి. దీంతో అణు ఒప్పంద భవిష్యత్తు, పశ్చిమాసియా శాంతి ప్రశ్నార్థకంగా మారాయి.

# కృష్ణా తరంగాలపై ప్రపంచ రికార్డుకు సర్వం సిద్ధం



- 200 వాటర్ క్రాఫ్ట్సపై వెయ్యిమందితో ఫ్లోటింగ్ యోగాకు ఏర్పాట్లు
- యోగాపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వినూత్న ప్రయత్నం
- ఎక్కడా ఇబ్బంది తలెత్తకుండా అన్ని జాగ్రత్తలూ తీసుకుంటున్నాం
- కనుల విందుగా జరిగే బృహత్తర కార్యక్రమానికి ప్రతిఒక్కరూ ఆహ్వానితులే
- ప్రజలు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి
- భారతీయ వారసత్వ సంపద ప్రతిఒక్కరికీ చేరువకావాలి
- మీడియా సమావేశంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ఎన్టీఆర్ జిల్లా చీఫ్ బ్యూరో జూన్ 10 పల్లె వెలుగు

భారతీయ వారసత్వ సంపద అయిన యోగాను ప్రతిఒక్కరికీ చేరువచేయాలనే గొప్ప లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న యోగాంధ్ర-2025లో భాగంగా ఈ నెల 11వ తేదీన బెరం పార్కు వద్ద క ృష?మ్మ ఒడిలో ఉషోదయ వేళ యోగా ఆన్ వాటర్ క్రాఫ్ట్ - ఫ్లోటింగ్ యోగాతో ప్రపంచ రికార్డును సొంతం చేసుకునేలా మెగా ఈవెంట్‌ను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.

ఫ్లోటింగ్ యోగాలో ప్రపంచ రికార్డును కైవసం చేసుకునేందుకు చేస్తున్న ఏర్పాట్లపై కలెక్టర్ లక్ష్మీశ మంగళవారం కలెక్టరేట్ శ్రీ ఏవీఎస్ రెడ్డి వీడియో కానారేన్స్ హాల్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. యోగాను ప్రతిఒక్కరూ తమ జీవితంలో భాగం చేసుకొని ఆరోగ్యంగా, ఆనందంగా జీవించేలా అవగాహన కల్పించి ప్రోత్సహించేందుకు పడవలపై యోగా మెగా ఈవెంట్‌కు ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. పంట్లు, బోట్లు, స్పీడ్ బోట్లు, కయాక్స్ బోట్లు, శాండ్ బోట్లు, జెట్ స్కీ, లైఫ్ బోట్లు వంటి 200 వాటర్ క్రాఫ్ట్సపై వెయ్యిమందితో కామన్ యోగా ప్రోటోకాల్‌తో యోగాసనాలు వేయడం జరుగుతుందని వివరించారు. వరల్డ్ రికార్డ్స్ యూనియన్ కార్యక్రమాన్ని పరిశీలించి, ప్రపంచ రికార్డుగా నమోదు చేయడం జరుగుతుందన్నారు. భానుని లేలేత కిరణాలు పరచుకొన్నవేళ ప్రక ృతి రమణీయత మధ్య కనుల విందుగా జరిగే ఈ కార్యక్రమానికి ప్రతిఒక్కరూ ఆహ్వానితులేనని.. ప్రజలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. యోగాచరణతో సంపూర? ఆరోగ్యానికి చేరువై ఎన్‌టీఆర్ జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావడంలో భాగస్వాములు కావాలన్నారు. మెగా ఈవెంట్ నిర్వహణలో జిల్లా అధికార యంత్రాంగంతో ఆయుష్ శాఖ, వైద్య ఆరోగ్యం, మునిసిపల్, ఇరిగేషన్, రెవెన్యూ, పంచాయతీరాజ్, మత్స్య తదితర శాఖలతో పాటు అమరావతి బోటింగ్ క్లబ్ (ఏబీసీ), స్విమ్మర్ల అసోసియేషన్, యోగా శిక్షణ సంస్థలు వంటివి కూడా భాగస్వాములవుతున్నాయని కలెక్టర్ తెలిపారు.

**పూర్తి స్థాయిలో భద్రతా ఏర్పాట్లు:** యోగా విశిష్టతపై ప్రజలకు అవగాహన కల్పించడం ఎంత ముఖ్యమో ఇలాంటి మెగా ఈవెంట్ల విషయంలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ



సంఘటనలు జరక్కుండా జాగ్రత్తలు తీసుకోవడం అంతే ముఖ్యమని.. ఈ నేపథ్యంలో గజ ఈతగాళ్లు, లైఫ్ జాకెట్లు, సుశిక్షితులైన బోట్ ఆపరేటర్లను సిద్ధం చేసినట్లు తెలిపారు. బోట్లకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. గౌరవ ప్రధానమంత్రి చొరవతో నేడు యోగా విశ్వవ్యాప్తమైందని, ముఖ్యమంత్రి నెల రోజుల వ్యవధిలో రెండు కోట్ల మందికి యోగాను నేర్పించే లక్ష్యంతో యోగాంధ్ర-2025ను ఆవిష్కరించారని.. ఇంత మంచి కార్యక్రమాన్ని అందించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఎన్‌టీఆర్ జిల్లాలో నిత్య యోగా ద్వారా ప్రతి గ్రామ, వార్డు సచివాలయ పరిధిలో పది లక్షల మందికి యోగాను నేర్పించేందుకు అయిదువేల మంది సర్టిఫైడ్ ట్రైనర్లతో క ృషిచేస్తున్నామని.. ఇప్పటికే ఏడు లక్షల మంది రిజిస్టర్ అయ్యారన్నారు. పర్యాటక ప్రాంతాల్లోనూ యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని.. ఇప్పటికే గాంధీ హిల్, పవిత్ర సంగమం, హరిత బెరం పార్కులో నిర్వహించామని, త్వరలో కొండపల్లి ఖిల్లాపైనా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. సమావేశంలో అమరావతి బోటింగ్ క్లబ్ సీఈవో డా. తరుణ్ కాకాని, జిల్లా ఆయుష్ అధికారి డా. రామత్లేహి, డీపీఆర్‌వో ఎస్‌వీ మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

# మహామేధావి, నిస్వార్ధపరుడు ఏపీజే అబ్దుల్ కలాం.

## -జీవితాన్ని దేశానికి అంకితం చేసిన గొప్పవ్యక్తి ఏపీజే అబ్దుల్ కలాం.



మంత్రాలయం జూన్10 ( పల్లె వెలుగు ప్రతినిది) భారతదేశ మాజీ అధ్యక్షుడు ఏపీజే అబ్దుల్ కలాంను రెండోసారి కూడా అధ్యక్షుడు కావాలని పట్టుబట్టారు మన నాయకులంతా కానీ నాకెందుకని పాఠాలు చెప్పుకుంటూ నిస్వార్థ జీవితాన్ని గడిపారు. ఒక పేపర్ బాయిలా తనజీవితాన్ని ప్రారంభించి మిస్మి మిస్స్ మిస్టర్ మేన్ ఆఫ్ ఇండియా భారతరత్న పద్మభూషణ్ విభూషణలు ఇవన్నీ ఇతనికి పెద్ద అవార్డులు అనే చివర్లో కూడా మేఘాలయ లోని ఒక ట్రిబుల్ ఐటీ కళాశాలలో పిల్లలకు బోధిస్తూ హార్ట్ ప్రాబ్లం రావడం13 నిమిషాలలో కాల ధర్మం చెందారు. అందరూ ఇలాంటి రాజకీయనాయకులు అయితే మనదేశంలో ఈలంచ గొండితనము, దోచుకోవడం తరతరాలకైనా మిగిలే విధంగా దాచుకోవడం చేస్తున్నటువంటి నాయకులు అంతా అబ్దుల్ కలాం గారి అడుగు జాడల్లో నడవగలిగితే భారతదేశం అమెరికాను మించిపోయే అవుతుంది.

# ఈలావా దేవీ నియమం నిజంగా పనిచేసింది.

## -నేను దానిని బాగాఅనుభూతి చెందాను,



మంత్రాలయం జూన్10 ( పల్లె వెలుగు ప్రతినిధి) మునుపు నేను ఎప్పుడూ నన్ను నేను బిచ్చగాడిగానే భావించుకొనే వాణ్ని, నేను దాని కంటే పైకి ఎదగాలని ఎప్పుడూ అనుకోలేదు. కానీ నేను మిమ్మల్ని రెండోసారి కలిసినప్పుడు, నేను. ఒక వ్యాపారవేత్త అయ్యానని మీరు నాకు తెలియపరిచారు. మీకు ధన్యవాదాలు, ఆ రోజు నుండి, నాద ృక్పథం మారి పోయింది. ఇప్పుడు నేను వ్యాపార వేత్తగా మారాను, నేను ఇకపై బిచ్చగాడిని కాదు. అని ఆవ్యాపారవేత్తతో అనడం జరిగింది. బిచ్చగాడు తనను తాను బిచ్చగాడిగా భావించినంత కాలం, అతను బిచ్చగాడుగానే ఉన్నాడు. మరియు తనను తాను వ్యాపార వేత్తగా భావించి నప్పుడు, అతను ఒకవాపార వేత్తగా ఎదగడం జరిగింది. కాబట్టి "నీ గురించి నువ్వు తెలుసుకో..!" "నీ కలలను సాకారం చేసుకో".

# బ్రహ్మ దేవుడు ఒక సారి వేదాలు మర్చిపోతే..?

## -శ్రీమహావిష్ణువు మళ్ళీ వేదాలు బ్రహ్మకు చెప్పాల్సి వచ్చింది.



మంత్రాలయం జూన్10( పల్లె వెలుగు ప్రతినిధి)ఏదో ఒక విచిత్రమైన ఆకారం ఉంటె తప్ప బ్రహ్మ దేవుడికి అర్ధం కాదని శ్రీ మహావిష?వు హయగ్రీవ రూపంలో శ్రావణ పౌర?మి నాడు ఆవిరవేంచి వేదాలను బ్రహ్మ దేవునికిఉపదేశించినట్లు ఒక పురాణ కధనం. హయగ్రీవుడు అంటే గుర్రం తల ఉన్న వ్యక్తి అని అర్ధం. ఒక సారి గుర్రంతల ఉన్న రాక్షసుడిని వధించడానికి అదే రూపంలో శ్రీమహావిష?వు ఆవిరవేంచినట్లు మరొక కధనం. ఇవి కాక మరి కొన్ని కథలు ప్రచారంలో ఉన్నాయి. ఇటువంటి కధలు అప్పట్లో అంతరిక్షంలో జరిగిన కొన్ని మార్పులకు సంబంధించి నవిగా భావించ వచ్చు. మొత్తం మీద హయగ్రీవుడు జ్ఞానప్రదాతగా విద్యాభివ ృద్ధికి కారకుడుగా చెప్పబడింది.

# సినిమా షూటింగ్‌లకు ఇకపై సింగిల్ విండోలోనే అనుమతులు

హైదరాబాద్‌ను అంతర్జాతీయ సినీ సిటీగా తీర్చిదిద్దేందుకు డీపీఆర్ తయారీకి ఆదేశం

సినిమా షూటింగ్ అనుమతులకు సింగిల్ విండో పద్ధతి

థియేటర్లలో ఆహార పదార్థాల అధిక ధరల నియంత్రణకు చర్యలు

ఎఫ్డీసీకి కేటాయించిన భూముల ప్రస్తుత స్థితిపై నివేదిక కోరిన ఉపసంఘం

చిత్రపురి కాలనీ సమస్యలపై ఏర్పాటు చేసిన కమిటీతో తదుపరి భేటీ

ఈ నెల 14న ఘనంగా గద్దర్ ఫిలిం అవార్డుల ప్రదానోత్సవం

తెలంగాణ రాజధాని హైదరాబాద్‌ను అంతర్జాతీయ స్థాయి సినీ నగరంగా అభివ ృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తును ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) సిద్ధం చేయాలని అధికారులను కేబినెట్ ఉపసంఘం ఆదేశించింది. మంగళవారం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, డి. శ్రీధర్‌బాబులతో కూడిన కేబినెట్ సబ్ కమిటీ సినీరంగ ప్రముఖులు, అధికారులతో సమావేశమై కీలక అంశాలపై చర్చించింది.

**సింగిల్ విండోతో షూటింగ్ అనుమతులు** జాతీయ, అంతర్జాతీయ సినీ పరిశ్రమలను ఆకర్షించేలా హైదరాబాద్‌ను తీర్చిదిద్దాలని కేబినెట్ సబ్ కమిటీ అభిప్రాయపడింది. సినిమా షూటింగ్‌లకు అవసరమైన పోలీస్, ఫైర్, మున్సిపాలిటీ వంటి వివిధ శాఖల అనుమతులన్నీ ఒకేచోట, సింగిల్ విండో పద్ధతిలో లభించేలా చూడాలని మంత్రులు అధికారులను ఆదేశించారు. ఈ అనుమతుల ప్రక్రియను సులభతరం చేసేందుకు ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో (ఎఫ్‌డీసీ) ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సూచించారు.

**థియేటర్లలో ధరల నియంత్రణ** సినిమా థియేటర్లలో తినుబండారాల ధరలను కచ్చితంగా నియంత్రించాలని ఉప ముఖ్యమంత్రి, మంత్రులు అధికారులకు స్పష్టం చేశారు. అధిక ధరలకు విక్రయించడం వల్ల సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు పేర్కొన్నారు. ఈ విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

**భూముల కేటాయింపు, చిత్రపురి కాలనీపై సమీక్ష**



గతంలో ప్రభుత్వం ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు కేటాయించిన 50 ఎకరాల భూమిలో నిర్మాణ పనులు ఏ దశలో ఉన్నాయో వివరించాలని కేబినెట్ సబ్ కమిటీ అధికారులను కోరింది. అలాగే, సినీ కార్మికుల కోసం నిర్మించిన చిత్రపురి కాలనీ సమస్యలపై ఏర్పాటు చేసిన కమిటీని తదుపరి సమావేశానికి పిలిపించాలని నిర?యించారు.

**గద్దర్ ఫిలిం అవార్డుల నిర్వహణ** ఈ నెల 14న గద్దర్ పేరిట ఏర్పాటు చేసిన ఫిలిం అవార్డుల వేడుకను అత్యంత వైభవంగా నిర్వహించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు, సమాచార శాఖ కమిషనర్ హరీష్, డైరెక్టర్ కిశోర్ బాబు, హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవి గుప్తా తదితరులు పాల్గొన్నారు

# టీజీపీఎస్సీ గ్రూప్-3 అభ్యర్థులకు అలర్ట్!

**టీజీపీఎస్సీ గ్రూప్-3 సర్టిఫికెట్ల వెరిఫికేషన్ వాయిదా**

**జూన్ 18 నుంచి జరగాల్సిన ప్రక్రియ నిలిపివేత**

**ముందుగా గ్రూప్-2 నియామకాలు పూర్తి చేయాలని అభ్యర్థుల విజ్ఞప్తి**

**అభ్యర్థుల కోరిక మేరకే ఈ నిర?యం తీసుకున్నట్లు టీజీపీఎస్సీ వెల్లడి**

**కొత్త తేదీలను త్వరలో ప్రకటిస్తామని తెలిపిన అధికారులు**

తెలంగాణలో గ్రూప్-3 ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు ముఖ్య గమనిక. ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం జరగాల్సిన ధ ృవపత్రాల పరిశీలన ప్రక్రియ వాయిదా పడింది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) మంగళవారం సాయంత్రం ఒక అధికారిక ప్రకటన విడుదల చేసింది. గ్రూప్-3 అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌ను జూన్ 18వ తేదీ నుంచి జులై 8వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు టీజీపీఎస్సీ జూన్ 6న ఒక షెడ్యూల్‌ను ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే, ఈ ప్రక్రియను ప్రస్తుతానికి నిలిపివేస్తున్నట్లు కమిషన్ తాజాగా వెల్లడించింది. గ్రూప్-3 సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రారంభించడానికి ముందే గ్రూప్-2 నియామక ప్రక్రియను పూర్తి చేయాలని పలువురు అభ్యర్థుల నుంచి టీజీపీఎస్సీకి విజ్ఞప్తులు అందాయి. ఈ వినతులను పరిగణనలోకి తీసుకున్న కమిషన్, గ్రూప్-3 ధ ృవపత్రాల పరిశీలనను వాయిదా వేయాలని నిర?యించినట్లు తన వెబ్‌నోట్‌లో పేర్కొంది. టీజీపీఎస్సీ కార్యదర్శి డాక్టర్ నవీన్ నికోలస్ ఈ విషయంపై స్పందిస్తూ, గ్రూప్-3 అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు సంబంధించిన కొత్త తేదీల షెడ్యూల్‌ను త్వరలోనే ప్రకటిస్తామని తెలిపారు. అభ్యర్థులు తదుపరి ప్రకటనల కోసం టీజీపీఎస్సీ అధికారిక వెబ్‌సైట్‌ను గమనిస్తూ ఉండాలని సూచించారు.



# అంగన్‌వాడీల్లో ప్రవేశాలపై దృష్టి

## అమ్మమాట.. అంగన్‌వాడీ బాట పేరిట ప్రత్యేక కార్యక్రమాలు

అంగన్ వాడీ కేంద్రాలను మరింత బలోపేతం చేసేందు కు రాష్ట్ర మహిళాభివ ృద్ధి, శిశు సంక్షమ శాఖ ప్రత్యేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. ఈ నెల 10 నుంచి 17 వరకు అమ్మమాట.. అంగన్ వాడీ బాట పేరుతో ఒక్కో రోజు ఒక్కో కార్యక్ర మం నిర్వహించాలని నిర?యించింది. ప్రవేశాల కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి అర్హత ఉన్న పిల్ల లందరూ అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చేలా ప్రణా ళికలు రూపొందించింది. అంగన్‌వాడీ కేంద్రాల్లో అందుబాటులో ఉన్న సౌకర్యాలను వివరిస్తూ సిబ్బంది కార్యక్రమాన్ని కొనసాగించనున్నారు. ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బంది విద్యార్థుల ఇళ్లకు వెళ్లి తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నారు.

**అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహించే కార్యక్రమాలు** 10న అంగన్‌వాడీ కేంద్రాలను అలంకరించాలి. తల్లిదండ్రులు, పిల్లలను స్వాగతించాలి. సెల్ఫీ పాయింట్ ఏర్పాటు చేయాలి. సెల్ఫీ తీసుకోవడానికి ప్రోత్సహించాలి. అంగన్‌వాడీ లెవల్ మానిటరింగ్ సపోర్ట్ కమిటీ సభ్యుల ఇతర సంఘాలతో కలిసి గ్రామ స్థాయిలో సమావేశం నిర్వహించాలి.



# తెలంగాణ కాంగ్రెస్‌లో కీలక పదవిలో అజారుద్దీన్ కుమారుడు అసద్..గర్వంగా ఉందన్న మాజీ కెప్టెన్

భారత క్రికెట్ మాజీ కెప్టెన్, కాంగ్రెస్ నాయకుడు మహమ్మద్ అజారుద్దీన్ కుమారుడు మహమ్మద్ అసదుద్దీన్‌కు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ)లో కీలక పదవి లభించింది. ఆయనను పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ కాంగ్రెస్ అధిష్ఠానం సోమవారం నిర?యం తీసుకుంది. ఈ నియామకం పట్ల అజారుద్దీన్ హర్షం వ్యక్తం చేస్తూ, తన కుమారుడికి శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం అజారుద్దీన్ 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ, "నా కుమారుడు, మహమ్మద్ అసదుద్దీన్, తెలంగాణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా ప్రజా జీవితంలోకి అధికారికంగా అడుగుపెట్టడం నాకు ఎంతో గర్వంగా, భావోద్వేగంగా ఉంది" అని పేర్కొన్నారు. "ప్రజల పట్ల అతనికున్న నిబద్ధత, సేవా ద ృక్పథం, నిజాయతీలను నేను దగ్గరగా చూశాను. అతను వినమ్రంగా, ఏకాగ్రతతో, నిజమైన విలువలతో ముందుకు సాగాలని కోరుకుంటున్నాను. ఈ బాధ్యతను స్వీకరిస్తున్న అతనికి నా శుభాకాంక్షలు" అని అజారుద్దీన్ తన పోస్టులో రాశారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆమోదంతో తెలంగాణ కాంగ్రెస్ కమిటీకి 27 మంది ఉపాధ్యక్షులను, 69 మంది ప్రధాన కార్యదర్శులను నియమించినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. అజారుద్దీన్ మొదటి భార్య కుమారుడైన అసదుద్దీన్ ఒక దేశవాళీ క్రికెటర్. టెన్నిస్ స్టార్ సానియా మీర్జా సోదరి అనమ్ మీర్జాను ఆయన వివాహం చేసుకున్నారు. అజారుద్దీన్ 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఆ ఎన్నికల్లో అజారుద్దీన్‌పై 16,000 ఓట్ల మెజారిటీతో గెలిచిన బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, జూన్ 8న గుండెపోటుతో మరణించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్ స్థానానికి జరగబోయే ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అజారుద్దీన్‌ను మరోసారి బరిలోకి దించే అవకాశం ఉన్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అజారుద్దీన్ 2009లో కాంగ్రెస్ పార్టీలో చేరి, ఉత్తరప్రదేశ్‌లోని మొరాదాబాద్ నియోజకవర్గం నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com